ఈ పేపర్ కోసం www.visionandhra.in చూడండి



# విజన్ ఆంధ్ర

తెలుగు దినపత్రిక

VISION ANDHRA TELUGU DAILY





శనివారం 15 ఆగస్టు 2026 | సంపుటి: 28 సంచిక: 127
Saturday 15 August 2026 | Vol.No 28 Issue No .127
హైదరాబాద్ Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

## ఇకనుంచి స్మార్ట్ రేషన్ కార్డులు

- ట్యాంపరింగ్‌కు అవకాశం లేకుండా ఏర్పాటు
- నేడు సంగారెడ్డిలో సిఎం చేతుల మీదుగా విడుదల

సంగారెడ్డి,ఆగస్ట్14 : ప్రజా పంపిణీ వ్యవస్థ మరింత స్మార్ట్‌గా మారు తోంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత రేషన్ కార్డులను పంపిణీ చేస్తామంటూ ఊరిస్తూ వచ్చారు. సంగారెడ్డిలో శనివారం పంద్రాగస్ట్ పురస్కరించుకుని సిఎం రేవంత్ రెడ్డి స్మార్ట్ కార్డును పంపిణీ చేయనున్నారు. అదేరోజు రాష్ట్రవ్యాప్తంగా మిగతా 2లో..






# డిసెంబర్‌లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

- ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో సమ్మిట్‌కు ప్లాన్
- క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు భూకేటాయింపులు
- ఘనంగా నేటి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం
- క్యూర్ పరిధిలో ఆటోలను ఇవిలుగా మార్చేందుకు పథకం
- స్కిల్ యూనివర్సిటీ పరిధిలోకి ఐటిఐలు, పాలిటెక్నిక్‌లు
- ఏడు రకాల సన్నాల సాగుకు ప్రోత్సాహం..ప్రచారం
- మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతలకు రూ. 2,100 కోట్ల అంచనా
- తెలంగాణ కేబినేట్ కీలక నిర్ణయాలకు ఆమోదం




హైదరాబాద్,ఆగస్ట్14 :రాష్ట్రానికి భారీగా పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0' నిర్వహణకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాబోయే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఈ ప్రతిష్టాత్మక సమ్మిట్‌ను గతేడాది కంటే మరింత ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈసారి ప్రత్యేకంగా 'ఇన్వెస్ట్ తెలంగాణ' అనే థీమ్‌తో ఈ సమ్మిట్‌ను ప్లాన్ చేస్తున్నారు. అంతేకాకుండా, తెలంగాణలో ఇప్పటివరకు స్టార్టప్‌లు సాధించిన విజయాలు, సాధించిన పురోగతిని ప్రపంచానికి చాటిచెప్పేలా సమ్మిట్ ప్రాంగణంలో ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయాలని మంత్రివర్గం తీర్మానించింది. తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం గురువారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ముగిసింది. ఈ కేబినెట్ భేటీలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించి పలు కీలక నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. వివరాలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మరోమంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో కలసి మీడియాకు వివరించారు. ఎంపి రఘురామిరెడ్డి కూడా మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యంగా హైదరాబాద్, గ్రేటర్ పరిధిలోని సిటిజన్స్ అర్బన్ మిగతా 2లో..

## చదువుతోనే ఆత్మగౌరవం, గుర్తింపు

- విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన
- నర్సరీ నుంచి బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు అన్ని సదుపాయాలు
- కులరహితంగా అందరికీ ఒకే విద్యకోసం కృషి
- గత ప్రభుత్వం కుల విద్యల పేరుతో విద్యకు దూరం చేసింది
- పూలే దంపతుల విగ్రహావిష్కరణ సభలో సిఎం రేవంత్



హైదరాబాద్,ఆగస్ట్14 : చదువుతోనే ఆత్మగౌరవం, గుర్తింపు లభిస్తాయని, విద్య ఒక్కటే తలరాతలను మార్చే మార్గమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. 150 ఏళ్ల క్రితమే జ్యోతిబా పూలే చదువే ఏకైక మార్గమని చాటిచెప్పారని, తాను చదువుకోవడంతో పాటు తన సతీమణి సావిత్రిబాయి పూలేను చదివించి ఆదర్శంగా నిలిచారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. శుక్రవారం నెక్లెస్ రోడ్డులో మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే దంపతుల విగ్రహాలను సీఎం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఒకవైపు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, మరోవైపు ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు, జ్యోతిబా పూలే విగ్రహాలను ఆవిష్కరించుకోవడం గర్వకారణమని రేవంత్ పేర్కొన్నారు. నెక్లెస్ రోడ్ చౌరస్తా ఇప్పుడు అద్భుతంగా మారిందని చెప్పారు. ఇంతకాలం తర్వాత కూడా పూలేను ఆదర్శ పురుషుడిగా గుర్తిస్తున్నామంటే ఆయన ఆలోచనల గొప్పతనం అర్థమవుతోందని సీఎం అన్నారు. తమ ప్రభుత్వం జ్యోతిబా పూలే ఆలోచనలను కొనసాగిస్తోందని తెలిపారు. కుల నిర్మూలన, సామాజిక చైతన్యం సాధించాలంటే అందరూ కలిసి చదువుకోవడం, జీవించడం అవసరమన్నారు. అందుకే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను తీసుకొస్తున్నామని చెప్పారు. విద్యా వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేస్తున్నామని, నర్సరీ నుంచి విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్‌తో పాటు అన్ని సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. వారి స్ఫూర్తితో విద్యలో రాణించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను పారదర్శకంగా అమలు చేస్తామని, ముందుగానే నిధులు అందించే విధానాన్ని తీసుకొస్తున్నామని చెప్పారు. ఫీజులు చెల్లించలేదనే కారణంతో విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఏ కళాశాలా అడ్డుకోలేని విధంగా చర్యలు చేపడుతున్నామని రేవంత్ అన్నారు. సర్టిఫికెట్ ఒక్కటే ఉద్యోగానికి సరిపోదని ఆయన స్పష్టం చేశారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యతో పాటు నైపుణ్యాలను నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. స్కిల్స్ ఉంటేనే ఉపాధి అవకాశాలు పెరుగుతాయని చెప్పారు. మిగతా 2లో..

## భారత్ సహనాన్ని బలహీనతగా భావించవద్దు

ఆపరేషన్ సిందూర్ ఇంటర్వ్యూలో అజిత్ దోభాల్



న్యూఢిల్లీ,ఆగస్ట్14 : భారత్ సహనాన్ని బలహీనతగా భావించొద్దని జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభాల్ హెచ్చరించారు. ఆపరేషన్ సిందూర్‌పై డిస్కవరీలో త్వరలో ప్రసారం కానున్న డాక్యుమెంటరీ సిరీస్‌లో భాగంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సిందూర్‌పై ఎన్ఎస్ఏ ఇంటర్వ్యూ ఇవ్వడం ఇదే తొలిసారి. పహల్గాం దాడి తరువాత భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సమయంలో పరిస్థితులపై అజిత్ డోభాల్ ఈ డాక్యుసిరీస్‌లో పలు కీలక వివరాలను మిగతా 2లో..

## దేశ విభజనతో ఎన్నో జీవితాలు చిన్నాభిన్నం

- పార్టిషన్ హారర్స్ రిమెంబరెన్స్ డేపై మోడీ



న్యూఢిల్లీ,ఆగస్ట్14 :దేశ విభజన ఎన్నో జీవితాలను చిన్నాభిన్నం చేసిందని ప్రధాని మోదీ అన్నారు. ఆ విభజన కారణంగా నష్టపోయిన బాధితుల ధైర్యాన్ని ప్రధాని కొనియాడారు. ప్రతి ఏటా స్వాతంత్ర్య దినోత్సవానికి ముందు రోజున భారత ప్రభుత్వం 'పార్టిషన్ హారర్స్ రిమెంబరెన్స్ డే'ను నిర్వహిస్తోంది. దేశ మిగతా 2లో..

## బావమరిది మృతికి కెసిఆర్ సంతాపం

భౌతికి కాయం వద్ద నివాళులు



మిగతా 2లో..

## రాజ్యాంగాన్ని గౌరవించుకోవాలి

వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగాలి

జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం



మిగతా 2లో..

## నిరసన తెలిపే హక్కు విద్యార్థులకు ఉంది

- నల్సార్ ఘటనపై బిసిఐ జోక్యం సరికాదు
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్



న్యూఢిల్లీ,ఆగస్ట్14 : నిరసన తెలిపే హక్కు విద్యార్థులకు ఉందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. నల్సార్ నుంచి 2026లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన విద్యార్థులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను ఆదేశించారు. అది తనకు, విద్యార్థులకు మధ్య సమస్య అని, బీసీఐ జోక్యం ఎందుకు చేసుకుందని అసహనం వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని నల్సార్ లా యూనివర్సిటీ స్నాతకోత్సవానికి సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ (ఏబీబబితిఇ। ఞాబీసాజీ ఐజీనిబి)ను పిలవొద్దంటూ అక్కడి విద్యార్థులు మిగతా 2లో..

## రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదు

- పార్టీ వేదికల్లో మాత్రమే చెప్పాలి
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్



హైదరాబాద్,ఆగస్ట్14 : కాంగ్రెస్ పార్టీలో సీఎం సహా ఎవరికైనా ఒకటే గౌరవం ఉంటుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి కూడా అదే గౌరవం ఇస్తున్నామని చెప్పారు. రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమంలో రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మహేశ్‌కుమార్‌గౌడ్ స్పందించారు. హైదరాబాద్‌లో మిగతా 2లో..

## అగ్నిమాపక శాఖ ఆధునిక హంగులు


- ఫైర్ ఫైటిగ్ వాహనాలను ప్రారంభించిన సిఎం



అమరావతి,ఆగస్ట్14 : రాష్ట్ర అగ్నిమాపకశాఖలోకి మరికొన్ని ఆధునిక వాహనాలు రానున్నాయి. తాజాగా 58 ఆధునిక ఫైర్ ఫైటిగ్ వాహనాలను ముఖ్యమంత్రి చంద్రబాబు జెండా ఊపి ప్రారంభించారు. 25 అధునాతన వాహనాలు.. 20 వాటర్ బౌజర్లు.. 13 క్విక్ రెస్పాన్స్ మల్టీపర్పస్ ఫైర్ ఫైటిగ్ వాహనాలను లాంచ్ చేశారు. గ్రామీణ, అటవీ ప్రాంతాల్లో అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేలా 25 అధునాతన ఫైర్ ఫైటిగ్ వాహనాలను అగ్నిమాపక శాఖ సమకూర్చుకుంది. భారీ అగ్నిప్రమాదాల్లో మంటలను అదుపు చేయడానికి అవసరమయ్యే నిరంతర నీటి సరఫరాకు 20 వాటర్ బౌజర్లు కొనుగోలు చేసింది. ఇరుకైన, రద్దీ ప్రాంతాల్లోకి వేగంగా చేరుకునేలా మిగతా 2లో..

## పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటికి ప్రాధాన్యత

- వాటర్ మూమెంట్ ప్లాన్ ప్రకారమే నీటి నిర్వహణ
- నెలవారీ లక్ష్యాలతో ప్రాధాన్యతా ప్రాజెక్టులు పూర్తి
- డేటా సెంటర్లకు నీటి సరఫరాపై దుష్ప్రచారం
- అన్నమయ్య ప్రాజెక్టు ఆయకట్టుకు నీరిచ్చే అంశంపై అధ్యయనం
- జలవనరుల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి, ఆగస్టు 14 : రాష్ట్రంలో వాటర్ మూమెంట్ ప్లాన్ ప్రకారమే నీటి నిర్వహణ చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి అవసరాలకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రస్తుతం లోటు వర్షపాతం పరిస్థితుల నేపథ్యంలో రిజర్వాయర్లు, చెరువుల్లో నీటి నిల్వల్ని, భూగర్భ జలాలను సద్వినియోగం చేసుకునేలా కార్యాచరణ ఉండాలని సూచించారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం జల వనరుల శాఖపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. పోలవరం, వెలిగొండ ప్రాజెక్టు పనుల పురోగతి, ప్రాధాన్యతా క్రమంలో చేపట్టనున్న 36 ప్రాజెక్టులు, రాష్ట్రంలోని రిజర్వాయర్లలో నీటి నిల్వలు, నీటి విడుదల, తాగు నీటి సరఫరా నిర్వహణ ప్రణాళిక, జలధార- జలహారతి కార్యక్రమాల అమలుపై సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. పోలవరం ప్రాజెక్టులో ఇప్పటి వరకూ 89.9 శాతం మేర సివిల్ పనులు పూర్తి అయ్యాయని అధికారులు వివరించారు. పోలవరం ఎడమ కాలువ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్టు జల వనరుల శాఖ సీఎంకు తెలియచేసింది. ఈసీఆర్ఎఫ్ గ్యాప్ 1, గ్యాప్ 2 పనులు శరవేగంగా చేపట్టామని వివరించారు. ఇటీవల 14 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహాలు గోదావరికి వచ్చినా ప్రాజెక్టు పనులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనసాగించినట్టు తెలిపారు. డ్యామ్ సైట్ వద్ద రహదారులతో పాటు డ్యామ్ నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాల పనులు కూడా చేపట్టాలని సీఎం సూచించారు. ప్రాజెక్టు సమీపంలో గండి పోశమ్మ ఆలయాన్ని పరిరక్షిస్తూ స్థానికుల సెంటిమెంట్ ను కాపాడేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వచ్చే ఏడాది మార్చి కల్లా విశాఖ వరకూ ఎడమ కాలువ బ్యాలెన్సు పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈలోగా అనకాపల్లి వరకూ ఉన్న నీటి వనరులు, రిజర్వాయర్లు, చెరువుల్లో నీటిని నింపాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. పోలవరం కుడి ఎడమ కాలువల్లో 17,500 క్యూసెక్కుల నీటి ప్రవాహానికి అనుగుణంగా పనులు చేయాలని స్పష్టం చేశారు. రెండు కాలువలకూ మంచి పేర్లను మిగతా 2లో..

## నిరసన తెలిపే హక్కు విద్యార్థులకు ఉంది

లేఖ రాసినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. వారిపై బీసీఐ ఆగ్రహం వ్యక్తంచేసింది. తాము తదుపరి ఉత్తర్వులు జారీ చేసేంతవరకూ నల్సార్ యూనివర్సిటీ 2026 బ్యాచ్ న్యాయశాస్త్ర విద్యార్థులెవరినీ న్యాయవాదులుగా నమోదు చేసుకోవద్దంటూ బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (బీసీఐ) ఛైర్మన్ మనన్‌కుమార్ మిశ్ర దేశవ్యాప్తంగా ఉన్న బార్ కౌన్సిళ్లకు గురువారం లేఖ రాశారు. ఆ ఉత్తర్వులపై విమర్శలు వ్యక్తమయ్యాయి. సుప్రీంకోర్టు బార్ అసోసియేషన్ (÷ూఅః) అధ్యక్షుడు, సీనియర్ న్యాయవాది వికాస్ సింగ్ స్పందిస్తూ.. 'రాజ్యాంగబద్ధమైన సంస్థతో విభేదించిన ఒక్కకారణంతో.. న్యాయవాద వృత్తిలో ప్రవేశించే హక్కును నిరాకరిస్తామని విద్యార్థులను బెదిరించకూడదు' అని వ్యాఖ్యానించారు. బీసీఐ స్పందించిన తీరును సీజేఐ సీరియస్‌గా తీసుకున్నారు. 'ఇదంతా పూర్తిగా అనవసరమైన పక్రియ. నేను విద్యార్థిగా ఉన్నప్పుడు నిరసనల్లో చురుగ్గా పాల్గొనేవాడిని. ఇది నాకు, విద్యార్థులకు మధ్య జరిగిన విషయం. జోక్యం చేసుకోవడానికి వా÷-లెవరు..?' అని సీజేఐ ఒకింత ఆగ్రహం వ్యక్తంచేశారు. బీసీఐ ఇచ్చిన సర్క్యులర్లపై వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. నల్సార్ విద్యార్థులు, అధ్యాపకులపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని సూచించింది. ఈ నేపథ్యంలో బీసీఐ ఇప్పటికే తన ఉత్తర్వులను వెనక్కి తీసుకుంది.

## రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదు

మీడియాతో ఆయన మాట్లాడారు. 'కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆవేదన, ఆందోళనను అర్థం చేసుకుంటాం. పార్టీకి సంబంధించి నాలుగు గోడల మధ్య చర్చించాల్సిన అంశాలను బహిరంగంగా మాట్లాడకూడదని హితవు పలికారు. రాజగోపాల్‌రెడ్డి ప్రజా నాయకుడు.. నాకు మంచి మిత్రుడు. గీత దాటి మాట్లాడకూడదు.. ఆయన అలా మాట్లాడటం సరికాదు. సమయం వచ్చినప్పుడు అవకాశాలు ఉంటాయి. ఏం మాట్లాడినా అధిష్ఠానం దృష్టికి వెళు తుంది. బిల్లుల విషయంలో ఒక క్రమపద్ధతిలో ముందుకెళ్తున్నాం. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో గత ప్రభుత్వం మాదిరిగా మేం చేయట్లేదని మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. తెలంగాణ ఉద్యమానికి, కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేనివాళ్లు ప్రభుత్వంలో అధికారాన్ని అనుభవిస్తున్నారంటూ రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో మహేశ్‌కుమార్ గౌడ్ స్పందించారు.

## దేశ విభజనతో ఎన్నో జీవితాలు చిన్నాభిన్నం

విభజన, సామూహిక వలసల అనంతరం జరిగిన అల్లర్లలో ప్రాణాలు కోల్పోయిన వారికి గుర్తుగా 2021 నుంచి కేంద్రం దీనిని పాటిస్తోంది. ఈ విభజన ఎన్నో జీవితాలను చిన్నాభిన్నం చేసింది. ఎన్నో కుటుంబాలు చెల్లాచెదురయ్యాయి. నాడు విభజన గాయాల బాధితులు ప్రియమైన వారిని కోల్పోయారు. అంతులేని బాధను అనుభవించారు. అంతటి భయానక పరిస్థితుల నుంచి ప్రజలు తమ జీవితాలను పునర్నిర్మించుకున్నారు. ప్రతికూలతలను విజయంగా మార్చుకున్నారు. దేశ ప్రగతికి దోహదపడ్డారు. సామరస్యం, సౌభ్రాతృత్వాన్ని పరిరక్షించడానికి, వికసిత్ భారత్ నిర్మాణానికి సమష్టిగా కృషిచేసేలా వారి జీవితాలు మనందరికి స్ఫూర్తినిస్తాయని మోదీ పేర్కొన్నారు.

## డిసెంబర్‌లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

రీస్ట్రక్చరింగ్ అండ్ ఎకానమీ ప్రాజెక్ట్ పరిధిలో నిర్మించతలపెట్టిన ఇందిరమ్మ ఇళ్లకు భూకేటాయింపులు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అర్హులైన పేద, మధ్యతరగతి వర్గాలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు స్థలాల కేటాయింపు పక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించింది. ఇకపోతే గ్లోబల్ సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను కేబినెట్ ఏర్పాటు చేయనుంది. గత ఏడాది కంటే ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకుంది. ఈసారి 'ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో ఈ సదస్సు నిర్వహించనుంది. ఫ్యూచర్ సిటీ ప్లాన్‌ను ప్రజలకు వివరించనుంది. తెలంగాణలో డిఫెన్స్, ఏరో స్పేస్, ఫార్మాతో పాటు వివిధ రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా సదస్సు నిర్వహించనుంది. వివిధ రంగాల్లో తెలంగాణ స్టార్టప్, పరిశ్రమలు సాధించిన విజయాలు.. వివిధ రంగాల కొత్త ఆవిష్కరణల ప్రదర్శన ఏర్పాటు చేయాలని ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్ర సచివాలయంలో మూడు గంటలపాటు జరిగిన ఈ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. గత ఏడాది కంటే ఘనంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2.0 నిర్వహించాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. క్యూర్ పరిధిలోని ఆటోలను ఈవీలుగా మార్చేందుకు ప్రత్యేక పథకం అమలు చేయనున్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. దీనికి సంబంధించి అన్ని జిల్లాల్లో ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించామన్నారు. గతంలో రాష్ట్రంలో 2.81కోట్ల మంది రేషన్‌కార్డు లబ్దిదారులుండగా.. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొత్తగా 62 లక్షల రేషన్ కార్డులను జారీ చేసిందని తెలిపారు. దీంతో ఆ సంఖ్య 3.42 కోట్లకు చేరిందన్నారు. ఈ ఏడాది డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో గ్లోబల్ సమ్మిట్ నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు మంత్రి తెలిపారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో సబ్ కమిటీతో పాటు సదస్సు నిర్వహణకు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు చెప్పారు. గత ఏడాది తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఆవిష్కరించినట్లే.. ఈసారి 'ఇన్వెస్ట్ తెలంగాణ' థీమ్‌తో సదస్సు నిర్వహణకు ఆమోదం తెలిపిందన్నారు. ఈ సందర్భంగా ఫ్యూచర్ సిటీ ప్లాన్ ఆవిష్కరించన్నట్లు చెప్పారు. ప్రధానంగా రాష్ట్రంలో డిఫెన్స్, ఏరో స్పేస్, ఫార్మా రంగాల్లో పరిశ్రమలు, పెట్టుబడులకు ఉన్న అపారమైన అవకాశాలను ప్రపంచానికి చాటిచెప్పేలా ఈసారి సదస్సు జరుగుతుందన్నారు. వివిధ రంగాల్లో ఇప్పటికే తెలంగాణ స్టార్టప్‌లు, పరిశ్రమలు సాధించిన విజయాలు.. వివిధ రంగాల కొత్త ఆవిష్కరణలకు సంబంధించి ఎగ్జిబిషన్, స్టాళ్లను ఏర్పాటు చేయాలని క్యాబినెట్ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి చెప్పారు. వానాకాలం పంటకు సంబంధించి ఏడు రకాల సన్న ధాన్యం సాగును ప్రోత్సహించి, వాటి సాగును పెంచేందుకు రైతులకు అవగాహన కల్పించాలని క్యాబినెట్ నిర్ణయించింది. రాష్ట్రంలోని అన్ని గ్రామ పంచాయతీ భవనాలు, రైతు వేదికల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది నుంచి ఈ ఏడు రకాల సన్నాలకే రూ.500 బోనస్ చెల్లించాలని మంత్రివర్గం తీర్మానించింది. రాష్ట్రంలోని ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్ కాలేజీలను యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలోకి తీసుకురావడానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ప్రస్తుతం ఐటీఐలు, ఏటీసీలు, పాలిటెక్నిక్ కళాశాలలు సాంకేతిక విద్యా శాఖ పరిధిలో ఉన్నాయి. వీటిని తెలంగాణ ఎడ్యుకేషన్ యాక్ట్ నుంచి తొలగించి యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ పరిధిలో చేర్చేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆదిలాబాద్, నిర్మల్, ముథోల్, బోథ్, సిర్పూర్, గజ్వేల్, దుబ్బాక నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి క్యాబినెట్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్రంలో తొలివిడతగా 113 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూల్ కాంప్లెక్స్‌లు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈరోజు కొత్తగా ఆమోదించిన 7 స్కూళ్లతో కలిపి ఇప్పటివరకు 86 స్కూల్ కాంప్లెక్స్‌లకు అనుమతులు మంజూరయ్యాయి. మిగిలిన నియోజక వర్గాల్లోనూ వీలైనంత త్వరగా స్థల సేకరణ చేసి నిర్మాణాలు చేపట్టాలని మంత్రివర్గం నిర్ణయించింది. కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో కాలుష్యాన్ని నియంత్రించి హైదరాబాద్‌ను గ్రీన్ సిటీగా మార్చేందుకు రాష్ట్ర మంత్రివర్గం మరో కీలక నిర్ణయం తీసుకుంది. క్యూర్ పరిధిలో నగరంలో ప్రస్తుతం 18,766 పెట్రోల్, డీజిల్ ఆటోలున్నాయి. వీటిని విద్యుత్తు వాహనాలుగా మార్చేందుకు రూ.200 కోట్లతో ప్రత్యేక పథకం అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద అర్హులైన ఆటో డ్రైవర్లకు ఒక్కో వాహనానికి గరిష్ఠంగా రూ.1.50లక్షల సబ్సిడీ అందించాలని క్యాబినెట్ నిర్ణయించింది. హైదరాబాద్ సిటీ పరిధిలో ఉన్న కాలుష్య కారక పరిశ్రమలను సిటీ శివార్లకు తరలించేందుకు ఉద్దేశించిన హిల్ట్ పాలసీ దరఖాస్తుల గడువును మరో 3 నెలలు పొడిగించేందుకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. దరఖాస్తుదారుల విజ్ఞప్తుల మేరకు అక్టోబర్ 31 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించింది. మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల ఫేజ్-2 పనుల కోసం రూ. 2,100 కోట్ల అంచనా వ్యయానికి రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. దీంతో దాదాపు లక్ష ఎకరాలకు సాగు నీరు, ఆ ప్రాంతంలో తాగు నీరు, పారిశ్రామిక అవసరాలకు ఈ ఎత్తిపోతల నుంచి అందనుంది. గూడెం దొడ్డి పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు సామర్థ్యాన్ని 1.19 టీఎంసీ నుంచి 15 టీఎంసీలకు పెంచటంతో పాటు సోలార్ విద్యుత్ ఉత్పత్తిపై అధ్యయనం చేసేందుకు కన్సల్టెంట్ నియామకానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

### అగ్నిమాపక శాఖ ఆధునిక హంగులు

13 క్విక్ రెస్పాన్స్ మల్టీపర్పస్ ఫైర్ ఫైటిగ్ వాహనాలు పనిచేస్తాయి. తొలి దశలో ఇప్పటికే రూ.33 కోట్లతో 65 ఫైర్ ఫైటిగ్ వాహనాలను ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. వాహనాల ప్రత్యేకతలను అధికారులు సీఎంకు వివరించారు. కార్యక్రమంలో హోంమంత్రి అనిత, అగ్నిమాపక శాఖ డీజీ వెంకట రమణ, అధికారులు పాల్గొన్నారు.

## చదువుతోనే ఆత్మగౌరవం, గుర్తింపు

జర్మనీ, జపాన్ వంటి దేశాల్లో నర్సింగ్ రంగంలో మంచి ఉద్యోగావకాశాలు ఉన్నాయని, విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు. 2024లో టాటా సంస్థతో కలిసి 119 నియోజకవర్గాల్లో ఏటీసీలను ఏర్పాటు చేశామని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆయా కేంద్రాల్లో చేరిన విద్యార్థులకు నెలకు రూ.2 వేల స్టైఫండ్ ఇస్తున్నామని చెప్పారు. విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యాలను అందిస్తున్నామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించాలంటే కేవలం మార్కులు, డిగ్రీలు సరిపోవని, నైపుణ్యాలూ అవసరమని అన్నారు. గ్రూప్-1 నియామకాల్లో బీసీలకు పెద్ద సంఖ్యలో అవకాశాలు లభించాయని తెలిపారు. యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని వెల్లడించారు. క్రీడల్లో ప్రతిభ చూపి పతకాలు సాధించిన వారికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తున్నామని చెప్పారు. సిరాజ్, నిఖజ్, దీప్తి వంటి క్రీడాకారులకు ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల భవిష్యత్తు గురించి ఎంత బాధ్యతగా ఆలోచిస్తారో, తానూ అంతే బాధ్యతగా ఆలోచిస్తానని రేవంత్‌రెడ్డి అన్నారు. క్రీడల్లో రాణించి పతకాలు తీసుకొస్తే నగదు నజరానాలతో పాటు ఉద్యోగాలు ఇచ్చే బాధ్యత తనదేనని చెప్పారు. సామాజిక చైతన్యంతో తమ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటోందని సీఎం తెలిపారు. మాదిగలు దశాబ్దాలుగా పోరాడుతున్న ఎస్సీ వర్గీకరణ సమస్యను పరిష్కరించామని చెప్పారు. దేశంలో బీసీ జనగణన చేపట్టడానికి ఎవరూ ధైర్యం చేయలేదని, బ్రిటిష్ పాలన తర్వాత తొలిసారిగా బీసీల లెక్క తేల్చామని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఏడాదిలోనే కులగణన పూర్తి చేశామని తెలిపారు. కులగణనలో కొందరు మాజీ ముఖ్యమంత్రులు, మాజీ మంత్రులు పాల్గొనకుండా వ్యతిరేకించారని ఆరోపించారు. బలహీన వర్గాలకు ఉద్యోగాలు, అవకాశాలు కల్పించాలంటే వారి జనాభా లెక్కలు తెలియాలని, అందుకే కులగణన చేపట్టామని సీఎం వివరించారు. ప్రతి సమస్యను పరిష్కరించుకుంటూ ముందుకు వెళ్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం ప్రజలను గొర్రెలు, బర్రెలు పెంచుకోవాలని, చెప్పులు కుట్టుకోవాలని, చేపలు పట్టుకోవాలని చెప్పిందని రేవంత్‌రెడ్డి విమర్శించారు. బీసీలు చదువుకుని ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు, మంత్రులు, ఎమ్మెల్యేలు కావద్దా? అని ప్రశ్నించారు. 'చదువు ఒక్కటే తలరాతలను మారుస్తుంది. చదువు ఒక్కటే పరిష్కారం.. అదే మార్గం' అని సీఎం అన్నారు. తెలంగాణను ప్రపంచ పటంలో నిలపడానికి విద్యే మార్గమని పేర్కొన్నారు. జ్యోతిబా ఫూలే స్ఫూర్తితో విద్యార్థులు భవిష్యత్తులో చట్టసభల్లోకి రావాలని, డాక్టర్లు, ఇంజినీర్లు కావాలని ఆకాంక్షించారు. నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించే బాధ్యత తనదేనన్నారు. 'మీ బంగారు భవిష్యత్తు కోసం రోజుకు 18 గంటలు పనిచేస్తా. ఇంత మంచి అవకాశం మళ్లీ రాదు. ఈ ప్రభుత్వాన్ని కొనసాగించాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. అందుకే ప్రజాపాలనలో మహాత్మా జ్యోతిబా ఫులే విధానాలను కొనసాగిస్తున్నామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అన్ని వర్గాలు ఒకే చోట చదువు, జీవించడం ద్వారా కులవ్యవస్థ నిర్మూలన సాధ్యమవుతుందన్నారు. ఏటా రూ.2,400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ముందే జమ చేస్తున్నాం. ఈ ఏడాది నుంచే దీన్ని అమల్లోకి తెచ్చాం. కళాశాలల్లో ప్రవేశాలు పొందాక ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేస్తే నెల రోజుల్లో ఫీజు జమ అవుతుందన్నారు.


## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము

ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము (భూసేకరణ)
యూనిట్ I, నాగర్ కర్నూల్ జిల్లా

**No.G2/1597/2026** తేది: 27-07-2026
**Gaz. No.120/2026**

భూసేకరణ, పునరావాస, పునఃస్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

ఫారం-VII

రూఢి ప్రకటన

నాగర్ కర్నూల్ జిల్లా తెల్కపల్లి మండలంలోని ఆలేరు గ్రామము వద్ద అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రాంపూర్ కెనాల్ నిర్మాణ నిమిత్తము ఆలేరు గ్రామా పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్లో ఉదహరించిన ఎ. 13.07 గుంటలు/సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రాంపూర్ కెనాల్ నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి నాగర్కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ. లు 13.07 గు॥ భూమి అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద రాంపూర్ కెనాల్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము: ఆలేరు మండలం: తెల్కపల్లి జిల్లా: నాగర్ కర్నూల్

| క్రమ సంఖ్య | సర్వే నెం./ఎస్.డి. నెం. | పట్టా ఇనాం etc., | భూవర్గీకరణ మెట్టు/ఆరుతడి/తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము గుంట | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | హద్దులు సర్వే నం ఉ | ద | తూ | ప | చెట్లు | | కట్టడములు | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 260 | పట్టా | మెట్టా | 2.26 | కొట్టె బిచ్చాలు<br>తండ్రి అచ్చయ్య (0.23)<br>కొట్టె వెంకటయ్య<br>తండ్రి అచ్చయ్య (0.21)<br>కొట్టె నాగరాజు<br>తండ్రి రామకృష్ణ (0.19)<br>కొట్టె లక్ష్మమ్మ భర్త సలేశ్వరం (0.23) | 261 | X-1 | 259 | 269 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 261 | పట్టా | మెట్టా | 2.02 | కెసాని రామేశ్వరమ్మ<br>భర్త రమణ రావు (0.28)<br>కెసాని శ్రీనివాస రావు<br>తండ్రి రమణ రావు(27)<br>కెసాని విద్యసాగర్<br>తండ్రి రమణ రావు(0.27) | 260 | 260 | X-2 | 268 | ఆయిల్ పామ్<br>కొబ్బరి<br>తాటి<br>టేకు | 136<br>4<br>3<br>10 | లేవు | లేవు |
| 3 | 257 | పట్టా | మెట్టా | 2.37 | నవీన్ రెడ్డి తండ్రి (0.20)<br>ఎర్రం చంద్రయ్య<br>తండ్రి కాశన్న (0.13)<br>లక్ష్మణ్ రావు<br>తండ్రి పుల్లారావు (0.20)<br>స్వామి రావు<br>తండ్రి పుల్లారావు (0.15)<br>గోపాల్ రావు<br>తండ్రి పుల్లారావు (0.08)<br>కేసాని దమ్మమ్మ<br>భర్త స్వామిరావు (0.13)<br>కేసాని విజయ రావు<br>తండ్రి స్వామిరావు(0.13)<br>కేసాని మీన రాణీ భర్త ధరణిపతి<br>వినోద్ కుమార్ (0.15)<br>సాంరెడ్డి నవీన్ రెడ్డి<br>తండ్రి ఎస్. శరణ్ రెడ్డి<br>సాంరెడ్డి మహిపాల్ రెడ్డి<br>తండ్రి సాంరెడ్డి శరణ్ రెడ్డి<br>సాంరెడ్డి నర్సింహ్మారెడ్డి<br>తండ్రి సాంరెడ్డి శరణ్ రెడ్డి | 254 | 258 | 14 | 256 | చింత చెట్టు | 5 | బోరు బావి | 1<br>1 |
| 4 | 254 | పట్టా | మెట్టా | 1.11 | మొల్ల నరెందర్<br>తండ్రి శరబందు (0.23 1/2)<br>మొల్ల బాబు సాగర్<br>తండ్రి చెన్నయ్య (0.23 1/2)<br>మొల్ల లలితమ్మ<br>భర్త పురుషోత్తం (0.04)<br>చిట్టంగొండ మల్లయ్య<br>తండ్రి నిరంజన్<br>సి. రాములు తండ్రి నిరంజన్<br>రంగినేని ప్రణయ<br>తండ్రి మనోహర్ రావు | 253 | 257 | X-2 | 16 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 253 | పట్టా | మెట్టా | 0.31 | కేసాని చలపతి రావు<br>తండ్రి స్వామి రావు(0.31)<br>కేసాని ద్రౌపతమ్మ భర్త చలపతి రావు<br>కేసాని రమణారావు<br>తండ్రి స్వామి రావు<br>దెంతినేని లక్ష్మమ్మ భర్త కృష్ణారావు<br>కోట్ల శ్యామల తండ్రి కోట్ల దేవేందర్ రావు అవెరేనేని మంజుల<br>భర్త అవెరేనేని బాబురావు | 252 | 254 | 18 | 251 | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 252 | పట్టా | మెట్టా | 0.01 | కాసాని విద్యసాగర్ రావు<br>తండ్రి రమణ రావు (0.01)<br>కేసాని వనీతమ్మ<br>భర్త మధుసుధన్ రావు<br>గజ్జె పాతుకుల బాలస్వామి<br>తండ్రి నిరంజన్<br>తలారి కొండయ్య<br>తండ్రి తలారి నిరంజన్<br>తలారి చిన్నయ్య<br>తండ్రి మధుసుధన్ రావు<br>కేసాని ప్రతీ భర్త మధుసుధన్ రావు<br>కె. అశ్వంత్ రావు<br>తండ్రి కె. వెంకటేశ్వర్ రావు<br>మాదవరం ప్రత్యూష<br>భర్త మాదవరం శ్రీనివాస రావు | 247 | 253 | 328 | 248 | మామిడి | 4 | లేవు | లేవు |
| 7 | 243 | పట్టా | మెట్టా | 1.33 | కొల్లె ఎల్లయ్య<br>తండ్రి రాములు (0.22)<br>కొల్లె మల్లయ్య<br>తండ్రి రాములు (1.03)<br>కద్దెం బాలయ్య<br>తండ్రి నాగయ్య (0.08)<br>కొల్లె కృష్ణయ్య తండ్రి మల్లయ్య<br>బ్రహ్మచారి తండ్రి వెంకటేశ్వరా చారి<br>పసుపునూరి ఇందిరమ్మ<br>భర్త బ్రహ్మచారి<br>కొల్లె కృష్ణయ్య తండ్రి బాలయ్య<br>చిక్కొండ్ర మల్లమ్మ<br>భర్త చిన్న మాసయ్య<br>చనుష భర్త చెలిమల సత్యం గౌడు | 363/18 | 247 | 340 | 242 | లేవు | లేవు | లేవు | లేవు |
| 8 | 242 | పట్టా | మెట్టా | 1.26 | కొప్పు రాజు తండ్రి దాసు (0.08)<br>కొప్పు కాశన్న తండ్రి దాసు (0.08)<br>కద్దెం బాలమాశన్న<br>తండ్రి స్వామి (0.09)<br>కడెం బాలయ్య తండ్రి (0.12)<br>కద్దెం నాగులు<br>తండ్రి నాగయ్య (0.09)<br>కద్దెం బాలస్వామి<br>తండ్రి హుసేన్ (0.10)<br>కద్దెం నారయ్య<br>తండ్రి ఎల్లయ్య (0.10)<br>కద్దెం బాల్ నాగులు<br>తండ్రి చిన్న నాగయ్య<br>కద్దెం కాశన్న తండ్రి లక్ష్మయ్య<br>కద్దెం మల్లేష్ తండ్రి లక్ష్మయ్య<br>కద్దెం బాలయ్య తండ్రి లక్ష్మయ్య<br>కద్దెం ఎల్లస్వామి తండ్రి లక్ష్మయ్య<br>కద్దెం సన్నయ్య తండ్రి చిన్న నాగయ్య<br>కద్దెం బాలయ్య తండ్రి చిన్న నాగయ్య<br>తిక్క బాలయ్య తండ్రి నర్సింహ్మా<br>కద్దెం రవి తండ్రి తిక్కయ్య<br>కద్దెం బచ్చయ్య తండ్రి చిన్న నాగయ్య<br>కద్దెం నిరంజన్ తండ్రి చిన్న నాగయ్య<br>కద్దెం బాలయ్య<br>తండ్రి కడెం నాగయ్య<br>కద్దెం శంకర్ తండ్రి కడెం వీరయ్య<br>కద్దెం కాశన్న తండ్రి కడం బాలయ్య<br>ఈశ్వరమ్మ భర్త కడెం కర్రెన్న | 241 | 243 | 363/18 | 363/18 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | మొత్తం | 13.07 | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013 లోని సెక్షన్ 15(1) అనుసరించి పైన కనబరిచిన భూములకు సంభందించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢి ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, అ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ నిర్వాసితులుగా మారడం గాని మరియు భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూ. సే), యూనిట్ - I, యం.జి.ఎల్.ఐ.యస్.పి., నాగర్ కర్నూల్
సం/- అదనపు కలెక్టర్ నాగర్ కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్, నాగర్ కర్నూల్

DIPR RO NO.681-LA/PP/ADVT/PUB/2026-27 తేది 14/08/2026


# రాజ్యాంగాన్ని గౌరవించుకోవాలి

న్యూఢిల్లీ,ఆగస్ట్14 : భారత రాజ్యాంగాన్ని మనం గౌరవించాలని, వికసిత్ భారత్ లక్ష్యంగా అందరూ పని చేయాలని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సందేశమిచ్చారు. అభివృద్ధి ఫలాలు దేశంలోని ప్రతి ఒక్కరికీ అందాలని ఆమె ఆకాంక్షించారు. అంతేకాదు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను మనం గుర్తుంచుకోవాలని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. తెల్లారితే ఎనభయో స్వాతంత్య దినోత్సవ వేడుకలతో యవాత్ భారతావని పులకించనుంది. ఈ చరిత్రాత్మక రోజును పునస్కరించుకొని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు. రాజ్యాంగాన్ని గౌరవించాలని సూచించిన ఆమె.. న్యాయ వ్యవస్థను, చట్టసభలను మనం గౌరవించాలని ప్రజలకు సందేశమిచ్చారు. తాజాగా లోక్‌సభలో మొట్టమొదటిసారిగా ఆలపించిన వందేమాతరం గీతాన్ని పౌరులంతా గౌరవించాలని ఈ సందర్భంగా రాష్ట్రపతి కోరారు. వికసిత్ భారత్-2047 లక్ష్యంగా అందరూ పనిచేయాలని రాష్ట్రపతి ద్రౌపదీముర్ము పిలుపునిచ్చారు. క్లిష్ట పరిస్థితుల్లోనూ భారత్ బలమైన ఆర్థిక వ్యవస్థగా నిలిచిందని చెప్పారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతినుద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. దేశానికి రాజ్యాంగమే దిక్సూచి అని.. దాన్ని గౌరవించాలని కోరారు.

'జన్‌ధన్ ద్వారా దేశవ్యాప్తంగా 59 కోట్ల మందికి బ్యాంకు ఖాతాలు అందించాం. 80 కోట్ల మందికి రేషన్ సరకులు అందజేస్తున్నాం. ఆయుష్మాన్ భారత్ ద్వారా 60 కోట్ల మందికి వైద్యసేవలు అందుతున్నాయి. కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా వ్యవసాయం, అనుబంధ రంగాలు బలోపేతమయ్యాయి. సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగాలి. ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకున్నాం. కుగ్రామాల్లోనూ డిజిటల్ చెల్లింపులు చేస్తున్నారు. ప్రపంచంలోనే అత్యధిక డిజిటల్ లావాదేవీలు మనదేశంలోనే జరుగుతున్నాయి' అని రాష్ట్రపతి పేర్కొన్నారు.

## ఇకనుంచి స్మార్ట్ రేషన్ కార్డులు

మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు కార్డులు అందచేయనున్నారు. సంగారెడ్డిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నారు. స్తాని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి దగ్గరుండి ఏర్పాట్లు పరిశీలించారు. 12 ఏళ్లకు పైగా జిరాక్స్ కాగితాలే లబ్దిదారులకు రేషన్ కార్డులుగా ఉపయోగపడుతూ వచ్చాయి. జిరాక్స్ కాగితాలు చినిగిపోతూ ఇబ్బంది పడుతున్న లబ్దిదారులు రేషన్‌కార్డులు ఎప్పుడెప్పుడాని ఎదురుచూస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం పంద్రాగస్టు రోజు నుంచి సరి కొత్త హంగులతో పీవీసీ స్మార్ట్ రేషన్ కార్డులను అందించడానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే ముద్రణ పూర్తి చేసు కున్న స్మార్ట్ రేషన్ కార్డులు సిద్ధంగా ఉంచారు. స్వాతంత్య దినోత్సవం రోజున సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారం భించిన వెంటనే లబ్దిదారులకు పంపిణీ చేసేందుకు పౌరసరఫరాల శాఖ అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. గతంలో దారిద్య రేఖకు దిగువ ఉన్నవారికి తెలుపు రంగు కార్డులు, ఎగువనున్నవారికి గులాబీ రంగు కార్డులు ఉండేవి. గులాబీ రంగు కార్డుదారులకు బియ్యం మినహా ఇతర సరుకులు పంపిణీ చేసేవారు. రేషన్ దుకాణాల ద్వారా బియ్యం పంపిణీకి పరిమితం కావడంతో గత ప్రభుత్వం గులాబీ కార్డులను రద్దు చేసింది.ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, ఆధునికంగా మార్చే దిశగా ఎలాంటి ట్యాంపరింగ్ చేయడానికి వీలులేని విధంగా ఏటీఎం, పాన్‌కార్డు మాదిరిగా డిజిటలైజేషన్, స్మార్ట్ టెక్నాలజీ ఆధారితంగా పంపిణీ చేసే పీవీసీ కార్డు, చిప్, బార్‌కోడ్, డిజిటల్ వెరిఫికేషన్ వంటి టెక్నాల జీతో స్మార్ట్ రేషన్‌కార్డులు ముద్రించారు. కార్డు స్కాన్ చేయడంతో అందులో ఉన్న కుటుంబ సభ్యులకు పూర్తి సమాచారం వస్తుంది. ఆధునిక భద్రతా ఫీచ ర్లను పొందుపరచి స్మార్డ్ కార్డులు లబ్దిదారులను ఆగస్టు 15 స్వాతంత్య దినోత్సవం రోజు నుంచి లబ్దిదా రులకు చేరనున్నాయి. ప్రభుత్వం ఇప్పటికే రేషన్ సరుకులు బయోమెట్రిక్ ద్వారా రేషన్ దుకాణాల్లో ఎక్కడైనా సరుకులు పొందే అవకాశం ఉంది. అయితే కొన్ని ప్రాంతాల్లో లబ్దిదా రులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి. స్మార్ట్ కార్డు ద్వారా రాష్ట్రంలోని ఏ రేషన్ దుకాణంలోనై నా సరుకులు పొందడానికి సులువుగా మారు తుంది. క్యూఆర్ కోడ్ ఉండడంతో కార్డులు డూప్లికేట్ కాకుండా ఉంటుంది. జిల్లాల్లో ప్రస్తుతం రేషన్‌కార్డు కలిగిన లబ్దిదారులందరికీ స్మార్ట్ కార్డులను రేషన్ షాప్‌లో పాత కార్డు చూపించి స్మార్ట్ కార్డును పొందవచ్చు. అంతే కాకుండా టీఎస్‌ఈపాస్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని కూడా స్మార్ట్ కార్డు తీసుకునే వీలు కల్పిస్తున్నారు. కొత్తగా అందించే స్మార్ట్ రేషన్ కార్డులు ముందు భాగంలో కుటుంబ యజమాని ఫొటో, రేషన్ కార్డు నంబర్, రేషన్ దుకాణం నంబర్ ముద్రిస్తారు. కార్డు వెనకవైపు కుటుంబ సభ్యుల వివరాల తో పాటు ఇతర అవసరమైన సమాచారాన్ని పొందుపరిచారు.

## భారత్ సహనాన్ని బలహీనతగా భావించవద్దు

వెల్లడించారు.ఆపరేషన్ సిందూర్ లక్ష్యాలు ఏమిటో ముందస్తుగానే నిర్ణయించుకున్నామని అజిత్ డోభాల్ తెలిపారు. పహల్గాం దాడి వెనకున్న ఉగ్రవాద క్యాంపులను ధ్వంసం చేయడమే తమ టా÷-గ్గ÷ట్ అని పేర్కొన్నారు. ఉగ్రవాద చర్యలపై భారత్ దీటుగా స్పందిస్తుందనే స్పష్టమైన సందేశాన్ని ఆపరేషన్ సిందూర్‌తో పంపామని చెప్పారు. 'ప్రపంచానికి స్పష్టమైన సందేశాన్ని ఇచ్చాము. భారత దేశ సహనాన్ని బలహీనతగా భావించి పొరపాటు చేయొద్దు. భారత్ ఎంతటి రిస్క్‌నైనా తీసుకోగలదు. పర్యావసానాలను లెక్క చేయకుండా దాడులు చేయగలదు' అని ఆయన అన్నారు. డోభాల్‌తో పాటు ఈ ఆపరేషన్ వెనకున్న పలువురు అధికారులు తమ అనుభవాలను ఈ డాక్యుమెంటరీలో వెల్లడించారు. శనివారం రాత్రి 9 గంటలకు డిస్కవరీలో, డిస్కవరీ ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లో ఈ డాక్యుమెంటరీ ప్రసారం కానుంది. కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన దాడులకు ప్రతీకారంగా భారత్ గతేడాది మే7న ఆపరేషన్ సిందూర్‌ను లాంచ్ చేసిన విషయం తెలిసిందే. ఈ దాడుల్లో పలు ఉగ్రవాద స్థావరాలు ధ్వంసమయ్యాయి. ఆ తరువాత 88 గంటల పాటు ఇరు దేశాలు పరస్పర దాడులు చేసుకున్నాయి. మే 10న పాక్ ప్రతిపాదించిన కాల్పుల విరమణకు భారత్ అంగీకరించింది

## బావమరిది మృతికి కెసిఆర్ సంతాపం

హైదరాబాద్,ఆగస్ట్14 : అనారోగ్యంతో మరణించిన తన బావమరిది జోగినపల్లి శ్రీనివాస్ రావు పార్థీవ దేహానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నివాళు లర్పించారు. ఎర్రవల్లి నుంచి నేరుగా సుచిత్రలోని శ్రీనివాస్‌రావు నివాసానికి చేరుకున్న కేసీఆర్ నివాళు లు అర్పించిన అనంతరం శోకతప్తులైన కుటుంబ సభ్యులను ఓదార్చారు. అధైర్య పడొద్దు అండగా ఉంటామన్నారు. ఆయన వెంట కేటీఆర్, హరీశ్ రావు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు. కాగా, కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సికింద్రాబాద్‌లోని యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న ఆయన, గురువారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు.

## పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటికి ప్రాధాన్యత

సూచించాలని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టు సమీపంలోని ప్రాంతాలను సద్వినియోగం చేసుకోవటంతో పాటు పర్యాటకం గానూ తీర్చిదిద్దాలన్నారు. డేటా సెంటర్లకు నీటి అవసరాలపై కొందరు లేనిపోని విమర్శలు చేస్తున్నారని.. మొత్తంగా వాటికి 3.5 టీఎంసీల నీరే సరిపోతుందని ముఖ్యమంత్రి అన్నారు. ఈ అంశాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. రాష్ట్రంలో లోటు వర్షపాతం పరిస్థితుల నేపథ్యంలో తాగు నీటికి తొలి ప్రాధాన్యత ఇవ్వాలని ఆ తదుపరి పారిశ్రామిక అవసరాలకు ఇబ్బంది లేకుండా చూడాలని అన్నారు. ఈ సీజన్ లో ఆరు తడి పంటలు సాగు చేయకుండా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. రాష్ట్రంలో భూగర్భ జలాలు పెరిగేలా జల ధార- జల హారతి పనుల్ని కొనసాగించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. పుష్కలంగా నీటి వనరులు ఉన్న రాష్ట్రంగా గోదావరి నీటిని అటు ఉత్తరాంధ్రకు, ఇటు కృష్ణా డెల్టా ప్రాంతానికి అవసరమైనంత మేర నీరు తీసుకునే ఆస్కారం ఉందన్నారు. విశాఖ నుంచి అమరావతి వరకూ అంతర్గత జల రవాణా మార్గాలతో అనుసంధానించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా జలవనరుల శాఖ ఆధీనంలో ఉన్న భూముల్ని సద్వినియోగం చేసుకునే అవకాశాలను అధ్యయనం చేయాలని అన్నారు. వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేయటంతో పాటు నిర్వాసితుల సమస్యల్ని కూడా మానవతా దృక్పథంతో పరిష్కరించాలన్నారు. 36 ప్రాధాన్యతా ప్రాజెక్టులను నిర్దేశిత గడువులోకా పూర్తి చేయాలన్నారు. దీనికోసం నెల వారీ లక్ష్యాలను నిర్దేశించు కోవాలన్నారు. అన్నమయ్య ప్రాజెక్టు దిగువన ఆయకట్టుకు నీరిచ్చే అంశాన్ని కూడా అధ్యయనం చేయాలని సీఎం సూచించారు. ఈ సమీక్షకు జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఆ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఈఎన్సీ, సీఈలు హాజరయ్యారు.

విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

## సంపాదకీయం

# దేశవిభజన ఒక చీకటి అధ్యాయం !

స్వాతంత్ర్యం తెచ్చామని కాంగ్రెస్ నేతలు ఇప్పటికీ చంకలు గుద్దుకుంటుంటారు. స్వాతంత్ర్య పోరాటంలో తామే పాల్గొన్నామన్న భావన వ్యాప్తి చేయడం ద్వారా రాజకీయ లబ్ది పొందాలనుకుంటారు. నిజానికి ఎందరో మహానుభావులు ఉద్యమించారు. లక్షల మంది అసువులు బాసారు. అన్నింటికి మించి కాంగ్రెస్ చేసిన దుర్మార్గం కారణంగా దేశం రెండు ముక్కలయ్యింది. లక్షలాది మంది శవాల మీద జెండా ఎగరేశారు. ఓ రకంగా ఆగస్ట్ 14 , 1947 కాళరాత్రి అని చెప్పకతప్పదు. 1947 ఆగస్టు 14 ఉదయం. ఒకవైపు కరాచీలో పాక్ అనే కొత్త దేశం పురుడుపోసుకుంటోందన్న సంబరాలు, మరోవైపు ఢిల్లీలో దశాబ్దాల పారతంత్రం వీడి స్వాతంత్ర్యపు వెలుగులు విరజిమ్మబోతున్నాయన్న సంబరం..కానీ, పంజాబ్, బెంగాల్‌లలోని లక్షలాది ఇళ్లలో మాత్రం హర్షాతిరేకాలు లేవు.. కేవలం కంటిమీద కునుకు లేని భయం, గుండెల్ని పిండేసే అనిశ్చితి మాత్రమే అక్కడి ప్రజల్లో కనిపించింది. దానికి కారణం తెల్లారితే తమ ఊరు, తమ ఇల్లు ఏ దేశంలో ఉంటాయో అక్కడ ఎవరికీ తెలియని దుర్భరమైన పరిస్థితి. సరిహద్దులను నిర్ణయించే బాధ్యతను బ్రిటీష్ న్యాయవాది జాన్ రెడ్‌క్లిఫ్‌కు అప్పగించినప్పటికీ, ఆయన గీసిన ఆ వినాశకరమైన గీత ఆగస్టు 14న బయటకు రాలేదు. ఆ తుది నిర్ణయాన్ని ఆగస్టు 17 వరకు దాచిపెట్టారు. అంటే అర్ధరాత్రి రెండు దేశాలు స్వతంత్రంగా మారినప్పటికీ, వేలాది కుటుంబాలకు తమ సొంత ఇల్లు భారత్‌లో ఉందో, పాకిస్థాన్‌లో ఉందో తెలియని ఒక విచిత్రమైన, విషాదకరమైన పరిస్థితిలో7 ఉండిపోయారు. విభజన ప్రకటన ఇరు ప్రాంతాల ప్రజల్లో తీవ్ర ఆవేదన, ఆందోళన నింపింది. అందుకే ఆగస్టు 14 భారత దేశానికి ఒక చీకటి రోజుగా పరిగణిస్తారు. ఇది స్వాతంత్ర్యం తీసుకుని వచ్చిన దానికన్నా పెను విషాదాన్ని నింపింది. ఒక రకంగా చెప్పాలంటే 1947 ఆగస్టు 14 రాత్రి కేవలం భారత్‌ను చీల్చడానికి ఉద్దేశించిన రోజుగానే చూడాలి. దేశాలను విభజించడానికి గీసిన గీతకు ఆనాటి పెద్దలు అంగీకారం తెలపడం నేటికీ జీర్ణించుకోలేని చరిత్రగా మిగిపోతుంది. విభజనకు గీసిన ఒక గీత మధ్య అసలు మనిషి ఎక్కడ నిలబడ్డాడనేది అంతుచిక్కని ప్రశ్నగా మిగిలి పోయింది. ఈ చారిత్రక ఘట్టాన్ని అర్థం చేసుకోవాలంటే ముందుగా ఆగస్టు 14న కరాచీలో ఏం జరిగిందో చూడాలి. ఆ రోజు ఉదయం 9 గంటలకు సింధ్ అసెంబ్లీ భవనం బయట ఉత్సాహంతో జనం కిక్కిరిసిపోయారు. మహమ్మద్ అలీ జిన్నా, లార్డ్ మౌంట్‌బాటన్ ఒకే రాచరికపు బగ్గీలో అక్కడికి చేరుకున్నారు. కరాచీలోని రాజ్యాంగ పరిషత్ ప్రత్యేక సమావేశంలో అధికార మార్పిడి పక్రియ అధికారికంగా ముగిసింది. అయితే, మౌంట్‌బాటన్‌కు అక్కడ ఎక్కువ సేపు గడిపే వ్యవధి లేదు. మధ్యాహ్నం 2 గంటలకే ఆయన ఢిల్లీకి పయనమయ్యారు. ఎందుకంటే అదే రోజు అర్ధరాత్రి భారత్ స్వాతంత్య వేడుకల్లో ఆయన పాల్గొనాల్సి ఉంది. ఇక, కరాచీలో సంబరాలు ముగిసి ఢిల్లీలో అర్ధరాత్రి వేడుకలకు వేదిక సిద్ధమవుతుంటే, పంజాబ్‌లో మాత్రం సరిహద్దు రక్తసిక్తమయ్యింది. విభజన వార్త కేవలం పత్రికలకే పరిమితం కాకుండా ప్రజల గుమ్మాల ముందుకు వచ్చింది. హిందువులు, ముస్లింలు, సిక్కులు తమ ఇళ్లను వదిలి వెళ్లాలో వద్దో తెలియక కొట్టుమిట్టాడారు. పంజాబ్‌లో రైళ్లు నడుస్తున్నాయి, కానీ అవి కేవలం ప్రయాణికులను మాత్రమే కాక, ముక్కలైన జీవితాలను మోసుకెళ్తున్నాయి. ఆగస్టు 15 నుంచి సెప్టెంబర్ 8 మధ్య దాదాపు ఏడు లక్షల మంది శరణార్థులు రైళ్ల ద్వారా సరిహద్దులు దాటారని అంచనా. కానీ, అసలు భయానక దృశ్యం ఆగస్టు 17 తర్వాత మొదలైంది. రెడ్‌క్లిఫ్ లైన్ బహిర్గతమయ్యాక, తమ ఊరు పరాయి దేశంలోకి వెళ్లిపోయిందని తెలిసిన దాదాపు 1.5 కోట్ల మంది ప్రజలు కాలినడకన, బస్సుల్లో, రైళ్లలో ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని సరిహద్దులు దాటడం ప్రారంభించారు. మార్గమధ్యంలో శరణార్థుల కాఫిలాలు, రైళ్లపై దాడులు జరిగాయి. దహనమైన, నిశ్శబ్దంగా శవాల దిబ్బగా మారిన రైళ్లు స్టేషన్లకు చేరుకున్నాయి. ఈ హింసలో 5 నుంచి 10 లక్షల మంది లేదా కొన్ని అంచనాల ప్రకారం 15 నుంచి 20 లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. సుమారు 75 వేల మంది మహిళలు కిడ్నాప్‌లు, లైంగిక హింసకు గురయ్యారు. దేశమంతా ఒకవైపు పండుగ వాతావరణం, మరోవైపు రక్తపాతంతో అల్లకల్లోలంగా ఉంటే, మహాత్మా గాంధీ మాత్రం ఈ వేడుకలకు చాలా దూరంగా కలకత్తాలోని బెలియాఘాటాలో ఉన్న హైదరీ మంజిల్‌లో ఉన్నారు. కలకత్తాలో ఆగస్టు 16-18 మధ్య జరిగిన హింసలో 4,000 మందికి పైగా చనిపోయిన వేళ, గాంధీ అక్కడే ఉండి శాంతి కోసం నిరాహార దీక్షలు చేపట్టారు. బ్రిటిష్ పాలన అధికారికంగా అంతమై, కొత్త పతాకం ఎగిరింది. కానీ, ఆ వెలుగుల వెనుక దట్టమైన చీకటి దాగి ఉంది. ఒకవైపు అధికార మార్పిడి, మరోవైపు కోట్ల మంది నిరాశ్రయుల కాళ్ల నడకలు..శాల దిబ్బలు వంటివన్నీ కళ్లముందు కదలాడాయి. జిన్నా ఎత్తులకు లొంగిపోవడంతో దేశం భారీ మూల్యం చెల్లించుకుంది. గాంధీ, నెహ్రూలు ప్రేక్షకపాత్ర వహించారు. మారణహోమాన్ని ఆపలేక పోయారు. ప్రజలను నడివీధుల్లో నిరాశ్రయులను చేశారు. ఇప్పటికీ అనేక కుటుంబాలు ఆ క్షోభ నుంచి కోలుకోలేదు. స్వాతంత్ర్యం తెచ్చామని ప్రగల్భాలు పలుకుతున్న నేటి కాంగ్రెస్ నేతలు ఆనాటి మారణహోమానికి సమాధానం చెప్పగలరా? ఈ విభజన కేవలం కాంగ్రెస్ లొంగుబాటు తీరు వల్లే అని ప్రపంచానికి తెలియదా? దేశాన్ని ఐక్యంగా ఉంచడంలో విఫలమైన ఆనాటి కాంగ్రెస్ నాయకత్వాన్ని ఏమనాలి? ఇవన్నీ సమాధానం లేని ప్రశ్నలుగానే ఉన్నాయి.

## 80వ స్వాతంత్ర్య వేడుకకు ముస్తాబైన పోలీస్ పరేడ్ గ్రౌండ్

**- ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్పీ**



గద్వాల ఆగస్టు 14 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల కోసం జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు ఎపి జితేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి, శనివారం ఉదయం 9:30 గంటలకు త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ సందర్భంగా పరేడ్ గ్రౌండ్ లో పంద్రాగస్టు వేడుకకు చేపట్టిన ఏర్పాట్లను కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ , ఎస్పి శ్రీనివాస్ రావు,అదనపు కలెక్టర్ మధు మోహన్ శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వేదిక, బారికేడింగ్, సీటింగ్ అరేంజ్ మెంట్, పబ్లిక్ అడ్రస్ సిస్టం, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ కోసం చేపట్టిన ఏర్పాట్లు తదితర వాటిని పరిశీలించి కలెక్టర్ అధికారులకు సూచనలు చేశారు. ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు, ప్రజలు, విద్యార్థిని, విద్యార్థులు, యువత విచ్చేయనున్న నేపథ్యంలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎగ్జిబిషన్ స్టాల్స్ ఆకర్షణీయంగా ఆకట్టుకునే రీతిలో ఉండాలని అన్నారు. అన్ని శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు కలెక్టరేట్ లో జరిగే పంద్రాగస్టు వేడుకలో పాల్గొని, పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించే వేడుకకు సైతం హాజరు కావాలని కలెక్టర్ సూచించారు. ఏర్పాట్లను పరిశీలించిన వారిలో ఆర్డీవో శ్రీనివాస రావు, ట్రైన్ డ్యూటీ కలెక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి, ఏవో మంజుల, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా స్థావరాలపై ఎక్సైజ్ దాడులు

**- 1,900 లీటర్ల చక్కెర పానకం ధ్వంసం**

**- 55 లీటర్ల నాటు సారా, 60 కిలోల బెల్లం స్వాధీనం**

**- నాటు సారా తయారీకి పాల్పడుతున్న 9 మందిపై కేసులు**



నల్లబెల్లి: ఆగస్టు 14, విజన్ ఆంధ్ర : నాటు సారా నిర్మూలనలో భాగంగా ఎక్సైజ్ అధికారులు నల్లబెల్లి మండలంలో గురువారం విస్తృతంగా దాడులు నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ దత్త రాజు గౌడ్, అసిస్టెంట్ కమిషనర్ నవీన్‌కుమార్ ఆదేశాల మేరకు నర్సంపేట స్టేషన్ పరిధిలోని నందిగామ, రేలకుంట గ్రామాల్లో ఈ తనిఖీలు చేపట్టారు. నర్సంపేట, పరకాల ఎక్సైజ్ స్టేషన్లతో పాటు టాస్క్‌ఫోర్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు సంయుక్తంగా దాడులు నిర్వహించాయి. దాడుల్లో నాటు సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 1,900 లీటర్ల చక్కెర పానకాన్ని అధికారులు ధ్వంసం చేశారు. 55 లీటర్ల నాటు సారా, 60 కిలోల బెల్లం, 10 కిలోల పట్టికను స్వాధీనం చేసుకున్నారు. నాటు సారా తయారీకి పాల్పడుతున్న 9 మందిపై కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. దాడుల్లో ట్రైనీ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్లు లక్ష్మణ్ ఆనంద్, నీలోఫర్, సుచిత, టాస్క్‌ఫోర్స్ సీఐ రమేష్‌చందర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐలు నాగయ్య, నాగేశ్వరరావు, ఎస్సైలు చంద్రశేఖర్, సులోచన, షరీఫ్, సురేష్‌రెడ్డి తదితరులు, సిబ్బంది పాల్గొన్నారు. నాటు సారా తయారీ, విక్రయాలపై నిరంతరం నిఘా కొనసాగుతుందని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

## పిఆర్టియు మండల కమిటీని ఎన్నిక



లింగాపూర్ ఆగస్టు 14(విజన్ ఆంధ్ర )లింగాపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పి ఆర్ టి యు మండల నూతన కార్యవర్గాన్ని శుక్రవారం పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు ఏడ్లూరి శ్రీనివాస్,ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడుగా యువరాజ్. ప్రధాన కార్యదర్శిగా సోహన్. అసోసియేషన్ అధ్యక్షులుగా సాయిరాం. మహిళా అసోసియేషన్ అధ్యక్షురాలుగా ఆర్ శైలజ. ఉపాధ్యక్షులు కైలాస్. మహిళా ఉపాధ్యక్షులు విజయలక్ష్మి. మహిళా కార్యదర్శి ఆర్ ప్రీతి లను నూతనంగా ఎన్నుకున్నారు.

# పొగడరా నీ తల్లి భూమి భారతిని

## భారతమాత వైభవం నుంచి ఐకమత్య భారతం వరకు దేశభక్తి ప్రతి భారతీయుడి గుండెల్లో నిండాలి

ఇది నా భారత భూమి అని గర్వంగా చెప్పుకునే ప్రతి భారతీయుడి హృదయంలో దేశభక్తి నిరంతరం వెలుగుతూ ఉండాలి. మన దేశంలో అన్నీ ఉన్నప్పటికీ, ఏదో కోల్పోతున్నామనే అసంతృప్తి ఎందుకు కలుగుతోంది, మన దేశ గొప్పతనాన్ని ముందుగా మనమే గుర్తించాలి. మన మట్టిని, మన సంస్కృతిని, మన సంప్రదాయాలను గౌరవించాలి, ఏ దేశమేగినా ఎందు కాలిడినా పొగడరా నీ తల్లి భూమి భారతిని. అని మహాకవి రాయప్రోలు సుబ్బారావు పలికిన మాటలు ప్రతి భారతీయుడి గుండెల్లో నిత్యం ప్రతిధ్వనించాలి,

**దేశానికి నిజమైన రక్షణ కవచం మన జవాన్లు:**

ఎన్నో సవాళ్లు ఎదురైనా దేశ సరిహద్దులను కంటికి రెప్పలా కాపాడుతున్న మన సైనికుల ధైర్యం, త్యాగం, దేశభక్తి భారతదేశానికి అతి పెద్ద బలం. సరిహద్దుల్లో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశం కోసం నిలబడే ప్రతి జవాను గుండెల్లో భారతమాతపై ఉన్న అపారమైన ప్రేమే వారికి కొండంత ధైర్యాన్ని ఇస్తోంది, వారి త్యాగాల వల్లే మనం ఇళ్లలో ప్రశాంతంగా నిద్రపోగలుగుతున్నాం. అందుకే మన జవాన్లకు ఈ దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుంది,

**భారతమాత అంటే కేవలం భూభాగం కాదు:**

మనం భారతమాత బిడ్డలం అని గర్వంగా చెప్పుకున్న క్షణంలోనే మన ఒంటిలో రోమాలు నిక్క బొడుచుకోవాలి, తనువంతా దేశభక్తితో పులకించాలి. ఎందుకంటే భారతదేశం కేవలం ఒక భూభాగం కాదు, వేల సంవత్సరాల చరిత్రకు సంస్కృతికి, త్యాగానికి, పోరాటానికి ప్రతీక, మన ప్రాచీన సంస్కృతి, అపారమైన కళా సంపద, వైవిధ్య భరితమైన సంప్రదాయాలు, పచ్చని పంట పొలాలు, పరవళ్లు తొక్కే నదులు, అలలతో ఉప్పొంగే సముద్రాలు, ఎత్తైన పర్వతాలు, ఇలా చెప్పుకుంటూ పోతే భారతదేశం గొప్పతనానికి అంతే లేదు,

**మువ్వన్నెల జెండా త్యాగాలకు ప్రతీక:**

నింగిలో రెపరెపలాడే మువ్వన్నెల జాతీయ జెండా మన స్వాతంత్ర్యానికి ప్రతీక. ఆ జెండాను చూసిన ప్రతిసారీ మన పూర్వీకుల త్యాగాలు మనకు గుర్తుకు రావాలి, అది కేవలం ఒక జెండా కాదు, దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలకు ప్రతీక. ఆ జెండా మనకు స్వేచ్ఛ విలువను, దేశం పట్ల మన బాధ్యతను గుర్తు చేస్తూనే ఉండాలి,

**భిన్నత్వంలో ఏకత్వమే భారత బలం:**

కులాలు వేరు కావచ్చు, మతాలు వేరు కావచ్చు, భాషలు వేరు కావచ్చు, ప్రాంతాలు వేరు కావచ్చు కానీ మనందరం భారతీయులం, వైవిధ్యంలో ఏకత్వమే భారతదేశానికి ప్రపంచంలో ప్రత్యేకమైన గుర్తింపు. ఒకరినొకరు గౌరవించుకుంటూ, ఆత్మీయతతో మెలుగుతూ, ప్రేమను పంచుకుంటూ ముందుకు సాగినప్పుడే భారత్ మరింత బలమైన దేశంగా ఎదుగుతుంది, దేశమంటే కేవలం భూభాగం కాదు, దేశమంటే మనుషులు. దేశమంటే మన మధ్య ఉన్న అనుబంధం. దేశమంటే పరస్పర గౌరవం, ఐకమత్యం, బాధ్యత,




**విదేశాలకు వెళ్లినా మూలాలను మరవ కూడదు:**

నేడు విదేశాల్లోనే అధిక సంపాదన, విలాస వంతమైన జీవితం ఉంటుందనే భావనతో కొందరు స్వదేశంపై మక్కువను కోల్పోతున్నారు, విదేశాలకు వెళ్లడం తప్పు కాదు, అభివృద్ధి కోసం ఎక్కడికి వెళ్లినా తప్పులేదు కానీ ఎక్కడ ఉన్నా మన మూలాలను, మన మట్టిని, మన సంస్కృతిని మరచి పోకూడదు, ప్రపంచం నలుమూలలా ఉన్నా మన గుండెల్లో భారతదేశం పట్ల గౌరవం ఎప్పటికీ నిలిచి ఉండాలి,

**ఆడపిల్లకు భద్రత కల్పించినప్పుడే నిజమైన దేశభక్తి:**

భారతమాత బిడ్డలుగా పుట్టిన ఆడపిల్లలపై హింసకు పాల్పడుతున్న మానవ రూపంలోని మృగాలను అరికట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉంది, ఆడపిల్లను గౌరవించే సమాజమే నిజమైన నాగరిక సమాజం, మహిళకు భద్రత, స్వేచ్ఛ, సమానత్వం కల్పించి నప్పుడే భారతమాతకు నిజమైన గౌరవం ఇచ్చినట్లవుతుంది, దేశభక్తి అంటే జెండాను గౌరవించడం మాత్రమే కాదు, దేశంలోని ప్రతి మహిళను, ప్రతి పౌరుడిని గౌరవించడం కూడా,

**ప్రజాస్వామ్యంలో పౌరుడి బాధ్యత:**

ప్రజాస్వామ్యం అంటే కేవలం ఎన్నికలు, రాజకీయాలు మాత్రమే కాదు. ప్రజల సంక్షేమం, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, అభివృద్ధి, బాధ్యతా యుతమైన పాలన, ఇవన్నీ ప్రజాస్వామ్యానికి అసలైన అర్థాలు, కేవలం స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజాస్వామ్యాన్ని ఉపయోగించకుండా, ప్రజల భవిష్యత్తు కోసం పనిచేసే బాధ్యతాయుతమైన ప్రజా పరిపాలన అవసరం, అవినీతి, అన్యాయం, అసమానత, హింస వంటి సామాజిక రుగ్మతలను రూపుమాపేందుకు ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలి,

**దేశాన్ని మార్చే శక్తి మనలోనే ఉంది:**

దేశాన్ని మార్చే శక్తి కేవలం ప్రభుత్వాల చేతుల్లోనే లేదు. ప్రతి పౌరుడి ఆలోచనలో ఉంది, ప్రతి కుటుంబంలో ఉంది, ప్రతి యువకుడి చేతిలో ఉంది, ప్రతి ఓటు విలువలో ఉంది, మన ఆలోచన మారితే కుటుంబం మారుతుంది, కుటుంబం మారితే సమాజం మారుతుంది. సమాజం మారితే దేశం మారుతుంది, అందుకే ఈ ఆగస్టు 15న మనం కేవలం జాతీయ జెండాను ఎగురవేసి, జాతీయ గీతాన్ని ఆలపించి, వేడుకలు జరుపు కోవడంతోనే ఆగి పోకూడదు, దేశం కోసం మనం ఏం చేస్తున్నాం, సమాజం కోసం మన బాధ్యత ఏమిటి, మన తరువాతి తరానికి ఎలాంటి భారతదేశాన్ని అందించాలి. అనే ప్రశ్నలను మనల్ని మనమే అడగాలి,

**భారతమాత గర్వించే పౌరులుగా జీవిద్దాం:**

భారతమాతను పొగడటమే కాదు భారతమాత గర్వించే పౌరులుగా జీవిద్దాం, మన మట్టి మన గౌరవం, మన సంస్కృతి మన సంపద, మన సైనికుల త్యాగం మన స్ఫూర్తి మన ఐకమత్యం మన మహాబలం, మన భారతదేశమే మన గర్వం,

*పొగడరా పొగడరా నీ తల్లి భూమి భారతిని*
*జై హింద్ జై భారత్*



రచన: తరాల శివచరణ్ నాయుడు
స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక కథనం
విజన్ ఆంధ్ర, హైదరాబాద్

## ప్రతి ఒక్కరూ జాతీయ జెండాను ఇంటిపై ఎగురవేసి దేశభక్తిని చాటాలి...సిర్పూర్ ఎమ్మెల్యే హరీశ్‌బాబు..

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు,14.(విజన్ ఆంధ్ర) స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు బీజేపీ ఆధ్వర్యంలో ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం హర్ ఘర్ తిరంగా ర్యాలీని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌక్ వద్ద ప్రారంభమైన ర్యాలీలో విద్యార్థులు, యువత జాతీయ జెండాలను చేతబూని ఉత్సాహంగా పాల్గొన్నారు. ర్యాలీకి ముందు విద్యార్థులు సామూహికంగా వందే మాతరం ఆలపించారు. ఈ సందర్భంగా సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీశ్‌బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా పట్టణాలు, జిల్లా కేంద్రాల్లో హర్ ఘర్ తిరంగా ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే క్రమంలో ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోనూ తిరంగా ర్యాలీ నిర్వహించినట్లు చెప్పారు. నరేంద్ర మోదీ పాలన దేశానికి శ్రీరామరక్ష అని పేర్కొన్నారు.చివరగా సామూహికంగా జాతీయ గీతం ఆలపించి ముగించారు. ఈ కార్యక్రమంలో హర్ ఘర్



తిరంగా జిల్లా కన్వీనర్ ఖాండ్రే విశాల్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు దోని శ్రీశైలం, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అరిగేల నాగేశ్వర్‌రావు, ఎస్టీ మోర్చా నాయకుడు కోట్నాక్ విజయ్, బీజేపీ సీనియర్ నాయకులు సతీష్‌బాబు, అశోక్, మల్లికార్జున్ యాదవ్,బీజేపీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలి....

**- జిల్లా కలెక్టర్ కె.హరిత**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 14,(విజన్ ఆంధ్ర) : ఈ నెల 17వ తేదీ నుండి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ప్రారంభం కానున్న మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.హరిత ఒక ప్రకటనలో తెలిపారు. మండల స్థాయిలో ప్రజల నుంచి సమస్యలపై ఫిర్యాదులను స్వీకరించి వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి, సంబంధిత శాఖలకు పంపించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఫిర్యాదు సంబంధిత రసీదును అర్జీదారుకు అందించడం జరుగుతుందని, ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

## మట్టి తవ్వకాలకు అనుమతులు తప్పనిసరి

**- అనధికారికంగా మట్టి తవ్వకాలు జరిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

గద్వాల ఆగస్టు 14 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జిల్లాలో గుట్టలు, ఇతర ప్రాంతాల్లో మట్టి తవ్వకాలకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అనుమతులు తప్పనిసరి అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.శుక్రవారం ఐడిఓసిలోని తన ఛాంబర్ నుంచి జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి వీసీ లో మట్టి తవ్వకాలపై ప్రీ ఆక్షన్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గుట్టల నుంచి అనధికారికంగా



మట్టి తవ్వకాలు జరిపే వారిపై తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా ఎక్కడెక్కడ గుట్టలు ఉన్నాయో వాటిని బ్లాక్లుగా విభజించి మైనింగ్, జియో లాజికల్ శాఖల సమన్వయంతో నిబంధనల ప్రకారం మట్టి తవ్వకాలకు వేలంపాట ద్వారా నిర్దేశిత సమయానికి లీజును ఖరారు చేస్తూ అనుమతులు మంజూరు చేయాలన్నారు. మట్టి తవ్వకాలకు అధికారికంగా అనుమతులు ఇవ్వడం ద్వారా ప్రభుత్వానికి మంచి ఆదాయం సమకూరుతుందన్నారు. జనావాసాలు ఉండే ప్రదేశాలకు కనీసం 200 మీటర్ల దూరంలోనే మట్టి తవ్వకాలు జరగాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు, జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, మైనింగ్ ఏడి ఆనంద్, సర్వే ఏడి నూకరాజు, భూగర్భ జల శాఖ డిడి మోహన్, తహసిల్దారులు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

**- స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి పటిష్ట ఏర్పాట్లు చేయాలి**

**- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.**



నిర్మల్ జిల్లా,ఆగస్ట్ 14,(విజన్ ఆంధ్ర); స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. ఎన్టీఆర్ మినీ స్టేడియంలో రేపు జరగబోయే 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ఈ సందర్భంగా వేడుకలకు సంబంధించిన పోలీసు పరేడ్ మైదానం, ముఖ్యులు, ప్రజాప్రతినిధులు కూర్చునే స్థలాలు, సాంస్కృతిక ప్రదర్శనల విభాగాలు, తాగునీటి సరఫరా, విద్యుత్ వ్యవస్థ, భద్రతా ఏర్పాట్లపై అధికారులతో మాట్లాడి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కార్యక్రమం, ఎటువంటి లోటుపాట్లు లేకుండా సజావుగా సాగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కడ్తాల్ సమీపంలోని సాగర్ కన్వెన్షన్ హాల్లో నిర్వహించనున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. కార్డుల పంపిణీకి వచ్చే లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన సదుపాయాలు కల్పించాలని స్పష్టం చేశారు. సంబంధిత అధికారులందరూ సమన్వయంతో పనిచేసి వేడుకలు, పంపిణీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ పరిశీలనలలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, డిఈఓ భోజన్న, అగ్నిమాపక అధికారి శివాజీ, డిఎస్పీ శ్రీనివాస్, పౌర సరఫరాల అధికారి రాజేందర్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్‌లో కూరగాయల వ్యాపారుల నిరసన



కాగజ్‌నగర్, ఆగస్టు 14: (విజన్ ఆంధ్ర). కొమరం భీం జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని సర్ సిల్క్ కాలనీ చిన్న మార్కెట్ ప్రాంతంలో కూరగాయల వ్యాపారులు శుక్రవారం మధ్యాహ్నం రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా వ్యాపారం చేస్తున్న కూరగాయల వ్యాపారులను అధికారులు ఇటీవల మరో ప్రాంతానికి తరలించారు. అయితే కొత్త ప్రదేశంలో వ్యాపారం సరిగా సాగకపోవడంతో తమకు తీవ్ర ఆర్థిక నష్టం జరుగుతోందని వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త ప్రాంతంలో వినియోగదారులు రావడం లేదని, రోజువారీ అమ్మకాలు పూర్తిగా పడిపోయాయని తెలిపారు. తమ జీవనాధారం కూరగాయల విక్రయాలపైనే ఆధారపడి ఉందని, గిరాకీ లేక కుటుంబాలను పోషించడం కష్టంగా మారిందని వాపోయారు. ఈ నేపథ్యంలో తమకు గతంలో కేటాయించిన ప్రాంతంలోనే వ్యాపారం చేసేందుకు అనుమతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. నిరసన కారణంగా కొంతసేపు ఆ ప్రాంతంలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న స్థానిక అధికారులు, పోలీసులు అక్కడికి చేరుకుని వ్యాపారులతో మాట్లాడారు. వారి సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. వ్యాపారులకు ఇబ్బందులు కలగకుండా, ప్రజలకు కూడా ఎలాంటి అసౌకర్యం లేకుండా శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

# వరి సాగుపై పూర్తిగా ఆధారపడొద్దు

**- ప్రత్యామ్నాయ పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలి**

**- వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను బట్టి రైతులు పంటల ఎంపిక చేసుకోవాలి**

**- సెప్టెంబర్‌లోనూ సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం**

**- రైతులకు అవగాహన కల్పించి ప్రత్యామ్నాయ పంటల వైపు ప్రోత్సహించాలి అధికారులను ఆదేశించిన కలెక్టర్**



రంగారెడ్డి జిల్లా బ్యూరో ఆగస్టు 14, ( విజన్ ఆంధ్ర ) : వాతావరణ పరిస్థితులు, రానున్న రోజుల్లో వర్షపాతం అంచనాలు అందుబాటులో ఉన్న నీటి వనరులను పరిగణనలోకి తీసుకుని రైతులు ప్రస్తుత సాగు సీజన్‌లో ముందస్తు ప్రణాళికతో పంటలు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి సూచించారు. ఈ నెల 15వ తేదీ తర్వాత వర్షాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉన్న నేపథ్యంలో అధిక నీటి అవసరం ఉండే వరి పంటపై పూర్తిగా ఆధారపడకుండా, తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలకు రైతులు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు పంటల ఎంపికలో అప్రమత్తంగా వ్యవహరించాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా వర్షపాతం ఆధారంగా సాగు చేసే ప్రాంతాల్లో భవిష్యత్‌లో నీటి లభ్యత ఎలా ఉంటుందనే అంశాన్ని ముందుగానే అంచనా వేసుకుని పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. జలాశయాలు, చెరువులు, కాలువలు, బోర్లు తదితర నీటి వనరుల లభ్యతను పరిశీలించిన అనంతరం మాత్రమే అధిక నీటి అవసరం ఉన్న పంటలను సాగు చేయాలని తెలిపారు.

**ప్రత్యామ్నాయ పంటలకు ప్రాధాన్యత**

వరి పంటకు ప్రత్యామ్నాయంగా కంది, పెసర, మినుము, జొన్న, సజ్జ, మొక్కజొన్న, నువ్వులు తదితర తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను స్థానిక నేల స్వభావం, వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతకు అనుగుణంగా ఎంపిక చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అవసరమైన ప్రాంతాల్లో కూరగాయలు, ఆయిల్‌పామ్ వంటి పంటలను కూడా వ్యవసాయ శాఖ సాంకేతిక సూచనల మేరకు సాగు చేయాలని ఆయన తెలిపారు. ఒకే పంటపై పూర్తిగా ఆధారపడటం వల్ల వాతావరణ పరిస్థితుల్లో అనూహ్య మార్పులు వచ్చినప్పుడు రైతులు నష్టపోయే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. పంటల వైవిధ్యాన్ని ప్రోత్సహించడం ద్వారా వాతావరణ ప్రతికూలతల ప్రభావాన్ని తగ్గించడంతో పాటు, అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు.

**రైతులకు గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలని,**

ప్రతి గ్రామంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, వర్షపాతం అంచనాలు, నీటి లభ్యత, ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కల్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు అందించడంతో పాటు, ఆయా ప్రాంతాలకు అనువైన పంటలను సూచించాలని తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో పర్యటించాలని, రైతుల సందేహాలను నివృత్తి చేయాలని ఆయన సూచించారు. విత్తనాల ఎంపిక, విత్తే సమయం, సాగు విధానం, నీటి వినియోగం, ఎరువుల వినియోగం తదితర అంశాలపై శాస్త్రీయ సూచనలు అందించాలని ఆదేశించారు.

**సెప్టెంబర్‌లోనూ అప్రమత్తంగా ఉండాలి**

సెప్టెంబర్ నెలలో కూడా సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు ఇప్పటి నుంచే పంటల ఎంపికపై తగిన నిర్ణయాలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. భవిష్యత్ నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటి అవసరం ఉండే పంటలను ఎంపిక చేసుకోవడం ద్వారా సాగు మధ్యలో నీటి కొరత ఏర్పడే పరిస్థితిని నివారించవచ్చని తెలిపారు. వర్షపాతం సాధారణ స్థాయిలో లేకపోతే పంటలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉన్నందున రైతులు వాతావరణ హెచ్చరికలను నిరంతరం గమనించాలని కలెక్టర్ కోరారు. వాతావరణ శాఖ, వ్యవసాయ శాఖ జారీ చేసే సూచనలను పాటిస్తూ సాగు నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు.

**ముందస్తు ప్రణాళికతో పంట నష్టాలను తగ్గించుకోవచ్చు**

అనిశ్చిత వర్షపాతం పరిస్థితుల్లో ముందస్తు ప్రణాళికతో వ్యవసాయం చేయడం ద్వారా పంట నష్టాలను గణనీయంగా తగ్గించుకోవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవడం, తక్కువ నీటి అవసరం ఉన్న పంటలను ఎంపిక చేసుకోవడం, పంటల వైవిధ్యానికి ప్రాధాన్యత ఇవ్వడం వంటి చర్యలు రైతులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. రైతులు ఎటువంటి నిర్ణయం తీసుకునే ముందు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి లేదా వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపట్టి పంట నష్టాలను తగ్గించుకోవడంతో పాటు, రైతుల ఆదాయాన్ని స్థిరంగా కొనసాగించేందుకు సమష్టిగా కృషి చేయాలని ఆయన కోరారు. రంగారెడ్డి జిల్లాలోని వ్యవసాయ శాఖ అధికారులు వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తూ, రైతులకు ఎప్పటికప్పుడు అవసరమైన సూచనలు, సాంకేతిక మార్గదర్శకాలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# కల్వకుర్తి పట్టణ సెంటర్‌కు కొత్త అందం

**- 10 లక్షలతో అధునాతన త్రివర్ణ లైటింగ్ ఏర్పాటు**

**- నగరానికి కొత్త అందం వచ్చింది..**



ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, విజన్ ఆంధ్ర, ఆగస్ట్ 14: కల్వకుర్తి పట్టణ ప్రజలకు రాత్రి సమయంలో సురక్షితమైన, సుందరమైన వాతావరణాన్ని అందించేందుకు మున్సిపల్ నిధులతో కల్వకుర్తి పట్టణ ప్రధాన సెంటర్‌లో కొత్త లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ఈ లైట్లను శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ బృంగి రత్నమాల ఆనంద్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తో కలిసి ప్రారంభించారు.. సుమారు 10 లక్షల రూపాయల వ్యయంతో పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న విద్యుత్ స్తంభాలకు ఆధునిక త్రివర్ణ అలంకరణ లైట్లు అమర్చారు. రాత్రి వేళల్లో ఈ లైట్లు వెలగడంతో పట్టణ సెంటర్ సరికొత్త శోభను సంతరించుకుంది. కేసరియా, తెలుపు, ఆకుపచ్చ రంగుల్లో మెరిసిపోతున్న ఈ స్తంభాల లైటింగ్ వాహనదారులకు దారి చూపడంతో పాటు పట్టణానికి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ముఖ్యంగా నేడు జాతీయ దినోత్సవ సందర్భంగా ఈ త్రివర్ణ లైటింగ్ పట్టణానికి మరింత వన్నె తెచ్చిందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ చైర్ పర్సన్, అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, పట్టణంలో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు, రాత్రి సమయంలో దొంగతనాలు, ప్రమాదాలను నివారించేందుకు ఈ లైటింగ్ పనులు చేపట్టారు. భవిష్యత్తులో పట్టణంలోని ఇతర ప్రధాన కూడళ్లలోనూ ఇదే



తరహా లైటింగ్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. కొత్త లైటింగ్‌తో పట్టణం రాత్రిపూట కూడా కళకళలాడుతుండడంతో వ్యాపారస్తులు, స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్,పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...



## హైదర్ నగర్ లోని 145 163 సర్వే నంబర్లను నిషేధిత జాబితాలో నుంచి తొలగించాలి

### హైదర్ నగర్ లోని 145 163 సర్వే నంబర్లను నిషేధిత జాబితాలో నుంచి తొలగించాలి: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు,

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 14 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): 22 ఏ జాబితాలో చేర్చిన హైదరనగర్ గ్రామ సర్వే నంబర్లు 145, 163 లలోని భూముల్లో ఏర్పడిన సాయినగర్, భగత్ సింగ్ నగర్, వసంతనగర్, ఎస్ ఎస్ కాలనీ, సిబిసిఐడీ కాలనీ, ఎన్ ఆర్ ఎస్ ఏ కాలనీ తదితర కాలనీల ప్రజలు తమ ఇళ్ల స్థలాలను నిషేధిత జాబితాలో చేర్చడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయం మరో మారు మేడ్చల్ జిల్లా కలెక్టర్ దృష్టికి కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, తీసుకువెళ్లారు. నిన్న సాయంత్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, లకు బహిరంగ సభ ద్వారా సమస్య తీవ్రతను వివరించారు. ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రులు సానుకూలంగా స్పందించారు. దింతో వెంటనే శుక్రవారం నాడు కలెక్టర్ మను చౌదరి ని కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులతో కలిసి స్థానిక పరిస్థితులను వివరించారు. ప్రధానంగా ప్రభుత్వమే జి వో జారీ చేసి డబ్బులు కట్టించుకున్న ప్లాట్ లను కూడా నిషేధిత జాబితాలో చేర్చారని, సుప్రీమ్ కోర్టు ఉత్తర్వులు, ఫైనల్ డిక్రీ లు ఉన్న స్థలాల్ని కూడా నిషేధిత జాబితాలో చేర్చడం ద్వారా వందలాది కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇట్టి విషయాన్ని కలెక్టర్, ప్రభుత్వ అధినేత దృష్టికి తీసుకువెళ్లి న్యాయం చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ముఖ్యమంత్రి ,దృష్టికి తీసుకువెళ్లి ఇల్లు, కాలనీలు ఉన్న ప్రాంతాలను మినహాయించే విధంగా చర్యలు తీసుకునేందుకు ప్రయత్నిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్య క్రమంలో మాజీ కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు, డివిజన్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, వంతనగర్ ప్రెసిడెంట్ నాగేశ్వరావు ఎం ఆర్ ఎస్ ఎ కాలనీ హనుమంతరావు , వెంకటరెడ్డి , లక్ష్మి నారాయణ, అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.


## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము

### ప్రత్యేక ఉప కలెక్టర్

### కార్యాలయము (భూసేకరణ) యూనిట్ I, నాగర్ కర్నూల్ జిల్లా

**No.G2/40/2026** తేది: 07-07-2026
**Gaz. No.140/2026**

భూసేకరణ, పునరావాస, పునఃస్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్ట పరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

ఫారం. VII

రూడీ ప్రకటన

నాగర్ కర్నూల్ జిల్లా బల్మూర్ మండలంలోని కొండనాగుల గ్రామము వద్ద అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద పెనిమిల్ల కెనాల్ నిర్మాణ నిమిత్తము కొండనాగుల గ్రామా పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్లో ఉదహరించిన ఎ. 10.00 గుంటలు/ సెంట్లు భూమి ప్రజా ప్రయోజనార్థం అనగా అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద పెనిమిల్ల కెనాల్ నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని ప్రత్యేక ఉప కలెక్టరు (భూసేకరణ) యం.జి.ఎల్.ఐ.యస్.పి నాగర్ కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 10.00 గు॥ భూమి అచ్చంపేట్ లిఫ్ట్ ఇరిగేషన్ క్రింద పెనిమిల్ల కెనాల్ నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూడీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము ;: కొండనాగుల మండలము: బల్మూర్ జిల్లా:: నాగర్ కర్నూల్

| క్రమ సంఖ్య | సర్వే నెం. / ఎస్.డి నెం | పట్టా/ ఇనాం etc., | భూవర్గీకరణ మెట్ట /ఆరుతడి / తరి | భూసేకరణ ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ. సెంట్లు / ఎ. గుంటలు | పట్టాదారు పేరు, సుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | సరిహద్దులు ఉ | ద | తూ | ప | చెట్లు [illegible] | [illegible] | నిర్మాణములు [illegible] | [illegible] |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 124 | పట్టా | మెట్ట | 0.08 | మండల మల్లయ్య<br>తండ్రి బుచ్చయ్య (0.08)<br>కె. సుక్కమ్మ భర్త చంద్రయ్య<br>కె. పద్మమ్మ భర్త పుల్లయ్య<br>జి. చంద్రమ్మ భర్త కాశన్న<br>గంధం మహేష్ తండ్రి ఖాసీం<br>గంధం నరేందర్ తండ్రి పర్వతాలు<br>మండల చిన్నమ్మ భర్త కృష్ణయ్య<br>మండల శ్రీను తండ్రి వెంకటయ్య<br>మండల ముసలయ్య<br>తండ్రివెంకటయ్య<br>మండల చిన్న బాలయ్య<br>తండ్రి వెంకటయ్య<br>మండల వెంకయ్య<br>తండ్రి బుర్రయ్య<br>మండల బాలస్వామి<br>తండ్రి బూరయ్య<br>మండల పెద్ద బాలయ్య<br>తండ్రి వెంకటయ్య | 62 | 125 | 157 | 122 | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 157 | పట్టా | మెట్ట | 2.13 | మండల కృష్ణయ్య<br>తండ్రి బూరయ్య (0.17)<br>మండల బాలస్వామి<br>తండ్రి బూరయ్య(0.18)<br>మండల వెంకటయ్య<br>తండ్రి బూరయ్య (0.18)<br>మండల మల్లయ్య<br>తండ్రి బుచ్చయ్య(0.36)<br>మండల శ్రీను<br>తండ్రి వెంకటయ్య (0.04)<br>గాజుల పెంటయ్య తండ్రి లక్ష్మయ్య<br>గాజుల గణేష్ తండ్రి కోటయ్య<br>గాజుల మల్లయ్య తండ్రి ఉసేన్<br>మండల ముసలయ్య<br>తండ్రి వెంకటయ్య<br>మండల చిన్న బాలయ్య<br>తండ్రి వెంకటయ్య<br>మండల వెంకయ్య<br>తండ్రి బుర్రయ్య<br>మండల చిన్నమ్మ భర్త కృష్ణయ్య<br>పెర్మల వెంకటయ్య<br>తండ్రి కాశయ్య<br>మండల పెద్ద బాలయ్య<br>తండ్రి వెంకటయ్య | 61 | 156 | 158 | 124 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 125 | పట్టా | మెట్ట | 1.33 | గంధం లింగయ్య తండ్రి (0.34)<br>లండసాని జగన్<br>తండ్రి అంతయ్య (0.39)<br>లగిశెట్టి రాజమ్మ భర్త వెంకటయ్య<br>పొల్కంపల్లి లక్ష్మమ్మ భర్త శాయిలు<br>యం.డి. ఖాసీం<br>తండ్రి అబ్దుల్ వాహెబ్<br>మహ్మద్ ఖాజాఖలిలోద్దీన్<br>తండ్రి జమిరోద్దీన్<br>సల్వారి మల్లమ్మ<br>భర్త రాంచంద్రయ్య<br>కిన్నెర జానకమ్మ భర్త శంకరయ్య<br>తిరుపతమ్మ భర్త పెద్ద వెంకటయ్య<br>బాలమ్మ భర్త వెంకటయ్య<br>ఇమ్మడి ఎల్లమ్మ భర్త వెంకటయ్య<br>గంధం శ్రీశైలం తండ్రి రాములు<br>గంధం పవన్ జైన్<br>తండ్రి రాములు<br>ఇమ్మడి బాలకాశమ్మ భర్త బక్కయ్య<br>ఇమ్మడి బాలయ్య తండ్రి చెన్నయ్య | 124 | 123 | 156 | 121 | లేవు | లేవు | బోరు | 1 |
| 4 | 156 | పట్టా | మెట్ట | 0.06 | పోల్కంపల్లి లక్ష్మమ్మ<br>భర్త గాజుల సాయిలు (0.06)<br>మహ్మద్ వాహిదుద్దీన్ తండ్రి<br>అబ్దుల్ వాహిద్<br>మహ్మద్ జహీరోద్దీన్ తండ్రి<br>తాహెరొద్దీన్ మహ్మద్<br>ఖాజాఖలిలోద్దీన్ తండ్రి జమిరోద్దీన్<br>కస్తూరి సందీప్ తండ్రి పాండు<br>కస్తూరి సిద్దార్థ్ కుమార్ తండ్రి<br>చంద్రశేఖర్<br>కె. కళావాలి భర్త వేణుగోపాల్<br>కస్తూరి శరత్ కుమార్ తండ్రి<br>శ్రీనివాసులు మందాల వెంకటయ్య<br>తండ్రి నారాయణ<br>ఇమ్మడి బాలకాశయ్య తండ్రి<br>బక్కయ్య<br>ఇమ్మడి బాలయ్య తండ్రి చెన్నయ్య<br>లండసాని జగన్ తండ్రి అంతయ్య | 157 | 155 | 160 | 125 | లేవు | లేవు | లేవు | లేవు |
| 5 | 126 | పట్టా | మెట్ట | 3.02 | శ్రీపతిరావు<br>తండ్రి లక్ష్మణరావు (3.02)<br>దేవినేని జితేందర్ రావు<br>తండ్రి శ్రీపతిరావు<br>యం. విమల భర్త రవీందర్ రెడ్డి<br>పి. మంజుల<br>భర్త చిన్న సాయి రెడ్డి | 125 | 127 | 154 | 121 | లేవు | లేవు | లేవు | లేవు |
| 6 | 127 | పట్టా | మెట్ట | 2.16 | చెర్క సావిత్రి<br>భర్త బాల్ రాజు (1.08)<br>బెస్త లింగం<br>తండ్రి భుజంగం (1.08)<br>చింత భాస్కర్ రెడ్డి<br>తండ్రి లింగారెడ్డి<br>యం. విమల భర్త రవీందర్ రెడ్డి | 126 | 135 | 154 | 128 | టేకు | 20 | పైప్ లైన్ | 1 |
| 7 | 154 | పట్టా | మెట్ట | 0.02 | బెస్త లింగం<br>తండ్రి భుజంగం (0.02)<br>అంబటి లింగయ్య తండ్రి లక్ష్మయ్య<br>దేవినేని జయ భర్త శ్రీపతిరావు<br>చింత రత్నమ్మ భర్త భాస్కర్ రెడ్డి | 155 | 135 | 140 | 127 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | మొత్తం | 10.00 | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013 లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంభందించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ ఆక్షేపణలు లేనందున ఇట్టి రూడి ప్రకటన చేయడమైనది. భూసేకరణ తల పెట్టిన భూలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూ లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/- స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూ. సే), యూనిట్ - I, యం.జి.ఎల్. ఐ.యస్.పి., నాగర్ కర్నూల్
సం/- అదనపు కలెక్టర్ నాగర్ కర్నూల్
సం/- జిల్లా కలెక్టర్, నాగర్ కర్నూల్

DIPR RO NO.667-LA/PP/ADVT/PUB/2026-27 తేది 14/08/2026



## తెలంగాణప్రభుత్వము

### రెవెన్యూ (భూ సేకరణ) శాఖ

### కలెక్టర్ గారి కార్యాలయం వనపర్తి

గెజిట్ నెం. 80/2026 వనపర్తి గురువారం తేది: 06.08.2026.
ఫైల్ నెం. G/1056/2025,

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనాలో పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టము 2013 (కేంద్ర చటం 30/2013) యొక్క సేక్షన్ 11) 1( మరియు రాష్ట్ర రూల్ 25(1) నుసరించి

ఫారం - VI

**ప్రాథమిక ప్రకటన**

తెలంగాణ ప్రభుత్వం /శ్రీయుత జిల్లా కలెక్టర్, వనపర్తి గారు ప్రజా ప్రయోజనార్థ అవసర నిమిత్తం వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండలములోని నాగరాల రెవెన్యూ గ్రామ పరిదిలో "RBLISP-RBLI-Package No. 17" రంగసముద్రం బాలేన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణం కొరకు ఈ క్రింది షెడ్యుల్ లో ఉదాహరించిన భూమి 4804 చ.మీ గల గ్రామకంఠంలోని ఖాళి స్థలం పట్టా / ప్రభుత్వ భూములు సేకరించుటకు ప్రతిపాదించనైనది. భూసేకరణ కొరకు భూ సేకరణపునరావాస, పునస్థాపనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైనపరిహారాన్ని పొందే హక్కు చట్టం -2013లోని చాప్టర్-(11) లోని సామజిక ప్రభావ అధ్యయన నివేదిక మరియు చాప్టర్-(III) లోని ఆహార భద్రత మరియు పరిరక్షణకు సంబంధించిన మినహాయింపు ఇస్తూ, తెలంగాణ సవరణ చట్టం-2016 అనుసరించి, సెక్షన్-10A ప్రకారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్యులు జి.ఓ.యం.యస్.నం.51 (Irrigation & CAD (LA.R&R/A2), Dept., తేది: 25.07.2017 జారి చేసినది, కేంద్ర భూసేకరణ చట్టం, 2013 (చట్టము నెం. 30/2013) యొక్క సెక్షన్ 11(1) ప్రకారంప్రకటన జారీ చేయనైనది.

పై ప్రాజెక్ట్ కు సంబందించిన భూ సేకరణ పనులను చేపట్టుటకు చట్టంలోని నిబందనలననుసరించి జిల్లా కలెక్టర్, వనపర్తి గారు జారి చేసిన ఉత్తర్యుల నంబర్ G/225/2026 తేది: 30.03.2026 ప్రకారం ప్రాజెక్ట్ పాలనధికారిగా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) గారిని నియమించినారు.

పై ప్రాజెక్ట్ కు సంబందించిన భూ సేకరణ పనులను చేపట్టుటకు చట్టంలోని నిబందనలననుసరించి జిల్లా కలెక్టర్, వనపర్తి గారు జారి చేసిన ఉత్తర్యుల నంబర్ G/225/2026 తేది: 30.03.2026 ప్రకారం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), ఆర్.యల్.ఐ.యస్.పి-II,పెబ్బేర్ గారిని భూ సేకరణ అధికారిగా నియమించినారు.

కావున పైన పేర్కొన్న ప్రాజెక్టు కోసం వనపర్తి జిల్లా మరియు శ్రీరంగాపూర్ మండలములోని నాగరాల రెవెన్యూ గ్రామ పరిమితిలో గల ప్రామాణిక కొలత కంటే ఎక్కువ లేదా తక్కువ 4804 గల గ్రామకంఠంలోని ఖాళి స్థలం కొలిచే డివిజన్ భూమి, భూ సేకరణ ద్వార సేకరణ చేసే భూముల వివరములు క్రింది విధంగా గలవు.

షెడ్యూల్

గ్రామము : నాగరాల మండలం : శ్రీరంగాపూర్ జిల్లా : వనపర్తి

| [illegible] | [illegible] | [illegible] | [illegible] | భూ సేకరణ ప్రతిపాదిత భూవిస్తీర్ణ చ.మీ | పట్టాదారు/అనుభవదారుపేరు మరియు తండ్రి/భర్తపేరు శ్రీ/శ్రీమతి/కుమారి | సరిహద్దులు ఉ | ద | తూ | ప |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | OS | మెట్ట | పట్టా | 1201 | కే.నందిని భర్త కే.ధర్మేందర్ | ఖాళి స్థలం | ఖాళి స్థలం | ఖాళి స్థలం | ఖాళి స్థలం |
| 2 | OS | మెట్ట | పట్టా | 1201 | కే.ధర్మేందర్ తండ్రి కె.నారాయణ | ఖాళి స్థలం | ఖాళి స్థలం | ఖాళి స్థలం | ఖాళి స్థలం |
| 3 | OS | మెట్ట | పట్టా | 1201 | కే.హేమశ్రీ తండ్రి కే.ధర్మేందర్ | ఖాళి స్థలం | ఖాళి స్థలం | ఖాళి స్థలం | ఖాళి స్థలం |
| 4 | OS | మెట్ట | పట్టా | 1201 | ధరుణ్ తేజ్ తండ్రి కే. ధర్మేందర్ | ఖాళి స్థలం | ఖాళి స్థలం | ఖాళి స్థలం | ఖాళి స్థలం |
| | మొత్తం విస్తీర్ణం చ.మీ | | | 4804 | | | | | |

భూసేకరణ, పునరావాసం మరియు పునస్థాపనలో పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు తెలంగాణ సవరణ -2016 (చట్టం. 21/2017) మరియు భూ సేకరణ చట్టం-2013 (నెం. 30/2013)లోని సెక్షన్ (నిబంధన) 11(1) ప్రకారం సంబందిత భూ యజమానులకు/ఆసక్తి గల వ్యక్తులందరికి తెలియచేయుట నిమిత్తం ఇట్టి ప్రకటన (నోటిఫికేషన్) జారీ చేయనైనది.

సదరు చట్టం యొక్క సెక్షన్ 11 (4) ప్రకారం శ్రీయుత జిల్లా కలెక్టర్, వనపర్తి గారి అనుమతి లేకుండా ఇట్టి ప్రాథమిక నోటిఫికేషన్ జారి చేసిన తేదీ నుండి ఆ నోటిఫికేషన్ లో ప్రకటించిన ఉదాహరించిన భూములకు సంబందించిన ఎవరు ఎటువంటి లావాదేవీలు తాకట్టు, అమ్మకం / కొనుగోలు మొదలగు చర్యలు చేపట్టరాదు అని తెలియచేయనైనది.

సదరు చట్టంలోని సెక్షన్-12లో గల అధికారాలను అనుసరించి తెలంగాణ ప్రభుత్వం / శ్రీయుత జిల్లా కలెక్టర్గారు భూ సేకరణ అధికారి & స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సి), ఆర్.యల్.ఐ.యస్.పి-II, పెబ్బేర్ Hq IDOC, వనపర్తి మరియు అతని సిబ్బందికి సదరు భూమిపైకి ప్రవేశించడానికి, సర్వే మరియు ఇతర పనులు చేపట్టుటకు, భూమిని తీసుకోవటానికి, త్రవ్వటానికి అధికారం ఇవ్వడానికి, ఇతర పనులు అమలు చెయ్యడానికి అనుమతించనైనది.

భూమి యొక్క ప్లాన్ మరియు వివరములు శ్రీయుత జిల్లా కలెక్టర్, వనపర్తి / భూ సేకరణ అధికారి & స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సి), ఆర్.యల్.ఐ.యస్.పి-II, పెబ్బేర్ Hq IDOC, వనపర్తి గారి కార్యాలయములలో ఉంచనైనది. సంబంధిత వ్యక్తులు ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో పరిశీలించుకోవచ్చును.

భూసేకరణ చట్టంలోని సెక్షన్-15(1) ప్రకారం, ఇట్టి నోటిఫికేషన్ జారీ చేసిన తరువాత పైన చూపించిన భూములలో ఎలాంటి సంబంధమున్న వ్యక్తులైన భూ సేకరణ పై అభ్యంతరాలున్నచో, అట్టి వ్యక్తులు ఇట్టి నోటిఫికేషన్ ప్రచురించిన తేదీ నుండి 60 (అరవై) రోజులు లోపు శ్రీయుత జిల్లా కలెక్టర్, వనపర్తి/ భూసేకరణ అధికారి & ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే), ఆర్.ఎల్.ఐ.యస్.పి. యూనిట్-2, పెబ్బేరు, Hq IDOC, వనపర్తి గారికి లిఖిత పూర్వకంగా తెలియపరచగలరు.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్, భూసేకరణ ఆర్.ఎల్.ఐ. ఎస్.పి., యూనిట్ - 2 పెబ్బేర్
సం/- అదనపు కలెక్టర్ వనపర్తి
సం/- జిల్లా కలెక్టర్, వనపర్తి

DIPR RO NO.700-LA/PP/ADVT/PUB/2026-27 తేది 14/08/2026

విజన్ ఆంధ్ర



## పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించి సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి

**- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్**



కొత్తకోట ఆగస్టు 14 (విజన్ ఆంధ్ర) : కొత్తకోట: మున్సిపాలిటీ లో శుక్రవారం డ్రై డే కార్యక్రమాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఖీమ్యా నాయక్ శుక్రవారం కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతంలో నిర్వహించిన డ్రై డే కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పాల్గొన్నారు. వర్షాకాలం నేపథ్యంలో పారిశుద్ధ్య నిర్వహణ, దోమల నివారణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి, ఎప్పటికప్పుడు నీటిని తొలగించాలని సూచించారు. దోమల వృద్ధికి అవకాశం లేకుండా ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం కొత్తకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన అదనపు కలెక్టర్, అక్కడ అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది అందుబాటు, వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధులను ఎదుర్కొనేందుకు చేపట్టిన ముందస్తు ఏర్పాట్లపై వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సకాలంలో నాణ్యమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థుల యూనిఫాం కుట్టింపు, పంపిణీ పురోగతిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. యూనిఫాం పంపిణీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణ, పరిసరాల పరిశుభ్రతను పరిశీలించి, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించి శుభ్రం చేయాలని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సైదయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ పి అరుణ శ్రీనివాసులు , కౌన్సిలర్లు, అఖిల సుభాష్ ఎన్ జే బోయెజ్ సుధారాణి సంజీవుడు నబీ మాస్టర్ వైద్యాధికారి, ఆశా కార్యకర్తలు, పంచాయి

## కొల్లాపూర్ పాలిటెక్నిక్ కళాశాలకు 70 పోస్టుల మంజూరు

**- మంత్రి జూపల్లి కృష్ణారావు**

కొల్లాపూర్, ఆగస్టు 14:(విజన్ ఆంధ్ర) : నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ లోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు దిశగా మరో కీలక అడుగు పడింది. ఈ కళాశాల సజావుగా సాగేందుకు వీలుగా వివిధ విభాగాలకు సంబంధించి మొత్తం 70 నూతన పోస్టులు మంజూరైనట్లు పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. కొల్లాపూర్ ప్రాంత విద్యార్థులకు అత్యుత్తమ సాంకేతిక విద్యను చేరువ చేయడమే లక్ష్యంగా ఈ పాలిటెక్నిక్ కళాశాలను ప్రభుత్వం ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. నూతనంగా మంజూరైన 70 పోస్టులలో బోధన (టీచింగ్), బోధనేతర (నాన్-టీచింగ్) సిబ్బంది పోస్టులు ఉన్నాయని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. తద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడమే కాకుండా, కళాశాల నిర్వహణ మరింత సజావుగా సాగుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. త్వరలోనే అన్ని ప్రక్రియలు పూర్తి చేసి కళాశాలను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. కొల్లాపూర్ లో పాలిటెక్నిక్ కళాశాలకు పోస్టులు మంజూరు కావడం పట్ల స్థానిక విద్యార్థులు, యువత, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ ప్రాంత విద్యాభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతున్న మంత్రి జూపల్లి కృష్ణారావుకు వారు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు:ఱతీ అధికారులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


### తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము

ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము (భూసేకరణ)
యూనిట్ I, నాగర్ కర్నూల్ జిల్లా

**No.G2/423/2026** తేది: 06-07-2026
**Gaz. No.132/2026**

భూసేకరణ, పునరావాస, పునఃస్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార హక్కు చట్టము 2013 (చట్టం 30/2013) సెక్షన్ 19(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునఃస్తాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహార నియమావళి 2014 రూల్ 25 ప్రకారము

ఫారం-VII

రూఢి ప్రకటన

నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలములోని వెంకటాపూర్ గ్రామ పరిధి నందు ఈ క్రింది షెడ్యూల్లో ఉదహరించిన ఎ. 1.18 గుంటలు భూమి మహాత్మాగాంధీ ఎత్తిపోతల పథకం క్రింద ప్రజా ప్రయోజనార్థం అనగా డిస్ట్రిబ్యూటరీ కెనాల్ -61 (Minor-3/ Sub Minor-1) నిమిత్తం సేకరించవలిసిన అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ నాగర్కర్నూల్ గారు భావిస్తున్నారు. కాబట్టి ఎ॥లు 1.18 గు॥ భూమి డిస్ట్రిబ్యూటరి కెనాల్ -61 (Minor-3/Sub Minor-1) నిమిత్తం భూసేకరణ ద్వారా సేకరించుటకు గాను రూఢీ ప్రకటన చేయడమైనది. సేకరించడానికి నిర్ధారించిన భూముల వివరాలు సంక్షిప్తంగా క్రింది ప్రకారం గలవు.

షెడ్యూల్

గ్రామము: వెంకటాపూర్ మండలం: కల్వకుర్తి జిల్లా: నాగర్ కర్నూల్

| క్రమ సంఖ్య | సర్వే నెం. / ఎస్.డి. నెం. | పట్టా ఇనాం etc., | భూవర్గీకరణ మెట్ట/ ఆరుతడి/ తరి | భూసేకరణకు ప్రతిపాదించిన విస్తీర్ణము ఎ. గుంట | పట్టాదారు పేరు, అనుభవదారు పేరు మరియు ఏవైన హక్కులు గల యితర వ్యక్తులు | హద్దులు సర్వే.నం ఉ | ద | తూ | ప | చెట్లు [illegible] | [illegible] | కట్టడములు [illegible] | [illegible] |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1 | 133 | పట్టా | మెట్టా | 0.17 | పోతుగంటి సుగుణమ్మ భర్త రాజు (0.09)<br>పోతుగంటి సతీష్ తండ్రి శ్రీరాములు (0.08)<br>పోతుగంటి నారాయణ తండ్రి రాములు<br>పోతుగంటి హన్మంతు తండ్రి భీమయ్య<br>పోతుగంటి కృష్ణయ్య తండ్రి భీమయ్య<br>పోతుగంటి వీరాస్వామి తండ్రి కర్రె బాలయ్య<br>పోతుగంటి వెంకటయ్య తండ్రి కర్రె బాలయ్య<br>పోతుగంటి మల్లేష్ తండ్రి ఎర్రయ్య<br>పోతుగంటి హనుమదాసు తండ్రి రాములు | 136 | 122 | 134 | VB | లేవు | లేవు | లేవు | లేవు |
| 2 | 134 | పట్టా | మెట్టా | 0.04 | బాజుల నవీన్ రెడ్డి<br>తండ్రి రాంచంద్రారెడ్డి (0.04)<br>బాజుల యశ్వంత్ రెడ్డి తండ్రిరాంచంద్రారెడ్డి<br>బాజుల పద్మమ్మ భర్త లింగారెడ్డి<br>బాజుల పుష్పమ్మ భర్త రాంచంద్రారెడ్డి<br>బాజుల నిర్మలమ్మ భర్త క్రిష్టారెడ్డి<br>శిర్గె అంజమ్మ భర్త హన్మంతు<br>గోలి సరిత భర్త ప్రభాకర్ రెడ్డి<br>నల్లబోతుల మల్లమ్మ భర్త రాములు | 135 | 131 | -- | 133 | లేవు | లేవు | లేవు | లేవు |
| 3 | 131 | పట్టా | మెట్టా | 0.21 | బాజుల నిర్మలమ్మ భర్త క్రిష్టారెడ్డి (0.07)<br>బాజుల పుష్పమ్మ భర్త రాంచంద్రారెడ్డి(0.07)<br>బాజుల పద్మమ్మ భర్త లింగారెడ్డి (0.07)<br>బాజుల యశ్వంత్ రెడ్డి తండ్రి రాంచంద్రారెడ్డి<br>బాజుల నవీన్ రెడ్డి తండ్రి రాంచంద్రారెడ్డి<br>బాజుల విజయశ్రీ భర్త మల్లారెడ్డి<br>దయ్యాల తీర్పతమ్మ భర్త తీర్పతయ్య<br>హౌస్ సైట్స్ | 134 | 131 | -- | 133 | లేవు | లేవు | లేవు | లేవు |
| 4 | 132 | పట్టా | మెట్టా | 0.16 | వంటేరు సరస్వతి భర్త లక్ష్మారెడ్డి (0.16)<br>వంటేరు లత భర్త మాదవరెడ్డి | 131 | -- | 131 | 122 | లేవు | లేవు | లేవు | లేవు |
| | | | మొత్తం | ఎ.1.18 గుం | | | | | | | | | |

భూసేకరణ చట్టం 30/2013 లోని సెక్షన్ 15 అనుసరించి పైన కనబరిచిన భూములకు సంభందించినటువంటి రైతుల నుండి ఎటువంటి అభ్యంతరములు/ఆక్షేపణలు లేనందున ఇట్టి రూఢి ప్రకటన చేయడమైనది.

భూసేకరణ తల పెట్టిన భూమిలో బొగ్గు, ఇనుము, స్టీల్ మరియు ఇతర ఖనిజములు ఇట్టి భూములలో లేదా కొంత భాగములో లభ్యమైనచో, ఆ ఖనిజాలు ప్రాజెక్టు నిర్మాణమునకు ఉపయోగమున్న పక్షములో, వాటిని స్వీకరించబడును. లేనిచో స్వీకరించబడవు.

పైన చూపిన భూమిని భూసేకరణ చేయు భూముల యొక్క ప్లాన్ ఏదైనా పని దినములలో మరియు కార్యాలయ పని వేళలలో భూసేకరణ అధికారి మరియు ప్రత్యేక ఉప కలెక్టర్ కార్యాలయము, నాగర్ కర్నూల్ నందు పరిశీలించుకొను నిమిత్తం అందుబాటులో ఉండును.

సామాజిక ఆర్థిక సర్వే నివేదిక ప్రకారము పైన చూపిన భూసేకరణ పిమ్మట ఏ ఒక్కరునూ వారి జీవనోపాధి కోల్పోవడం గానీ, భూమి లేని వారిగా గాని జరగడము లేనందున ఇట్టి భూసేకరణ ప్రక్రియనందు పునరుపాధి మరియు పునరావాస కల్పన ప్రతిపాదనలు ఏమియును లేవు.

సం/-
స్పెషల్ డిప్యూటి కలెక్టర్ (భూ. సే),
యూనిట్ - I, యం.జి.ఎల్.
ఐ.యస్.పి., నాగర్ కర్నూల్

సం/-
అదనపు కలెక్టర్
నాగర్ కర్నూల్

సం/-
జిల్లా కలెక్టర్,
నాగర్ కర్నూల్

DIPR RO NO.694-LA/PP/ADVT/PUB/2026-27 తేది 14/08/2026


## "ప్రజల గుండెల్లో జీవించే నాయకుడు - నిజాయితీకి మరో పేరు

# యడ్మ కిష్టారెడ్డి"

**- "కరెంట్ కిష్టన్న" నుండి "కల్వకుర్తి నిర్మాత" వరకు... ఒక అసామాన్యుని ప్రస్థానం...**

**- వార్డు మెంబర్ గా మొదలై ఎన్టీఆర్, వైఎస్సార్, కెసిఆర్ లతో చరిత్ర సృష్టించిన మహా నాయకుడు**



ఎడ్మ కిష్టారెడ్డి, మాజీ ఎమ్మెల్యే.. ఫైల్ ఫోటో....

**ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో, విజన్ ఆంధ్ర, ఆగస్ట్ 14:** స్వాతంత్ర్యానికి ముందు పుట్టి, చివరి శ్వాస వరకు పేదల కోసం బ్రతికిన మహోన్నత వ్యక్తిత్వం. కుల, మత, పార్టీలకు అతీతంగా ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసిన నాయకుడు.



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో.. ఫైల్ ఫోటో...

**- యడ్మ కిష్టారెడ్డి - నిజాయితీకి నిదర్శనం, సేవకు మరో పేరు.**

18-08-2020 సం"లో ఎడ్మ కిష్టారెడ్డి మరణించారు. ఆగస్ట్ 18న ఆయన వర్ధంతి సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గమంతా ఆయన జ్ఞాపకాలను నెమరువేసుకుంటోంది.

**- బాల్యమే నాయకత్వానికి పాఠశాల**

చిన్నతనం నుండే నాయకత్వ లక్షణాలు ఉన్న కిష్టారెడ్డి విద్యార్థి నాయకుడిగా విద్యార్థుల సమస్యలపై పోరాడారు. క్రీడల్లోనూ రాణించారు. స్వాతంత్ర్య సమరయోధులు, మహనీయుల జీవిత చరిత్రలు చదివి "నా జీవితం పేదలకు అంకితం" అని శపథం చేశారు. 21 ఏళ్లకే వార్డు మెంబర్ గా గెలిచి సర్పంచ్ గా రాజకీయ ప్రవేశం చేశారు. ఆ తర్వాత కల్వకుర్తి పట్టణ సర్పంచ్, ఎంపీపీ గా ప్రజలకు సేవ చేశారు. రామ్ మనోహర్ లోహియా స్ఫూర్తితో జనతాదళ్ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి, గురువు సత్యనారాయణ రెడ్డి మార్గదర్శకత్వంలో అంచెలంచెలుగా ఎదిగారు.

**- కల్వకుర్తి రూపురేఖలు మార్చిన శిల్పి**

సర్పంచ్ గా ఉన్నప్పుడే కల్వకుర్తికి బస్ స్టాండ్, బస్ డిపో, ప్రభుత్వ దవాఖాన లాంటి ప్రాథమిక సౌకర్యాలు తీసుకొచ్చారు. ఎంపీపీ గా మండలంలోని ప్రతి గ్రామం సమస్య పరిష్కారానికి కృషి చేశారు. ఎమర్జెన్సీ సమయంలో ప్రజా హక్కుల కోసం పోరాడి లిజైలు జీవితంలి గడిపారు. అక్కడే దేశంలోని గొప్ప నాయకులతో సంబంధాలు ఏర్పరచుకున్నారు.

**- ఎన్టీఆర్ కు వెన్నుదన్ను - గంట గుర్తుపై చరిత్ర**

మహానాయకుడు ఎన్టీఆర్ పిలుపుతో టీడీపీ లో చేరారు. 1994లో టీడీపీ టికెట్ రాకపోయినా వెనుదిరగలేదు. గంట గుర్తుపై ఇండిపెండెంట్ గా పోటీ చేసి భారీ మెజారిటీతో గెలిచారు. ఇది ఉమ్మడి పాలమూరు జిల్లా చరిత్రలోనే తొలిసారి. చంద్రబాబు ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచిన క్లిష్ట సమయంలో ఎన్టీఆర్ కు అండగా నిలిచిన కొద్దిమందిలో యడ్మ ఒకరు. ఎన్టీఆర్ మరణించినప్పుడు కుటుంబ సభ్యులు లేని కారణంగా లితనే పెద్ద కొడుకులా నెల మాసికంలి చేసిన మానవతా మూర్తి.

**- "కరెంట్ కిష్టన్న" - రైతుల దేవుడు**

1999లో కాంగ్రెస్ నుండి పోటీ చేసి స్వల్ప ఓట్లతో ఓడినా పట్టు విడవలేదు. రైతులకు నాణ్యమైన వ్యవసాయ విద్యుత్ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేశారు. అప్పటి ప్రతిపక్ష నేత వైస్సార్ రాజశేఖరెడ్డి హామీతో దీక్ష విరమించారు. 2004లో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత వైస్సార్ కు అత్యంత సన్నిహితుడిగా మారారు. నియోజకవర్గంలో 24 విద్యుత్ సబ్ స్టేషన్లు ఏర్పాటు చేసి "కరెంట్ కిష్టన్న" గా పేరు తెచ్చుకున్నారు. అదే సమయంలో కల్వకుర్తి ఎత్తిపోతల పథకం కోసం పోరాడారు.ఆయన వల్ల నియోజకవర్గం లో ఎంతోమంది కార్యకర్తలను ప్రజా ప్రతినిధులుగా తీర్చి దిద్దారు. వారి నీతి నిజాయితీ వల్లే నేటికీ కిష్టారెడ్డి వర్గం అధికారులతో సంబంధాలు పెట్టుకుంటున్నారు..



మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు ఎన్టీఆర్ తో..... ఫైల్ ఫోటో..

**- తన భూమిని కూడా ప్రజలకు ఇచ్చిన దాత**

ఆయన గొప్పతనానికి నిదర్శనాలు కోకొల్లలు. కల్వకుర్తి ఎస్టీ బాలికల పాఠశాల కోసం తన స్వంత వ్యవసాయ భూమిని ఇచ్చారు. ఆమన్గల్ ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాల కోసం స్వయంగా చందాలు చేసి భూమి కొని, గవర్నర్ పేరిట రిజిస్టర్ చేశారు. ఇందిరమ్మ ఇళ్లు, సీఎం రిలీఫ్ ఫండ్, గ్రామీణ రోడ్లు- ప్రతి పథకాన్ని ఇంటింటికి చేర్చారు. 2009లో కుటిల రాజకీయాల వల్ల స్వల్ప ఓట్లతో ఓడిపోయారు. గెలిచి ఉంటే వైయస్సార్ మంత్రి వర్గంలో విద్యుత్ శాఖ మంత్రిగా ఉండేవారు.



మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ తో.... ఫైల్ ఫోటో...

**- పార్టీలకు అతీతంగా ప్రజా సేవ..**

మరణం తర్వాత వైయస్ జగన్ కు జరిగిన అన్యాయాన్ని చూసి వైస్సార్సీపీ లో చేరారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా 14 అసెంబ్లీ, 2 పార్లమెంట్ స్థానాల్లో పార్టీని బలోపేతం చేశారు. 2014లో వ్యతిరేక పవనాలు ఉన్నా మంచి ఓట్లు తెచ్చుకున్నారు. 2018లో కెసిఆర్ పిలుపు మేరకు తెరాస లో చేరి జైపాల్ యాదవ్ ఎమ్మెల్యే గెలుపులో, పోతుగంటి రాములు ఎంపీ గెలుపులో, స్థానిక సంస్థల ఎన్నికల్లో కీలకంగా పనిచేశారు.

**కాన్సర్ తో 14 నెలలు పోరాడి 2020 సెప్టెంబర్ లో కన్నుమూశారు.**

**- ఆయన ప్రత్యేకత - మర్చిపోలేని జ్ఞాపకాలు**

యడ్మ కిష్టారెడ్డి కేవలం రాజకీయ నాయకుడు మాత్రమే కాదు. పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా నిలబడిన నాయకుడు. అందుకే తన కుమారుల పేర్ల చివర కూడా "రెడ్డి" అనే పదాన్ని పెట్టలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనూ, తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా ఎన్టీఆర్, వైయస్సార్, వైయస్ జగన్, కెసిఆర్ లాంటి నలుగురు ముఖ్యమంత్రులతో సత్సంబంధాలు కలిగి ఉన్న అరుదైన నాయకుడు ఆయన. వైయస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అభివృద్ధి పనుల కోసం ఏకంగా 23 మంది మంత్రులను కల్వకుర్తికి తీసుకొచ్చిన ఘనత కూడా ఆయనకే దక్కుతుంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత నూతన రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేస్తున్న సమయంలో అన్ని పార్టీలను ఒకే తాటిపైకి తీసుకొచ్చి, మహబూబ్ నగర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం ముందు 24 గంటల మౌన దీక్ష చేసి కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ సాధించారు. ఉమ్మడి రాష్ట్రంలో గాని ప్రత్యేక తెలంగాణలో గాని ఏ నియోజకవర్గంలోనూ లేని విధంగా బస్టాండ్ తో మొదలుకొని ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాల, కోర్టు, పోలీస్ స్టేషన్ వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాలు వరుస క్రమంలో ఉండేలా రూపకల్పన చేసిన ఘనత కూడా ఆయనకే సొంతం. ఆపదలో ఉన్నవారికి చేయూతనిచ్చి పంపే మంచి మనసు, నమ్ముకున్న కార్యకర్తలను అగ్రస్థానంలో నిలిపే గుణం, సొంత భూమిలో



మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి తో.... ఫైల్ ఫోటో...

వ్యవసాయం చేసుకుంటూనే ప్రజా సేవ చేయడం ఆయన జీవిత విధానం.

**- ప్రజల మాట - "మాకు దిక్కు లేకుండా పోయింది"**

**- అభిమానుల డిమాండ్:**

ఇంత సేవ చేసిన యడ్మ పేరును కల్వకుర్తి ఎత్తిపోతల ఱ82 కాలవకు, ఆమన్గల్ జూనియర్ & డిగ్రీ కాలేజికి, కల్వకుర్తి ఎస్టీ రెసిడెన్షియల్ పాఠశాలకు పెట్టాలి. కల్వకుర్తి సెంటర్ లో ఆయన విగ్రహం ఏర్పాటు చేయాలి.



మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తో... ఫైల్ ఫోటో..

**- ముగింపు**

"నేను రాజకీయాల్లోకి డబ్బు కోసం, పదవుల కోసం రాలేదు. పేదవాడి కన్నీరు తుడవడానికి వచ్చా" - ఇదే యడ్మ కిష్టారెడ్డి జీవిత సూత్రం. ఆపదలో ఉన్నవారికి చేయూత, నమ్ముకున్న కార్యకర్తలను అగ్రస్థానంలో నిలిపే గుణం, సొంత భూమిలో వ్యవసాయం చేసుకుంటూనే ప్రజా సేవ - ఇదే ఆయన వారసత్వం. యడ్మ కిష్టారెడ్డి శరీరంతో లేకపోయినా, కల్వకుర్తి ప్రతి రోడ్డులో, ప్రతి సబ్ స్టేషన్ లో, ప్రతి పేదవాడి గుండెల్లో ఆయన ఇంకా బ్రతికే ఉన్నారు....



నియోజవర్గ ప్రజలతో ఎడ్మ ముచ్చట్లు... ఫైల్ ఫోటో...

## విద్యకు దూరమైన వారికి ఓపెన్ స్కూల్ మంచి అవకాశం

**- ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలు సద్వినియోగం చేసుకోవాలి**

**- జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**




కరీంనగర్, ఆగస్టు 14 విజన్ ఆంధ్ర : విద్యకు దూరమైన విద్యార్థినీ, విద్యార్థులు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ అడ్మిషన్ డ్రైవ్‌లో భాగంగా శుక్రవారం రాత్రి కలెక్టర్ తన చాంబర్‌లో పోస్టర్, బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వివిధ కారణాలతో పాఠశాల విద్యకు దూరమైన విద్యార్థులు ఓపెన్ స్కూల్ విధానం ద్వారా తిరిగి విద్యను కొనసాగించే అవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో ప్రవేశాలు పొందేందుకు దరఖాస్తు చేసుకుని తమ విద్యాభ్యాసాన్ని కొనసాగించాలని సూచించారు. విద్యను మధ్యలో నిలిపివేసిన వారు తిరిగి చదువుకోవడానికి తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ మంచి వేదికగా నిలుస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఓపెన్ స్కూల్ ద్వారా విద్యను కొనసాగించి ఉన్నత విద్యకు పునాది వేసుకోవాలని, నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. విద్యాభ్యాసానికి వయస్సు, పరిస్థితులు అడ్డంకులు కాకూడదని, అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని ప్రతి ఒక్కరూ తమ విద్యా లక్ష్యాలను చేరుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలపై గ్రామీణ ప్రాంతాల్లో మరింత విస్తృతంగా అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైనీ, ఉమ్మడి జిల్లా టీఓఎస్ఎస్ కోఆర్డినేటర్ రామడుగు రవీందర్, డీసీఈబీ సెక్రటరీ భగవంతయ్య, కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేశభక్తి నినాదాలతో మార్మోగిన కూకట్‌పల్లి

**- కేపీహెచ్‌బీ డివిజన్ లో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ**




మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 14 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ డివిజన్‌లో 'హర్ ఘర్ తిరంగా' నినాదంతో ఘనంగా ర్యాలీ నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు బీజేపీ సీనియర్ నాయకులు ప్రీతంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది విద్యార్థులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. కేపీహెచ్‌బీ కాలనీలోని ఫోరం మాల్ నుంచి ప్రారంభమైన ర్యాలీ జేఎన్టీయూ మీదుగా యూటర్న్ తీసుకుని తిరిగి ఫోరం మాల్ వరకు కొనసాగింది. చేతుల్లో జాతీయ జెండాలు పట్టుకున్న విద్యార్థులు, బీజేపీ నాయకులు దేశభక్తి నినాదాలతో ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు హాజరై విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమం ప్రతి ఇంటిలో దేశభక్తి స్ఫూర్తిని నింపడంతో పాటు దేశం పట్ల ప్రతి ఒక్కరి బాధ్యతను గుర్తుచేస్తుందని అన్నారు. ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు సాగుతోందని అన్నారు. దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రీతంరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసేలా ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, యువతలో దేశభక్తి, జాతీయ సమైక్యతా భావాన్ని పెంపొందించడమే ర్యాలీ ప్రధాన లక్ష్యమని తెలిపారు.

## తీగలపల్లి రైస్ మిల్లులో 7 కోట్ల పైగా ధాన్యం కొరత - మిల్లు యజమానిపై కేసు

**- సివిల్ సప్లై అధికారుల ఆకస్మిక తనిఖీలో భారీ అక్రమం**

**- 1965 మెట్రిక్ టన్నుల వరి బస్తాలు తక్కువగా నమోదు**

**- కనకదుర్గ పారా బాయిల్డ్ రైస్ మిల్లు యజమానిపై కేసు నమోదు**

**- దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు**

జడ్చర్ల / నవాబుపేట / ఆగస్టు 14, (విజన్ ఆంధ్ర): జడ్చర్ల నియోజకవర్గం, నవాబుపేట మండలం, తీగలపల్లి గ్రామంలోని శ్రీ కనకదుర్గ పారా బాయిల్డ్ రైస్ మిల్లులో భారీగా ధాన్యం కొరత బయటపడింది. ఈ ఘటనకు సంబంధించి మిల్లు యజమానిపై కేసు నమోదైంది. ఈనెల 6వ తేదీన సివిల్ సప్లై అధికారులు ఆకస్మికంగా మిల్లులో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో కనకదుర్గ రైస్ మిల్లులో లెక్కల ప్రకారం ఉండాల్సిన దానికంటే సుమారు 49,149 వరి ధాన్యం బస్తాలు తక్కువగా ఉన్నట్లు గుర్తించారు. ఇది సుమారు 1965 మెట్రిక్ టన్నులకు సమానం. ఈ కొరత విలువ సుమారు 7 కోట్ల 12 లక్షల 65 వేల రూపాయల వరకు ఉంటుందని సివిల్ సప్లై అధికారులు అంచనా వేశారు. ఈ నేపథ్యంలో సివిల్ సప్లై శాఖ అసిస్టెంట్ మేనేజర్ సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కనకదుర్గ రైస్ మిల్లు యజమాని ధర్మారం కొట్టం సాయిబాబా రెడ్డిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రభుత్వ ధాన్యంలో జరిగిన ఈ భారీ కొరతపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# అంతర్రాష్ట్ర బైక్ దొంగల ముఠా గుట్టురట్టు

- 18 బైకులు స్వాధీనం, నలుగురు అరెస్టు
- రూ. 12.50 లక్షల విలువైన వాహనాలు సీజ్
- కేసు వివరాలు వెల్లడించిన వనపర్తి జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి





వనపర్తి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14 (విజన్ ఆంధ్ర) : జల్సాలకు అలవాటుపడి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వరుసగా ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టును పెబ్బేరు పోలీసులు చాకచక్యంగా రట్టు చేశారు. ఈ కేసు వివరాలను వనపర్తి జిల్లా ఎస్పీ సునీతా రెడ్డి శుక్రవారం సాయంత్రం పెబ్బేరు పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. చెలిమిల్ల గ్రామానికి చెందిన కుర్వ శ్రీరాములు బైక్ చోరీపై ఇచ్చిన ఫిర్యాదుతో ఎస్సై వెంకటేష్ గౌడ్ దర్యాప్తు ప్రారంభించారు. గుర్రంగడ్డ క్రాస్‌రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు చేస్తుండగా, పోలీసులను చూసి పారిపోతున్న అమీర్ హంజా పఠాన్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా దొంగతనాల భాగోతం బయటపడింది. ఆత్మకూరుకు (నంద్యాల జిల్లా) చెందిన అన్నదమ్ములు అమీర్ హంజా పఠాన్, పఠాన్ నబీ ఖాన్‌లు తాళాలు సరిగా లేని, పాత బైకులను టార్గెట్ చేసి చోరీ చేసేవారు. గత రెండు నెలల్లో తెలంగాణలో 8, ఆంధ్రప్రదేశ్‌లో 10 (మొత్తం 18) బైకులను దొంగిలించారు. వీటిని విక్రయించడానికి లింగాపురం గ్రామానికి చెందిన రమేష్, వెంకటరమణలతో డీల్ కుదుర్చుకున్నారు. నేర చరిత్ర: ప్రధాన నిందితుడు పఠాన్ నబీ ఖాన్‌పై గతంలో హత్య, ఎస్సీఎస్టీ అట్రాసిటీ, పీడీ యాక్ట్ సహా 14 తీవ్రమైన కేసులు ఉన్నాయని, అతడు ఇప్పటికే 13 సార్లు జైలుకు వెళ్లినట్లు ఎస్పీ తెలిపారు. ప్రజలు తమ వాహనాలను పార్కింగ్ చేసే సమయంలో తప్పనిసరిగా హ్యాండిల్, సైడ్ లాక్‌లు వేయాలని, తాళాలు నిర్లక్ష్యంగా వాహనాలకు వదిలేయవద్దని సూచించారు. సమర్థవంతంగా పనిచేసి కేసును ఛేదించిన డీఎస్పీ గిరిబాబు, కొత్తకోట సీఐ రాంబాబు, పెబ్బేరు ఎస్సై వెంకటేష్ గౌడ్లతో పాటు ప్రతిభ చూపిన సిబ్బందికి ఎస్పీ నగదు బహుమతులు అందజేసి అభినందించారు.

# స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి జిల్లా ప్రతినిధి, ఆగస్టు14 (విజన్ ఆంధ్ర) : జిల్లా కేంద్రంలోని ఐ.డి.ఒ.సి ప్రాంగణంలో శనివారం నిర్వహించనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన అధికారులతో కలిసి వేడుకల ప్రాంగణాన్ని పరిశీలించి పలు సూచనలు చేశారు. శనివారం ఉదయం 9:30 గంటలకు ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేస్తారు. వేడుకలకు హాజరయ్యే ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, సీటింగ్, సాంస్కృతిక కార్యక్రమాల వేదిక ఏర్పాట్లు పక్కాగా ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

మధ్యాహ్నం డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ

రాష్ట్ర ప్రభుత్వం అత్యుత్తమ 9 భద్రతా ఫీచర్లతో రూపొందించిన డిజిటల్ రేషన్ కార్డులను శనివారం మధ్యాహ్నం 2:00 గంటలకు లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన వెంటనే, వనపర్తి ఐ.డి.ఒ.సి సమావేశ మందిరంలో ముఖ్య అతిథి పట్నం మహేందర్ రెడ్డి మరియు ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా స్థానిక లబ్ధిదారులకు కార్డులను అందజేస్తారని తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఎన్. ఖీమ్యా నాయక్ (లోకల్ బాడీస్), టి. వినోద్ కుమార్ (రెవెన్యూ), ఆర్డీఓ సుబ్రమణ్యం, పరిపాలన అధికారి భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# నేరేడ్‌మెట్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా'ఆల్-విమెన్ పోలీస్ బ్యాండ్' ప్రారంభం

- బ్యాండ్ బాజాలతో అదరగొట్టిన మహిళా పోలీసులు
- మహిళా పోలీసుల ప్రతిభకు వేదిక : పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్




మల్కాజిగిరి, ఆగస్టు 14, (విజన్ ఆంధ్ర) : తెలంగాణ రాష్ట్రంలోనే తొలిసారిగా మహిళా పోలీసులతో కూడిన ఆల్–విమెన్ పోలీస్ బ్యాండ్‌ను మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నేరేడ్‌మెట్ కమిషనరేట్ కార్యాలయం లో శుక్రవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ బి. సుమతి, ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరై ఈ ప్రత్యేక మహిళా పోలీస్ బ్యాండ్‌ను ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... పోలీసు శాఖలో మహిళల ప్రతిభ, నైపుణ్యం, క్రమశిక్షణ, అంకితభావాన్ని చాటి చెప్పేలా ఈ ప్రత్యేక బ్యాండ్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. తెలంగాణలోనే తొలిసారిగా మహిళా పోలీసులతో ఆల్–విమెన్ పోలీస్ బ్యాండ్‌ను ఏర్పాటు చేయడం విశేషమన్నారు. మహిళా పోలీసుల ప్రతిభకు ప్రత్యేక వేదిక కల్పించడంతో పాటు, వారి సేవా నిబద్ధతను మరింత ప్రోత్సహించేలా ఆల్– విమెన్ పోలీస్ బ్యాండ్ ఏర్పాటు చేయడం ఎంతో ప్రాధాన్యత సంతరించుకుం దన్నారు. మహిళా పోలీసు సిబ్బంది నిర్వహించిన ఈ బ్యాండ్ ప్రదర్శన ఆహు తులను విపరీతంగా ఆకట్టుకుంది. కాగా, ఇదే కార్యక్రమంలో 2026 సంవత్సరానికి పోలీసు పతకాలు అందుకున్న సిబ్బంది విశిష్ట సేవలు, అంకితభావానికి గుర్తింపుగా వారిని పోలీసు కమిషనర్ బి. సుమతి చేతులు మీదుగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిపిలు, ఏసీపీలు పాల్గొన్నారు.

## వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమం



హనుమకొండ:జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 ( విజన్ఆంధ్ర ) రామనగర్‌లోని ప్రముఖ విద్యాసంస్థ వాగ్దేవి కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో శుక్రవారం ఏపిటిఐ ఉమెన్ ఫోరమ్ సహకారంతో "మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమాన్ని" నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డా. మేఘనా ముడిదే, ఎండీ (జనరల్ మెడిసిన్), గోల్డ్ మెడలిస్ట్, కార్డియాలజీ & దయాబెటాలజీలో ఫెలోషిప్ ముఖ్య వక్తగా హాజరై " రోజువారీ ఆచరణలో మానసిక ఆరోగ్యం" అనే అంశంపై అవగాహన కల్పించారు. రోజువారీ జీవితంలో ఎదురయ్యే ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కోవడం, ఆరోగ్యకరమైన అలవాట్లను పెంపొందించుకోవడం, ఒత్తిడికి లోనుకాకుండా సమయపాలనతో జీవితాన్ని ప్రణాళికాబద్ధంగా నిర్వహించుకోవడం వంటి అంశాలపై ఆమె అధ్యాపకులు, విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొ. కరుక శ్రీనివాస్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను సెక్రటరీ & కరస్పాండెంట్ సీహెచ్ దేవేందర్ రెడ్డి మరియు అకడమిక్ డైరెక్టర్ శ్రీమతి సీహెచ్. వాహినీ దేవి అభినందించారు.

# హద్దులు దాటితే ఊరుకోం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

- పనీపాట లేక విహారయాత్రలు చేస్తూ ఇష్టారీతి వ్యాఖ్యలు
- ఓటమి బాధ నుంచి ఇంకా తేరుకోలేని మాజీలు
- వనపర్తి నియోజకవర్గంలో 86 శాతం ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తి




వనపర్తి జిల్లా ప్రతినిధి,ఆగస్టు 14 (విజన్ ఆంధ్ర) : బీఆర్ఎస్ మాజీ నాయకులు పనీపాట లేకుండా విహారయాత్రలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపైన, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపైన ఇష్టమొచ్చినట్లు మాట్లాడటం మానుకోవాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి తీవ్రస్థాయిలో హెచ్చరించారు. ఎన్నికల్లో ఓటమి బాధ నుంచి తేరుకోలేక తప్పుడు సమాచారంతో విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. శుక్రవారం వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తాము అధికారంలో ఉన్నందున సంయమనం పాటిస్తున్నామని, దాన్ని బలహీనతగా భావించి హద్దులు దాటి దిగజారుడు రాజకీయాలు చేస్తే కాంగ్రెస్ శ్రేణులు రెండింతలు ఘాటుగా సమాధానం చెప్తాయని స్పష్టం చేశారు. 2014 నుంచి 2023 వరకు అధికారంలో ఉన్న సమయంలో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి అదనంగా నీరు తరలిపోతుంటే నోరు మెదపని బీఆర్ఎస్ నేతలు, ఇప్పుడు ప్రాజెక్టు పరిశీలన పేరుతో డ్రామాలుడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన జూరాల లెఫ్ట్ మెయిన్ కెనాల్, రాజీవ్ భీమా ఫేజ్2, కేఎల్ఐ ద్వారానే వనపర్తి నియోజకవర్గంలో 90,741 ఎకరాలకు నీరు అందుతోందని, బీఆర్ఎస్ పాలనలో ఒక్క ఎకరమైనా అదనంగా సాగునీరు ఇచ్చారా అని సవాల్ విసిరారు. కమీషన్ల కోసం పాలమూరురంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పక్కన పెట్టి, కాళేశ్వరాన్ని తొందరపడి పూర్తి చేసి 'కూలేశ్వరం'గా మార్చారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే పాలమూరు ప్రాజెక్టుకు రూ.5,000 కోట్లు, పెండింగ్ బిల్లులకు రూ.4,000 కోట్లు చెల్లించిందని వివరించారు. కేటీఆర్ ఏమీ తిస్మార్‌ఖాన్ కాదని, ప్రతి మాటకూ సీఎంను విమర్శించడం తగదని మండిపడ్డారు. ముందుగా సొంత పార్టీ నేత కవిత చేసిన వ్యాఖ్యలకు సమాధానం చెప్పిన తర్వాతే కాంగ్రెస్‌ను విమర్శించే నైతిక హక్కు ఉంటుందన్నారు. వనపర్తి సెగ్మెంట్‌లో 86 శాతం ఎస్ఐఆర్ (ఓటర్ల జాబితా సవరణ) ప్రక్రియ పూర్తయిందని, డబుల్ ఓట్ల తొలగింపు వల్ల ఓట్ల సంఖ్య తగ్గిందన్నారు. ఈ నెలాఖరులో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ వనపర్తి పర్యటనకు రానున్నట్లు వెల్లడించారు. ఈ విలేకరుల సమావేశంలో వనపర్తి డీసీసీ అధ్యక్షుడు శివసేనారెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, పట్టణాధ్యక్షుడు కదిరి రాములు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీఆర్ఎస్ పాంచజన్య సంకల్ప సభ పోస్టర్ ఆవిష్కరణ.




నిజామాబాద్, ఆగస్టు 14(విజన్ ఆంధ్ర ) నిజామాబాద్ శు క్రవారం రోజు నగరంలో ఈనెల 31న నిజామాబాద్ లో పాంచజన్య సంకల్ప సభ పోస్టర్లను శుక్రవారం తెలంగాణ రక్షణ సేన పార్టీ నాయకులు ఆవిష్కరించారు. తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆవిర్భావం తర్వాత తొలిసారిగా జిల్లాకు టీఆర్ఎస్ పార్టీ చీఫ్, మాజీ ఎంపీ కల్వకుంట్ల కవిత ఈ సభకు రానున్నారని వెల్లడించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ గ్రౌండ్ లో జరిగే ఈ సభలో తెలంగాణ రక్షణ సేన పార్టీ తీసుకున్న 5 లక్ష్యాలను కవిత వివరిస్తారన్నారు . పార్టీ సిద్ధాంతాలను పల్లె పల్లెకు చేరువ చేయాలని కవిత ఈ సభ ద్వారా పిలుపునివ్వనున్నారని పేర్కొన్నారు. పాంచజన్య సభ ఏర్పాట్ల పర్యవేక్షణ కోసం నిజామాబాద్ లోని టిఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన సన్నాహక సమావేశంలో రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు. బహిరంగ సభను భారీ ఎత్తున విజయవంతం చేయాలని శ్రేణులకు రాష్ట్ర నాయకులు సూచించారు. పార్టీ ఆవిర్భావం తర్వాత తొలిసారిగా జిల్లాకు రానున్న కవితకు పెద్ద ఎత్తున సభ విజయవంతం చేసి ఘన స్వాగతం పలకాలని పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి అలీం తెలిపారు. నిజామాబాద్ కలెక్టర్ గ్రౌండ్ లో జరిగే సభతో ప్రధాన పార్టీలకు వెన్నులో వణుకు పుట్టాలని కోరుట్ల నియోజకవర్గ టీఆర్ఎస్ ఇన్చార్జి డాక్టర్ రఘు పేర్కొన్నారు. నిజామాబాద్ లో జరిగే పాశీచజన్య సభకు డాక్టర్ రఘు ను ఇన్చార్జిగా ఇప్పటికే ప్రకటించారన్నారు. ప్రతి పల్లె నుండి భారీ ఎత్తున శ్రేణులు కదలాలని టీఆర్ఎస్ నాయకులు రంగునవీన్ ఆచారి పిలుపునిచ్చారు. కవితక్క రాష్ట్రంలో అందరికి ఆడబిడ్డ అయితే నిజామాబాద్ జిల్లాకు కోడలు అని ఈ జిల్లా బిడ్డను ఆదరించి అక్కున చేర్చుకోవాలని జిల్లా ప్రజలను ఆయన కోరారు. శ్రేణులు ఆ దిశగా నడుంబిగించి అన్ని వర్గాల ప్రజలను కదిలించడానికి శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈనెల 26న మిలాద్ ఉన్ నబి పండుగ ఉన్నందున సభను ఈనెల 31కు మార్చినట్లు తెలిపారు. ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జి నవీన్ రెడ్డి మాట్లాడుతూ వివిధ సమస్యల మీద ఇప్పటికే పార్టీ నుండి ఉద్యమాలు నిర్వహించినందున ఆ వర్గాలను కూడా సమీకరణ చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ సన్నాహక సమావేశంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నవీన్ ఆచారి, పార్లమెంటు నియోజకవర్గం ఇంచార్జి ఎం.ఎ అలీమ్, కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి డా. రఘు, మహిళా నాయకురాలు విజయ లక్ష్మి,టీఆర్ఎస్ పార్టీ జిల్లా ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు అండగా భారతీయ కిసాన్ సంఘ్

- సేంద్రియ వ్యవసాయం వైపు అడుగులు వేయాలి: కిసాన్ సంఘ్ నేతలు



విజన్ ఆంధ్ర నవాబు పేట, ఆగస్ట్ 14: రైతుల సంక్షేమానికి భారతీయ కిసాన్ సంఘ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని కిసాన్ సంఘ్ రాష్ట్ర సభ్యులు శ్రీధర్ రెడ్డి, లావణ్య రెడ్డి అన్నారు. శుక్రవారం నవాబు పేట మండల పరిధిలోని గురుకుట గ్రామంలోని సాయిబాబా దేవాలయంలో భారతీయ కిసాన్ సంఘ్ పాలమూరు జిల్లా ముఖ్య కార్యకర్తల కుటుంబ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు మాట్లాడుతూ ఈ సంవత్సరాన్ని మహిళా రైతు సంవత్సరంగా ప్రకటించామని తెలిపారు. ప్రతి వ్యవసాయ కుటుంబంలో 70 శాతం పనులు మహిళలే చేస్తున్నారని, అయితే పొలాల్లో రసాయన ఎరువుల వాడకం వల్ల వారు ఎక్కువగా అనారోగ్యానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయం వైపు రైతులు అడుగులు వేయాలని సూచించారు. నిత్యం మనం తాగే పాలు కూడా కలుషితమవుతున్నాయని, అందువల్ల గ్రామాల్లో ప్యాకెట్ పాలపై ఆధారపడకుండా సొంతంగా పాడి అభివృద్ధి చేసుకోవాలని పిలుపునిచ్చారు. పర్యావరణానికి హాని కలిగిస్తున్న ప్లాస్టిక్ వాడకాన్ని కూడా తగ్గించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా నూనెల వాడకంపై మాట్లాడిన రాజారెడ్డి, ప్రతి గ్రామంలోనూ వందల కిలోల నల్ల కుసుమ నూనె ప్యాకెట్లు అమ్ముడవుతున్నాయని,కానీ పొలాల్లో మాత్రం నల్ల కుసుమ పంట కనిపించడం లేదని అన్నారు. అంతటి నూనె ఎక్కడి నుంచి వస్తోందో తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. జిల్లా అధ్యక్షులు రాంరెడ్డి మాట్లాడుతూ రైతులందరూ ఐకమత్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రతి వృత్తికి సంఘాలు ఉన్నట్లే రైతులకు రాజకీయాలకు అతీతంగా పనిచేసే సంఘం భారతీయ కిసాన్ సంఘం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పప్పు నరేందర్ రెడ్డి, జిల్లా కోశాధికారి ఎదుట్ల రామ్మోహన్ రెడ్డి, భీమయ్య, ఆంజనేయులు, నవపేట్ మండల అధ్యక్షులు జెట్టి రాములు, వెంకటేశ్వరప్ప, డప్పు శివ, దర్శన్, శ్రీకాంత్ రెడ్డి, రఘునందన్ రెడ్డితో పాటు వివిధ గ్రామాల నుంచి మహిళలు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్నాప్‌చాట్ మాయలో మహిళలు.. 40 తులాల బంగారం కాజేసిన కేటుగాళ్లు

- స్నాప్‌చాట్ వేదికగా మహిళలతో పరిచయాలు
- విలాసవంతమైన కార్లతో కోటీశ్వరుడినంటూ నమ్మబలికిన నిందితుడు
- ప్రేమ, స్నేహం పేరుతో నమ్మించి బంగారు ఆభరణాల చోరీ
- ఇప్పటివరకు 20 మంది బాధితులను గుర్తించిన పోలీసులు
- 3540 తులాల బంగారం దోచుకున్నట్లు నిందితుల అంగీకారం
- మరో కొంతమంది బాధితులు ఉండొచ్చని పోలీసుల అనుమానం




పేట్ బషీరాబాద్, ఆగస్టు 14 (విజన్ ఆంధ్ర): సోషల్ మీడియా యాప్ స్నాప్‌చాట్‌ను వేదికగా చేసుకుని మహిళలను పరిచయం చేసుకుని, వారి నమ్మకాన్ని చూరగొని విలువైన బంగారు ఆభరణాలను కాజేస్తున్న ఇద్దరు నిందితులను పేట్ బషీరాబాద్ పోలీసులు అరెస్ట్ చేశారు. స్నేహం, పరిచయం పేరుతో మహిళలను ఆకర్షించి.. తాను ఆర్థికంగా ఎంతో ఉన్నత స్థితిలో ఉన్న వ్యక్తినని నమ్మించేందుకు అద్దెకు తీసుకున్న లగ్జరీ కార్లలో తిరుగుతూ నిందితుడు సాగర్ చౌదరి మోసాలకు పాల్పడినట్లు పోలీసులు వెల్లడించారు. మేడ్చల్ ఏసీపీ శంకర్‌రెడ్డి, పేట్ బషీరాబాద్ సీఐ విజయ్ వర్ధన్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ అజయ్‌కుమార్, క్రైమ్ పోలీసుల ఆధ్వర్యంలో దర్యాప్తు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో నిందితుల వివరాలను పోలీసులు వెల్లడించారు.

**స్నాప్‌చాట్‌లో పరిచయం.. నమ్మకం కలిగించి:**

సంగారెడ్డికి చెందిన సాగర్ చౌదరి అలియాస్ సాయి సునీల్ (25) స్నాప్‌చాట్ ద్వారా మహిళలకు పరిచయమయ్యేవాడు. అనంతరం వారితో తరచూ చాటింగ్ చేస్తూ సన్నిహితంగా మెలిగి వారి నమ్మకాన్ని పొందేవాడని పోలీసులు తెలిపారు. తన వద్ద భారీగా డబ్బు ఉందని నమ్మించేందుకు అద్దెకు తీసుకున్న ఖరీదైన కార్లను వినియోగించేవాడని పేర్కొన్నారు.

**ఆభరణాలపై కన్ను:**

మహిళల పూర్తి నమ్మకాన్ని సంపాదించిన అనంతరం వారి వద్ద ఉన్న బంగారు గొలుసులు, ఉంగరాలు తదితర ఆభరణాలను గుర్తించి.. వాటిని తెలివిగా కాజేసి అక్కడి నుంచి వెళ్లిపోయేవాడని పోలీసులు తెలిపారు. అనంతరం తనకు సహకరించే రెండో నిందితుడు భరత్‌కుమార్‌కు చోరీ చేసిన బంగారాన్ని అప్పగించేవాడని వెల్లడించారు.

**దొంగ బంగారానికి మార్కెట్ మార్గం:**

రెండో నిందితుడు శివంగుళ భరత్‌కుమార్ (28) వ్యాపార అనుభవాన్ని ఉపయోగించుకుని దొంగిలించిన బంగారు ఆభరణాలను మార్కెట్‌లో విక్రయించేందుకు సహకరించేవాడని పోలీసులు తెలిపారు. ఈ విధంగా ఇద్దరూ కలిసి పలువురు మహిళలను మోసం చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది.

**20 మంది బాధితుల గుర్తింపు:**

పోలీసుల ప్రాథమిక విచారణలో ఇప్పటివరకు 20 మంది బాధితులను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. నిందితులు సుమారు 35 నుంచి 40 తులాల వరకు బంగారు ఆభరణాలను కాజేసి విక్రయించినట్లు విచారణలో అంగీకరించినట్లు పేర్కొన్నారు.

**మొబైల్ ఫోన్లు, ఆభరణాలు స్వాధీనం:**

నిందితుల నుంచి బాధితులకు చెందిన బంగారు గొలుసులు, ఉంగరాలు తదితర ఆభరణాలతో పాటు నేరాలకు ఉపయోగించిన పలు మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న ఆధారాల ఆధారంగా దర్యాప్తును మరింత విస్తరిస్తున్నట్లు తెలిపారు.

**ఇంకెంత మందో..?**

ఈ ముఠా చేతిలో మోసపోయిన బాధితుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని పోలీసులు అనుమానిస్తున్నారు. నిందితుల సోషల్ మీడియా ఖాతాలు, మొబైల్ ఫోన్లను పరిశీలిస్తూ మరిన్ని వివరాలను సేకరిస్తున్నారు. స్నాప్‌చాట్ తదితర సామాజిక మాధ్యమాల్లో పరిచయం అయ్యే అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ప్రజలకు సూచించారు.

# పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ



ముధోల్:14ఆగస్టు:విజన్ ఆంధ్ర : ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ తండా, ఎడ్ బిడ్ గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు శుక్రవారం ముఖ్య అతిథిగా హాజరై పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. ఎడ్ బిడ్ తండా రూ.32 లక్షల నిధులతో జగదాంబ మాత, సేవాలాల్ ఆలయానికి భూమి పూజ, రూ.40 లక్షల నిధులతో గ్రామపంచాయతీ భవనం, మహిళ సమైక్య భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు. దీంతోపాటు ఎడ్ బిడ్ గ్రామంలో రూ.30 లక్షల తో గోదాంకు భూమి పూజ, రూ.10 లక్షల నిధులతో మహిళ సమైక్య భవనానికి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామాలను అభివృద్ధి చేయడమే నా లక్ష్యమని అన్నారు. ఇప్పటివరకు ముధోల్ మండలంలో రోడ్ల నిర్మాణానికి పెద్ద మొత్తంలో నిధులను తీసుకురావడం జరిగిందన్నారు. ప్రతి గ్రామంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయిస్తానని లబ్ధిదారులు ఆందోళన చెందవద్దన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇల్లు మంజూరు కాక ప్రజలు ఇబ్బందులకు గురైన మాట వాస్తవమేనన్నారు అందరికీ ఇల్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. మహిళా సమైక్య భవనాల నిర్మాణం తో మహిళలు సమావేశాలను ఏర్పాటు చేసుకోవచ్చున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేష్ బాబు, అధికారులు, నాయకులు, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రహదారిపై ప్రవహిస్తున్న డ్రైనేజీ నీరు



మందమర్రి, ఆగస్టు 14 (విజన్ ఆంధ్ర) : డ్రైనేజీ కాలువ నిండి రహదారిపై ప్రవహిస్తున్న నీటితో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. స్థానిక క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని క్రాస్ రోడ్ నుంచి క్యాతన్ పల్లి వైపు వచ్చే రహదారిపై గత కొన్ని రోజులుగా డ్రైనేజీ నీరు ప్రవహిస్తుంది. నిత్యం ఆ రహదారి గుండా ప్రయాణం చేసే వారికి ప్రయాణికులకు,వాహన చోదకులకు సమస్యగా మారింది. తక్షణమే మున్సిపల్ అధికారులు స్పందించి రహదారిపై కాలువ నీరు ప్రవహించకుండా తగు చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు,స్థానికులు కోరుతున్నారు.

# నేడు ఘనంగా జరుగనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- ముఖ్యఅతిథిగా మంత్రి శ్రీధర్ బాబు



రంగారెడ్డి జిల్లా బ్యూరో, ఆగస్టు 14, ( విజన్ ఆంధ్ర ) : నేడు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఘనంగా జరగబోయే 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్ర ఐటి, పరిశ్రమలు మరియు శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. ఉదయం 9.30 గంటలకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం, కొంగరకలాన్ నందు ఆయన చేతుల మీదుగా జాతీయ పతాక ఆవిష్కరణ చేయనున్నారు. అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు ప్రమిద కన్వెన్షన్, బోంగుళూరు క్రాస్ రోడ్ నందు మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుచే నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సమాచార శాఖ అధికారులు తెలిపారు.

# సీఎం సభకు సర్వం సిద్ధం

**-సంగారెడ్డిలో ఏర్పాట్లను పరిశీలించిన జగ్గారెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి**





సంగారెడ్డి బ్యూరో, ఆగస్టు :14( విజన్ ఆంధ్ర ) : సంగారెడ్డిలో శనివారం జరగనున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బహిరంగ సభ ఏర్పాట్లు చేస్తున్నట్లు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తెలిపారు. సభ ఏర్పాట్లను డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డితో కలిసి ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ సీఎం బహిరంగ సభను లక్ష మంది తో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. సభ విజయవంతం కోసం పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, వివేక్ వెంకటస్వామిలతో ప్రతిరోజూ సమీక్షిస్తున్నామని చెప్పారు. సంగారెడ్డి ఐబీ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాజీ ప్రధానమంత్రులు జవహర్‌లాల్ నెహ్రూ, రాజీవ్‌గాంధీల విగ్రహాలను ఆవిష్కరించనున్నారని తెలిపారు. సీఎం సభకు సంగారెడ్డి నియోజకవర్గం నుంచే సుమారు 50 వేల మంది హాజరవుతారని జగ్గారెడ్డి పేర్కొన్నారు.గత ప్రభుత్వం అరకొరగా రేషన్ కార్డులు ఇచ్చిందని విమర్శించిన ఆయన.. కాంగ్రెస్ ప్రభుత్వం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి శ్రీకారం చుట్టి రాష్ట్రవ్యాప్తంగా కోటి ఐదు లక్షల మందికి అందించనుందని తెలిపారు. సభకు వర్షం వచ్చినా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జర్మన్ షెడ్లు ఏర్పాటు చేస్తున్నామని జగ్గారెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ కన్వీనర్ చేర్యాల ఆంజనేయులు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జార్జ్, నాయకులు కిరణ్ గౌడ్, కూన సంతోష్, షఫీ హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎస్పీకి ఫిర్యాదు చేసిన సిర్పూర్ నియోజకవర్గ నాయకులు రావి శ్రీనివాస్



కాగజ్ నగర్ ఆగస్టు 14. ( విజన్ ఆంధ్ర) కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా: సిర్పూర్ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు ఇటీవల పెంచికల్పేట మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో రైతులను ఉద్దేశించి అటవీ అధికారులపై దాడి చేయాలని ప్రేరేపించే విధంగా వ్యాఖ్యలు చేశారని ఆరోపిస్తూ, ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకుడు రావి శ్రీనివాస్ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రావి శ్రీనివాస్ మాట్లాడుతూ, గతంలో కొండపెల్లి గ్రామంలో కూడా ఇలాంటి వ్యాఖ్యలతో రైతులను రెచ్చగొట్టడం వల్ల దాదాపు 70 మంది రైతులు జైలుపాలయ్యారని గుర్తు చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించడానికి చట్టబద్ధమైన మార్గాలు ఉన్నప్పటికీ, వారిని అధికారులపై దాడులకు ప్రేరేపించడం బాధ్యతారాహిత్యమని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం, కేంద్రంలో కూడా తమ పార్టీ అధికారంలో ఉన్న నేపథ్యంలో రైతులకు మేలు చేయాలంటే చట్టబద్ధమైన విధానాల ద్వారా సమస్యలను పరిష్కరించాలని సూచించారు. రైతులు ఎమ్మెల్యే చెప్పే మాటలను నమ్మి ఎలాంటి గొడవలకు వెళ్లవద్దని విజ్ఞప్తి చేశారు. గతంలో సిర్పూర్ మండలంలోని ఇటికల్‌పాడు గ్రామ రైతులకు అటవీ శాఖతో ఏర్పడిన సమస్యను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. దాడులకు పాల్పడిన వారితో పాటు అలాంటి చర్యలకు ప్రేరేపించిన వారు కూడా చట్టపరంగా ముద్దాయిలుగా నిలుస్తారని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెట్రోల్‌లో నీరు కలుస్తోందని వాహనదారుల ఆరోపణ




కాగజ్‌నగర్, ఆగస్టు 14 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని త్రిశూల్ పహాడ్ సమీపంలో ఉన్న భారత్ పెట్రోల్ బంక్‌లో కల్తీ పెట్రోల్ విక్రయిస్తున్నారని వాహనదారులు తీవ్ర ఆరోపణలు చేశారు. బాధితుడు సీతారామ్ తెలిపిన వివరాల ప్రకారం, తన అనుమానం రావడంతో పెట్రోల్‌ను లీటర్ బాటిల్‌లో నింపించుకుని పరిశీలించగా, అందులో సుమారు 90 శాతం నీరు, 10 శాతం మాత్రమే పెట్రోల్ ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. దీంతో ఒక్కసారిగా ఆశ్చర్యానికి గురైన ఆయన వెంటనే పెట్రోల్ బంక్ సిబ్బందిని ప్రశ్నించగా, వారు నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారని ఆరోపించారు. ఈ ఘటనతో అక్కడికి వచ్చిన ఇతర వాహనదారులు కూడా ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి కల్తీ ఇంధనం కారణంగా వాహనాల ఇంజిన్లు దెబ్బతినే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పెట్రోల్‌లో నీరు కలవడం వల్ల వాహనాలు మధ్యలోనే నిలిచిపోవడం, ఇంజిన్ మరమ్మతులకు భారీ ఖర్చులు రావడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు వినియోగదారుల ప్రాణాలతో పాటు వారి ఆస్తులకు కూడా నష్టం కలిగించే ప్రమాదం ఉందని అన్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పెట్రోల్ బంక్‌లోని ఇంధన నిల్వలను తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. ఇంధన నమూనాలను సేకరించి ప్రయోగశాలకు పంపించి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని కోరారు. నిజంగా కల్తీ జరిగినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వాహనదారులు విజ్ఞప్తి చేశారు. ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు నిరంతర తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు.

## వనపర్తిలో ఘనంగా టైక్వాండో బెల్ట్ గ్రేడింగ్

**- టైక్వాండోతో ఆత్మవిశ్వాసం క్రమశిక్షణ పెంపు**

**- ఆడపిల్లలకు స్వీయరక్షణపై దృష్టి**

**- విజేతలకు సర్టిఫికెట్ల ప్రదానం**




వనపర్తి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14 (విజన్ ఆంధ్ర) : వనపర్తి జిల్లా కేంద్రంలోని సాయి నగర్ కాలనీలో మాస్టర్ మైండ్ హై స్కూల్‌లో ఆదివారం టైక్వాండో మార్షల్ ఆర్ట్స్ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలను మాస్టర్ రవి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ పరీక్షల్లో పాల్గొన్న విద్యార్థులు, విద్యార్థినీలు ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణులయ్యారు. కార్యక్రమం అనంతరం విజేతలకు బెల్ట్ గ్రేడింగ్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ టైక్వాండో వంటి మార్షల్ ఆర్ట్స్ శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ధైర్యాన్ని పెంచుతాయని తెలిపారు. ప్రస్తుత సమాజంలో ముఖ్యంగా ఆడపిల్లలకు స్వీయరక్షణ (సెల్ఫ్ డిఫెన్స్) అత్యంత అవసరమని పేర్కొన్నారు. పాఠశాల కరెస్పాండెంట్ గౌతమ్ కుమార్ మాట్లాడుతూ, చదువుతో పాటు శారీరక వ్యాయామం, మెదడు చురుకుదనం కూడా విద్యార్థుల సమగ్రాభివృద్ధికి అవసరమని తెలిపారు. ఆరోగ్యవంతమైన విద్యార్థులే భవిష్యత్తులో అన్ని రంగాల్లో రాణించగలరని చెప్పారు. బాలికలకు స్వీయరక్షణలో ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. పాఠశాల స్థాయిలోనే ఇలాంటి శిక్షణ అందించడం అభినందనీయమని తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కోచ్ బుద్ధారం రవికుమార్, జూనియర్ కోచ్ శివలీల, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# కార్గేని అవమానించడం బీజేపీ సంస్కృతికి నిదర్శనం: ఎమ్మెల్యే నాయిని

**- అంబేద్కర్ జంక్షన్ నుంచి పబ్లిక్ గార్డెన్ వరకు నిరసన ర్యాలీ**

**- డిసిసి ఆధ్వర్యంలో చేపట్టిన సత్యాగ్రహ దీక్ష లో పాల్గొన్న ఎంపీ,ఎమ్మెల్యేలు**




హనుమకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 ( విజన్ ఆంధ్ర ) : అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పట్ల బీజేపీ నాయకులు వ్యవహరించిన తీరును ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. కుల, మతాల పేరుతో రాజకీయాలు చేయడం బీజేపీకి తగదని అన్నారు. హనుమకొండ డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రాం రెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ జంక్షన్ వద్ద ఖర్గేకు సంఘీభావంగా నిర్వహించిన సత్యాగ్రహ నిరసన కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య,వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు కలిసి పాల్గొన్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజల ఆదరణ కోల్పోతున్నామని గ్రహించిన బీజేపీ కుల, మతాలను రాజకీయాల్లోకి తీసుకొస్తోందని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ హిందువులకు మాత్రమే కాకుండా ముస్లింలు, క్రైస్తవులు సహా అన్ని వర్గాల ప్రజలకు సమానంగా అండగా ఉంటుందని చెప్పారు. సమాజంలోని అన్ని వర్గాలను కలుపుకొని ముందుకు సాగడమే కాంగ్రెస్ విధానమన్నారు. రేషన్ కార్డుల విషయంలో బీజేపీ ఎంపీలు చేస్తున్న విమర్శలను ఎమ్మెల్యే తప్పుబట్టారు. రేషన్ కార్డులపై ఎవరి ఫొటోలు ఉన్నాయనే అంశంపై రాజకీయ విమర్శలు చేయడం సరికాదన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రాలకు నిధుల కేటాయింపులో వివక్ష చూపుతున్న బీజేపీ నాయకులు ముందుగా తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన పేదలకు రేషన్ కార్డులు అందించేందుకు చర్యలు చేపట్టిందని తెలిపారు. గత ప్రభుత్వాల కాలంలో పెండింగ్‌లో ఉన్న సంక్షేమ కార్యక్రమాలను తమ ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తోందన్నారు. ప్రజలకు ప్రయోజనం కలిగించే పథకాల అమలును అడ్డుకునే ప్రయత్నాలు చేయడం రాజకీయంగా సరైన పద్ధతి కాదన్నారు. అఖిలా భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే వంటి సీనియర్ నాయకుడిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బీజేపీ నాయకుల రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. రాజకీయాల్లో విమర్శలు సహజమే అయినప్పటికీ వ్యక్తిగత స్థాయికి దిగజారి మాట్లాడటం ప్రజాస్వామ్య సంస్కృతికి విరుద్ధమన్నారు. రాజకీయ నాయకులు పరస్పరం గౌరవించుకుంటూ ప్రజా సమస్యలపై నిర్మాణాత్మకంగా మాట్లాడాలని సూచించారు. గతంలో ప్రత్యర్థి పార్టీల నాయకుల మధ్య కూడా పరస్పర గౌరవం, సలహాలు తీసుకునే రాజకీయ సంస్కృతి ఉండేదని గుర్తుచేశారు. ప్రస్తుతం సోషల్ మీడియా, యూట్యూబ్ వేదికలను ఉపయోగించుకొని వ్యక్తిగత దూషణలకు పాల్పడటం ,మతాలను అగౌరవించడం మంచి రాజకీయ సంప్రదాయం కాదన్నారు.బీజేపీ పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించే చర్యలు వేగవంతమయ్యాయని ఆరోపించిన ఎమ్మెల్యే, రైల్వేలు, ప్రభుత్వ ఆస్తులు, ప్రజా సంస్థలను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందన్నారు. విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, పేదల సమస్యలపై దృష్టి పెట్టకుండా రాజకీయ ప్రత్యర్థులపై విమర్శలు చేయడమే లక్ష్యంగా పెట్టుకోవడం సరికాదన్నారు. కార్యకర్తలు, నాయకులు సంయమనం పాటిస్తూ ప్రజా సమస్యలపై పోరాడాలని, రాజకీయాల్లో పద్ధతి, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడాలని నాయిని రాజేందర్ రెడ్డి సూచించారు.అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పాదయాత్రగా పబ్లిక్ గార్డెన్ గాంధీ విగ్రహం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టీపీసీసీ,డీసీసీ నాయకులు,ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ పాఠశాలల్లో నిధులను సక్రమంగా వినియోగించాలి

**- వచ్చే వారంలోపు నిధుల పూర్తి వినియోగం..**

**- పాఠశాలల్లో మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి**

**- పనుల ముందు, తర్వాత ఫొటోలు..**

**- జీపీఎస్ వివరాలతో రికార్డుల నిర్వహణ తప్పనిసరి**



మహబూబ్ నగర్ ఆగస్టు 14 విజన్ ఆంధ్ర ప్రతినిధి: జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలలకు అందుబాటులో ఉన్న కేంద్ర నిధులను నిబంధనల ప్రకారం సక్రమంగా వినియోగించి, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లాలోని పీఎం శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. పాఠశాలల్లో కేంద్ర నిధుల వినియోగం, అభివృద్ధి పనుల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. పీఎం శ్రీ పథకం ద్వారా మంజూరైన నిధులను పాఠశాలల అవసరాలకు అనుగుణంగా వినియోగించి, ఇతర పాఠశాలలకు ఆదర్శంగా నిలిచేలా అభివృద్ధి చేయాలని సూచించారు. అందుబాటులో ఉన్న నిధులను వచ్చే వారంలోపు పూర్తిస్థాయిలో వినియోగించాలని ఆదేశించారు. పాఠశాలల్లో డ్రైనేజీ, గేట్లు, తలుపులు, కిటికీలు, ఫ్యాన్లు, లైట్లు, ర్యాంపులు తదితర మౌలిక వసతుల్లో చిన్నపాటి లోపాలు కూడా లేకుండా చూడాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా బాలికల మరుగుదొడ్లలో తలుపులు, లైట్లు వంటి సౌకర్యాలు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, తరగతి గదుల్లోని అన్ని ఫ్యాన్లు పనిచేసేలా చూడాలని ఆదేశించారు. దెబ్బతిన్న తలుపులు, కిటికీలు, ర్యాంపులకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని తెలిపారు.

**- నిధుల వినియోగంలో స్పష్టమైన మార్పు కనిపించాలి**

పీఎం శ్రీ పాఠశాలలకు నిధుల విషయంలో ఎలాంటి సమస్య లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. కేవలం నిధులు ఖర్చు చేసినట్లు చూపించడం కాకుండా, వాటి వినియోగంతో పాఠశాలల్లో స్పష్టమైన మార్పు కనిపించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. త్వరలో పీఎం శ్రీ పాఠశాలలను క్షేత్రస్థాయిలో సందర్శించనున్నట్లు తెలిపారు. వచ్చే వారం నుంచి తన పర్యటనల్లో పీఎం శ్రీ పాఠశాలలకు ప్రాధాన్యం ఇస్తామని, ప్రధానోపాధ్యాయులు పాఠశాల వారీగా అవసరాలను ముందుగానే గుర్తించి పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

**- ఖర్చుల వివరాలు రికార్డుల్లో నమోదు చేయాలి**

పీఎం శ్రీ నిధులతో చేపట్టిన ప్రతి పనికి సంబంధించిన ఖర్చుల వివరాలను పాఠశాల రికార్డుల్లో సక్రమంగా నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. మరమ్మతు పనులకు ముందు, పనులు పూర్తయిన తర్వాత ఫొటోలు తీసి, వాటితో పాటు తేదీ, జీపీఎస్ కోఆర్డినేట్ల వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. ఇంజినీరింగ్ పనులకు సంబంధించిన ఫైళ్లలోనూ బిఫోర్‌ఆఫ్టర్ ఫొటోలు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు.

**- స్వీయ రక్షణ శిక్షణకు ప్రాధాన్యం**

విద్యార్థులకు అందిస్తున్న స్వీయ రక్షణ శిక్షణను కేవలం నిధుల వినియోగం కోసం నిర్వహించే కార్యక్రమంగా భావించరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యార్థులకు వాస్తవంగా స్వీయ రక్షణ నైపుణ్యాలు అందుతున్నాయా లేదా పరిశీలించాలని, శిక్షణా సామగ్రి, ఇతర వసతులను సమర్థవంతంగా వినియోగించి కార్యక్రమాన్ని ప్రయోజనకరంగా నిర్వహించాలని సూచించారు. పాఠశాలలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా, సక్రమంగా నిర్వహిస్తూ విద్యార్థులకు ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం కల్పించాలని ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులు పరస్పరం తమ అనుభవాలు, ఉత్తమ విధానాలను పంచుకుని, ఒక పాఠశాలలో విజయవంతమైన కార్యక్రమాలను ఇతర పాఠశాలల్లోనూ అమలు చేసేలా సహకారం పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ (అండర్ ట్రైనీ) సాయి శివాని తదితరులు పాల్గొన్నారు.

## మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చందానగర్‌లో ప్రత్యేక ప్రదర్శన

**- 14 ఆగస్టు నుండి 24 ఆగస్టు 2026 వరకు**




శేరిలింగంపల్లి,ఆగస్ట 14: విజన్ ఆంధ్ర : మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చందానగర్ షోరూమ్‌లో "ఆర్టిస్ట్రీ" బ్రాండెడ్ జువెలరీ షోను నిర్వహిస్తోంది.ఈ ప్రదర్శనలో భాగంగా బంగారు ఆభరణాలు మరియు జాతి రత్నాభరణాలను ప్రదర్శిస్తోంది.అత్యాధునిక కళానైపుణ్యంతో రూపొందించిన ఈ ఆభరణాలు ప్రత్యేకమైన కలెక్షన్‌తో ఆకట్టుకోనున్నాయి.నగిషీ చెక్కిన ప్రతి ఆభరణం తయారైన వారి అనుభవం, కళాత్మకతకు నిదర్శనంగా నిలుస్తూ,ఈ షోకు "ఆర్ట్ ఇన్ ఎవ్రీ జెవెల్ "అనే ప్రత్యేకతను కల్పిస్తోంది.ఈ ఆర్టిస్ట్రీ షోను ముఖ్య అతిథులు సీరియల్ యాక్టర్ శోభా శెట్టి,వినియోగదారులు,శ్రేయోభిలాషులు మరియు మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రతినిధుల సమక్షంలో ప్రారంభించారు.ఆర్టిస్ట్రీ షోలో ప్రత్యేక ఆకర్షణలుగా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ వారి బ్రాండెడ్ సమాహారం "మైన్" ధృవీకరించిన వజ్రాభరణాలు, వివాహం మరియు పార్టీ సందర్భాల కోసం "ఎరా"అనెస్ట్ వజ్రాలతో కూడిన వివిధ శ్రేణి,"ప్రిఫెక్ట్" జాతిరత్నాభరణాల సముదాయం,"ఎలిత్" హస్తకళా నైపుణ్యంతో తయారైన ఆభరణాలు,"జోయల్"ఆధునిక డిజైన్లతో తీర్చిదిద్దిన ఆభరణాలు,"డైమన్" భారతీయ ఫ్యాషన్ సంప్రదాయం వ్యక్తం చేసే ఆభరణాలు,అలాగే చిన్నారుల కోసం"స్టార్లెట్" పిల్లల ఆభరణాలు సమకూర్చారు.ఈ ప్రత్యేక ప్రదర్శన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ చందానగర్ షోరూమ్‌లో 14 ఆగస్టు నుండి 24 ఆగస్టు 2026 వరకు నిర్వహించబడుతుంది. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లోని ఈ బ్రాండెడ్ కలెక్షన్ తమ వినియోగదారులకు 12 నాణ్యమైన వాగ్దానాలను అందిస్తుంది.ఖచ్చితమైన తయారీ ధర, రాళ్ల బరువు,నికర బరువు మరియు ఆభరణాల రాళ్ల విలువతో కూడిన పారదర్శక ధరల పట్టిక,ఆభరణాలకు జీవితకాల ఉచిత నిర్వహణ,ప్రతి బంగారు ఆభరణాన్ని తిరిగి విక్రయించేటప్పుడు బంగారానికి 100 శాతం విలువ మరియు బంగారం మార్పిడిపై ఉన్నత్య తరుగుదల,వజ్రాభరణాల మార్పిడిపై 100 శాతం విలువ, మూడు శాతం బి.ఏ.ఎస్.హాల్‌మార్క్‌తో ధృవీకరించబడిన స్వచ్ఛమైన (హ్ యు ఐ డి)బంగారం,అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా 28-పాయింట్ల నాణ్యత పరీక్షలు నిర్వహించిన వజ్రాలు మరియు జివా ధృవీకరించిన వజ్రాభరణాలు వంటి ప్రత్యేక హామీలను అందిస్తోంది.అదనంగా,బైబ్యాక్ గ్యారెంటీ, నాణ్యతను తనిఖీ చేయడానికి క్యారెట్ ఎనలైజర్, జీవితకాల నిర్వహణ మరియు బాధ్యతాయుతమైన మూలాల నుండి బంగారం సేకరణ వంటి వాగ్దానాలను కూడా మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ అందిస్తోంది.

# రోగులకు నాణ్యమైన వైద్యమందించాలి

**- వనపర్తి కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశం**

**- ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ**



వనపర్తి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14 (విజన్ ఆంధ్ర) : ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్య సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు. వనపర్తి పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిని శుక్రవారం ఆయన ఆకస్మికంగా సందర్శించి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, మౌలిక వసతులను పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జ్వరంతో బాధపడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మలేరియా, డెంగ్యూ పరీక్షలు తప్పనిసరిగా చేయాలని, అలాగే టీబీ పరీక్షలు కూడా పెంచాలని సూచించారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలు, డ్యూటీ డాక్టర్ల గది, స్ట్రెచర్లు, వీల్‌చైర్ల వినియోగాన్ని పరిశీలించారు. దివ్యాంగుల ప్రత్యేక గుర్తింపు కార్డుల (యూడీఐడీ) కేంద్రంలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. సీటీ స్కాన్ కేంద్రం వద్ద రోగుల సహాయకుల కోసం షెడ్డు ఏర్పాటు చేయాలని, ఆసుపత్రి మరమ్మతులు, అదనపు సౌకర్యాలు, వైద్య పరికరాల అవసరాలపై నివేదిక సమర్పించాలని చెప్పారు.

పాముకాటు మరణంపై సీరియస్

మదనాపురం మండలంలో ఇటీవల పాముకాటు కారణంగా ఒక బాలుడు మరణించిన ఘటనపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై పూర్తి నివేదిక సమర్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలో పాముకాటు వల్ల ఒక్క మరణం కూడా సంభవించడానికి వీల్లేదని తేల్చిచెప్పారు. బాధితులు అత్యవసరంగా వస్తే వెంటనే చికిత్స అందించి, సంబంధిత ఇంజెక్షన్లు ఇచ్చి ప్రాణాలు కాపాడాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ సూపరింటెండెంట్ చంద్రమోహన్, వైద్య అధికారులు జావేద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 15న మహబూబ్ నగర్ లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం

మహబూబ్ నగర్ ఆగస్టు 14 విజన్ ఆంధ్ర ప్రతినిధి: ఆగస్టు 15, 2026న 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా మంజూరైన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. ఇందులో భాగంగా మహబూబ్ నగర్ జిల్లాలో కూడా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు జిల్లా పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నేడు ఆగస్టు 15 న మధ్యాహ్నం 2:00 గంటలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్ ,పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు ప్రజాప్రతినిధులు, అధికారులు, అర్హులైన లబ్దిదారులు హాజరుకానున్నారు. అదేవిధంగా, అర్హులైన లబ్దిదారులకు కూడా కార్యక్రమం గురించి సమాచారం అందించి, వారు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు మరియు లబ్దిదారుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు

## 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్న రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

మహబూబ్ నగర్ ఆగస్టు 14 విజన్ ఆంధ్ర ప్రతినిధి: మహబూబ్‌నగర్ జిల్లాలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించనున్నారు. జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో ఉదయం 9.30 గంటలకు రాష్ట్ర ఎక్సైజ్ , పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. జాతీయ పతాకావిష్కరణ, గౌరవ వందనం అనంతరం 9.32 నుంచి 9.45 గంటల వరకు పోలీస్ కవాతు నిర్వహిస్తారు. ఉదయం 9.45 నుంచి 10.15 గంటల వరకు మంత్రి స్వాతంత్ర్య దినోత్సవ సందేశం ఇవ్వనున్నారు. 10.15 నుంచి 10.20 గంటల వరకు స్వాతంత్ర్య సమరయోధుల పరిచయం, సన్మానం, 10.20 నుంచి 10.50 గంటల వరకు విద్యార్థుల చే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 10.50 నుంచి 11.20 గంటల వరకు వివిధ ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాల శకటాల ప్రదర్శన, 11.20 నుంచి 11.40 గంటల వరకు ప్రశంసా పత్రాల పంపిణీ జరుగుతుంది. అనంతరం 11.40 నుంచి 11.50 గంటల వరకు స్టాళ్లను సందర్శిస్తారు. 11.50 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు హై టీతో కార్యక్రమం ముగియనుంది. జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా కోరారు.

# తాగునీటి సమస్యలపై అప్రమత్తంగా ఉండాలి

**-ప్రతి గ్రామం, వార్డులో తాగునీటి సమస్యలను గుర్తించి పరిష్కరించాలి**

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు-14(విజన్ ఆంధ్ర) : జిల్లాలో ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో తాగునీటి సరఫరా, సమస్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామం, వార్డులో తాగునీటి సరఫరా పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్యలను గుర్తించాలని సూచించారు. అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలన్నారు. గ్రామాలు, వార్డుల వారీగా నీటి సరఫరా పరిస్థితి, ఎదురవుతున్న సమస్యలు, చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి అందించాలని ఆదేశించారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన తాగునీరు అందేలా నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. నీటి నాణ్యతను ఎప్పటికప్పుడు పరీక్షిస్తూ, లోపాలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలోనే సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. తాగునీటి సరఫరాకు సంబంధించిన సమస్యలను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించి, క్షేత్రస్థాయి పరిస్థితులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మిషన్ భగీరథ ఇంట్రా ఈఈ గంగాధర శ్రీనివాస్,మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ పూర్ణచందర్, ఏఈ లు,సంబంధిత అధికారులు తదితరులు ,పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటితో పేదల సొంతింటి కల సాకారం

***నూతన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న తహసీల్దార్ ఎన్ జ్యోతి,సర్పంచ్ మంజుల బడేసాబ్ యాదవ్***



అయిజ ఆగస్టు 14 (విజన్ ఆంధ్ర) : పేదలు సొంతింటి కలను ఇందిరమ్మ పథకంతో సాకారం చేసుకుంటున్నారని ఈడిగోనిపల్లి సర్పంచ్ మంజుల బడేసాబ్ యాదవ్ పేర్కొన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం ఈడిగోనిపల్లి గ్రామంలో ఇందిరమ్మ గృహప్రవేశం కార్యక్రమంలో తహశీల్దార్ జ్యోతి, గ్రామ సర్పంచ్ మంజుల బడేసావ్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఎన్ జ్యోతి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటితో పేదల సొంతింటి కల సాకారం అయిందని అన్నారు.నిరుపేదల సంక్షేమం కోసం ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. సర్పంచ్ మంజుల బడేసాబ్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్ ఏ సంపత్ కుమార్ కృషితో పేదలు సొంతిళ్లు నిర్మించుకుంటున్నారని సర్పంచ్ పేర్కొన్నారు. నిరుపేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశపెట్టిందని, అందులో ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత కరెంటు, ఇందిరమ్మ ఇల్లు, రైతుబంధు పథకాలు ఇస్తున్నారని అన్నారు. గ్రామ ప్రజల తరఫున తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికర ప్రతినిధి మాస్టర్ శేక్షావలి ఆచారి, కాంగ్రెస్ నాయకులు మధు సూదన్ రెడ్డి, సంకపురం రాముడు, సర్పంచులు రాజీవ్ స్వామి, భీందాస్, జనార్ధన్, తాయప్ప, డీలర్ ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా..



సూర్యాపేట ఆగస్టు 14:(విజన్ ఆంధ్ర) : వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని 7వ వార్డు కౌన్సిలర్ ఈద ప్రవీణ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం 7వ వార్డులో డ్రైనేజీ కాలువ నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. వార్డులో డ్రైనేజీ సమస్యతో స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కాలువ నిర్మాణానికి చర్యలు చేపట్టారు.డ్రైనేజీ కాలువ నిర్మాణం పూర్తయితే మురుగు నీరు నిలిచిపోకుండా సక్రమంగా ప్రవహించడంతో పాటు పరిసరాల పరిశుభ్రత మెరుగుపడుతుందని స్థానికులు తెలిపారు. చాలాకాలంగా ఉన్న సమస్యకు పరిష్కారం లభించడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ ఈద ప్రవీణ్ మాట్లాడుతూ 7వ వార్డు అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. డ్రైనేజీ కాలువ నిర్మాణ పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.కాలువ నిర్మాణ పనులు ప్రారంభం కావడంతో స్థానికులు కౌన్సిలర్ ఈద ప్రవీణ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు ధైద కృష్ణ,విష్ణు స్వరూప్,గౌస్,పెద్ది వెంకన్న,మీసాల వెంకన్న,కృష్ణ, పిడమర్తి కళ్యాణ్,బ్రహ్మ చారి, హుస్సేన్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

# భార్య భర్తల హత్య కేసులో కానిస్టేబులే హంతకుడు..



సూర్యాపేట ఆగస్టు 14:(విజన్ ఆంధ్ర) : సూర్యాపేట జిల్లా మోతె పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన భార్యాభర్తల జంట హత్యల కేసును పోలీసులు కేవలం 24 గంటల్లోనే విజయవంతంగా ఛేదించారు.శుక్రవారం జిల్లా ఎస్పీ నరసింహ ఎస్పీ కార్యాలయంలో కేసు వివరాలు వెల్లడించారు.కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, మునగాల సీఐ రామకృష్ణ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మోతె పీఎస్ కానిస్టేబుల్ షరీఫ్, మరో నిందితుడు సుందర్ కలిసి డబ్బుల వివాదంతో ఈ హత్యలకు పాల్పడ్డారు. బాధితులను గొర్రెల లోన్ ఇప్పిస్తామని నమ్మించి పొలంలోకి తీసుకెళ్లి గుడబండతో తలపై బాది దారుణంగా చంపేశారు. సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించి అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ కేసులో అత్యంత ప్రతిభ కనబరిచిన సూర్యాపేట డీఎస్పీ ప్రసన్న కుమార్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ శివ కుమార్, ఎస్సై లచ్చిరెడ్డి, సీసీఎస్ ఎస్సైలు సాయిరాం, హరికృష్ణలను ఎస్పీ అభినందించారు.

# గట్టు ఎత్తిపోతల సామర్థ్యం 3 టీఎంసీలకు పెంపు

**- రూ. 1,781 కోట్లతో ప్రాజెక్ట్ రీడిజైన్ ఆమోదం**

**- సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, రైతులు**



గద్వాల ఆగస్టు 14 (విజన్ ఆంధ్ర బ్యూరో) : హైదరాబాదులో క్యాబినెట్ సమావేశం నందు గద్వాల నియోజకవర్గ సంబంధించిన నల్ల సోమనాద్రి గట్టు ఎత్తిపోతల పథకం నీటి నిల్వ సామర్థ్యాన్ని 1.3 టీఎంసీల నుంచి 3 టీఎంసీలకు పెంచుతూ, ఇందుకు రూ. 1,781 కోట్ల నిధులను మంజూరు చేస్తూ రాష్ట్ర క్యాబినెట్ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం పట్ల స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ప్రాజెక్ట్ పనులను త్వరితగతిన పూర్తి చేసి రైతులకు సాగునీరు అందిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి ఎమ్మెల్యే రైతులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ రైతులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ గట్టు ఎత్తిపోతల ప్రాజెక్ట్ సామర్థ్యం పెంపుతో గద్వాల నియోజకవర్గం లోని ప్రతి ఎకరానికీ సాగునీరు అంది ప్రాంతం సస్యశ్యామలం కానుందని పేర్కొన్నారు. దశాబ్దాలుగా సాగునీటి కోసం ఎదురుచూస్తున్న ప్రాంత రైతాంగానికి ఈ నిర్ణయం సరికొత్త భరోసానిచ్చిందని తెలిపారు. రైతుల చిరకాల వాంఛను నెరవేరుస్తూ నిధులు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి , నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి , ఉమ్మడి జిల్లా మంత్రి జూపల్లి కృష్ణారావు కి, వాకిటి శ్రీహరి కి ఎమ్మెల్యే రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం మార్కెట్ యార్డు చైర్మన్ నల్ల హనుమంతు, సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, గట్టు మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు ఉరుకుందు, కేటి దొడ్డి వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, సింగల్ విండో డైరెక్టర్ రఘుకుమార్ శెట్టి, కేటి దొడ్డి మండల యూత్ ప్రెసిడెంట్ మల్లేష్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# దళిత వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం విడనాడాలి..



సూర్యాపేట ఆగస్టు 14:(విజన్ ఆంధ్ర) : దళిత వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం విడనాడాలని డిసిసి అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య అన్నారు.శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద ఏఐసీసీ పిలుపు మేరకు సత్యాగ్రహ దీక్ష ను మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత తో పాటు కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎన్నికల సమావేశంలో పాల్గొన్న అనంతరం ఆ ప్రాంతాన్ని నీటితో శుద్ధి చేశారంటూ వచ్చిన ఘటనను ఆయన తీవ్రంగా ఖండించారు. ఒక దళిత నాయకుడు కార్యక్రమానికి హాజరైనందుకే ఆ ప్రాంతాన్ని అపవిత్రమైందని భావించడం దళితులను అవమానించడమేనని అన్నారు.దళితులు, బడుగు బలహీన వర్గాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న పార్టీ ఏదైనా ఉంటే అది బీజేపీనేనని ఆరోపించారు. మల్లికార్జున ఖర్గే పేద కుటుంబంలో పుట్టి అంచెలంచెలుగా ఎదిగి ఏఐసీసీ అధ్యక్షుడి స్థాయికి చేరుకున్నారని తెలిపారు. దేశంలో అనేక సామాజిక సంస్కరణలు తీసుకొచ్చి అణగారిన వర్గాల అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేసిందన్నారు.సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ దళిత, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలుస్తోందని అన్నారు.ఖర్గేను అవమానించేలా వ్యవహరించిన కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం వెంటనే ఆయనకు, దేశంలోని దళిత వర్గాలందరికీ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, దళిత వ్యతిరేక విధానాలను ప్రజలు గమనించాలని కోరారు.రాబోయే ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ పార్టీని, రాహుల్‌గాంధీ నాయకత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బీజేపీ ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు.ఏఐసీసీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో సత్యాగ్రహ దీక్షలు, నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి పౌరుడు ఈ ఘటనను ఖండించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వెలుగు వెంకన్న, జిల్లా యువజన అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, మాజీ పట్టణ అధ్యక్షుడు అంజద్ ఆలీ, కౌన్సిలర్లు గుణగంటి హేమ సతీష్, నాగుల వాసు, కొనతం రాజేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కోశాధికారి కక్కిరేణి శ్రీనివాస్, జిల్లా, పట్టణ కాంగ్రెస్ నాయకులు,యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైష్ణవి స్మార్ట్ స్కూల్ యాజమాన్యం పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

## డీఈఓ కి వినతి పత్రం అందజేసిన విద్యార్థి సంఘాల నాయకులు



గద్వాల ఆగస్టు 14 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ చౌరస్తాలోని 22 మంది విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడిన వైష్ణవి స్మార్ట్ స్కూల్ యొక్క గుర్తింపును రద్దు చేయాలని, ఆ స్కూల్ యజమాని పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డీఈఓ కార్యాలయం ముందు మౌన దీక్ష చేశారు. అనంతరం డిఇఓ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా బీఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ 22 మంది విద్యార్థుల జీవితాలు నాశనం చేసిన వైష్ణవి స్మార్ట్ స్కూల్ యొక్క గుర్తింపును రద్దు చేయాలి డిమాండ్ చేశారు.అకాడమిక్ ఇయర్ 2024-2025 లో పాస్ అయినారు కానీ ఇంతవరకు మెమోలు ఇవ్వకుండా ఒక సంవత్సరం ఆ విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేసిన యజమాన్యం పైన కఠినమైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డీఈవో ని కోరారు.మా పిల్లల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేశారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. జూన్ 3, 2026 న తల్లిదండ్రులు ప్రజావాణిలో డీఈఓ కి ఫిర్యాదు చేసిన కూడా ఇంతవరకు చర్యలు తీసుకోకపోవడం బాధాకరం ఇది దుర్మార్గం అని అన్నారు.ఆ స్కూల్ యజమాన్యం పైన ఎందుకు చర్యలు తీసుకోలేదు అధికారులు చెప్పాలని డిమాండ్ చేసారు. జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి ఆ స్కూలు పై కఠినమైన చర్యలు తీసుకోవాలని,లేని పక్షంలో అన్ని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరిస్తూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, ఏఐఎస్ఎఫ్. జిల్లా అధ్యక్షుడు భరత్, డివిజన్ కమిటీ అధ్యక్షుడు గంగాధర్,యుఎస్ఎఫ్ఐ.రాష్ట్ర సహాయ కార్యదర్శి వామన్ పల్లి రంగస్వామి,పిడిఎస్ యు. నాయకులు చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయాలు ఆధ్యాత్మిక నిలయాలు - ఎ బి రవీందర్ రెడ్డి

**- శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవ ఆహ్వాన కర పత్రిక ఆవిష్కరణ**

**- 22 నుంచి శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు**

మల్కాజిగిరి, ఆగస్ట్ 14,(విజన్ ఆంధ్ర): ఆలయాలు ఆధ్యాత్మిక నిలయాలు అని ఆనంద్ బాగ్ లోని శ్రీ లక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎ బి రవీందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆలయ ఆవరణలో బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను ఆయన ఆవిష్కరించారు. అనంతరం బ్రహ్మోత్సవాల కార్యక్రమ విశేషాలను ఆయన వివరించారు. స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 22 నుండి 26 వ తేది వరకు ఐదు రోజుల పాటు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా స్వామివారి బ్రహ్మోత్సవాలు అత్యంత ఘనంగా నిర్వహించేందుకు అన్ని ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఇందులో భాగంగా 22వ తేదీ శనివారం కోయిల అల్వార్ తిరుమంజనం, అదే రోజు సాయంత్రం 5 గంటలకు విష్ణు సహస్రనామ పారాయణం, పల్లకి సేవ, స్వస్తి వాచకం, శ్రీ విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవా చనం, రక్షాబంధనం , ఋత్వీక్వరణం, మృత్సం సంగ్రహం, అంకురార్పణ, ధ్వజపటాదివాసం,ఆరగింపు, మంగళాశాసనం, తీర్థ ప్రసాద గోష్ఠి నిర్వహించ నున్నట్లు చెప్పారు. 23న ఆదివారం గరుడ హోమం, 24 న సోమవారం 10 గంటలకు ఎదుర్కోళ్ళు, అనంతరం స్వామివారి కళ్యాణ మహోత్సవం ఉంటాయన్నారు. సాయం త్రం 6 గంటలకు హనుమత్ సేవ రథోత్సవం, 25 న మంగళవారం సుదర్శన హోమం,మహా పూర్ణా హుతి, చక్రస్నానం, వసంతో త్సవం, మహాకుంభ సంప్రో క్షణ, అనంతరం ఆరగింపు, మంగళా శాసనము, తీర్థ ప్రసాద గోష్ఠి,సాయంత్రం శ్రీ పుష్పయాగం, ద్వాదశారా ధన, సప్తావర్ణాలు, ధూపోశ త్సవం,డాలోత్సవం,దర్బార్ సేవ, తీర్థ ప్రసాద గోష్ఠి తదితర కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. 26న బుధవారం ఉత్సవాంత స్నపనం, అరవణి కైంకర్యం, ఆరగింపు, మంగళా శాసనము, ఆచార్య ఋత్విక్ సన్మానం ,తీర్థ ప్రసాద గోష్ఠి నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణా చార్యులు మాట్లాడుతూ, ఆలయంలో పాంచరాత్ర ఆగమం ప్రకారం పూజాది కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు చెప్పారు. గరుడ హోమం ఈ ఆలయంలో చాలా విశేషం. సంతానం లేని వారు ఇక్కడ గరుడ హోమంలో పాల్గొని స్వామి వారి ప్రసాదం స్వీకరిస్తే సంతా నం కలుగుతుంది. కళ్యా ణోత్సవం ఎంతో ప్రత్యేకత సంతరించుకుంద న్నారు. కావున భక్తులు అందరూ బ్రహ్మోత్సవాలకు హాజరై స్వామివారి ఆశీస్సు లు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు డా. తులసి వెంకట రమణా చార్యులు, ఆలయ జూనియర్ అసిస్టెంట్ సంద్ర సుధాకర్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు ఉమేష్ సింగ్, రాందాస్ సంతోష్, మాజీ సభ్యులు హేమంత్ కుమార్, గణేష్ (కన్నా), రవీంద్ర రెడ్డి, భక్తులు జి వి గాంధీ, కృష్ణరెడ్డి, జీడి సంప త్, ఎస్. రాజు, వెంకటా చారి, సూర్యకుమారి, రమేష్, శారద తదితరులు పాల్గొన్నారు.



# ఆర్థిక ఫలితాలు ప్రకటించిన ఎన్.హెచ్.సీ ఫుడ్స్ లిమిటెడ్

NHC Foods limited

హైదరాబాద్, ఆగస్ట్ 14 (విజన్ ఆంధ్ర) : ప్రభుత్వ గుర్తింపు పొందిన త్రీ-స్టార్ ఎక్స్‌పోర్ట్ హౌస్, ఆహార శుద్ధి సంస్థ ఎన్.హెచ్.సీ ఫుడ్స్ లిమిటెడ్ 2027 ఆర్థిక సంవత్సరం మొదటి త్రై త్రైమాసికంలో భారీ వృద్ధిని నమోదు చేసినట్లు ఎన్.హెచ్.సీ ఫుడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ సత్యం శిరీష్‌చంద్ర జోషి శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఏకీకృత ఆదాయం 234.54 శాతం పెరిగి రూ.369.69 కోట్లకు, నిర్వహణ లాభం 512.43 శాతం పెరిగి రూ.21.29 కోట్లకు, ఏకీకృత లాభం 919.81 శాతం పెరిగి రూ.16.99 కోట్లకు చేరాయని తెలిపారు. బేసిక్ ఈపీఎస్ రూ.0.03 నుంచి రూ.0.26కు పెరిగిందన్నారు. దేశీయ, అంతర్జాతీయ మార్కెట్లలో విస్తరణతో పాటు ఉత్పత్తుల శ్రేణి, నిర్వహణ సామర్థ్యాలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు.

# చలో ఢిల్లీ...... పోస్టర్ ఆవిష్కరణ

**- ఏఐటియుసి ఎల్బీనగర్ నియోజకవర్గం సమితి**



ఎల్బీనగర్, ఆగస్టు 14 (విజన్ ఆంధ్ర): తెలంగాణ రాష్ట్రంలో మలిదశ ఉద్యమానికి వేదిక అయినటువంటి ఎల్బీనగర్ ప్రాంతంలోని కార్మికుల, కర్షకుల హక్కుల సాధనకై ఏఐటియుసి నిరంతరం పోరాటం సాగిస్తుందని ఏఐటియుసి మున్సిపల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఎల్బీనగర్ నియోజకవర్గం కార్యదర్శి ఎం మద్దిలేటి స్పష్టం చేశారు. ఈ మేరకు ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేట న్యూ నాగోల్ లోని సిపిఐ అనుబంధ ప్రజా సంఘాల కార్యాలయం చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మద్దిలేటి మాట్లాడుతూ.... దేశవ్యాప్తంగా కార్మికులను, కర్షకులను, రైతులను, వ్యవసాయ కూలీలను, యువకులను విద్యార్థులను, మహిళలను అన్ని రంగాల శ్రమజీవులను సమీకరించి సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రామ్ లీలా మైదానంలో కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా చేపట్టి నిరసనను జయప్రదం చేయాలని కోరారు. ప్రధానంగా ఉపాధి కల్పించాలి, ధరలు పెరగదాలను అరికట్టాలి, ప్రజా రంగ సంస్థలను కాపాడాలి, కార్మిక, రైతు, పేదలను హక్కులు కాపాడాలి, విద్యా, వైద్యం, సంక్షేమంపై ప్రభుత్వం బాధ్యత వహించాలన్నారు. మతోన్మాదం ప్రభుత్వం నుండి దేశాన్ని కాపాడుదాం, దేశ ప్రజల సమస్యల కోసం కేంద్రంపై బలమైన పోరాటం చేస్తామని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల గళాన్ని ఢిల్లీ వీధుల్లో వినిపిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ మోహన్ నగర్ శాఖ సిపిఐ సెక్రెటరీ ఉడుతల మల్లేష్ గౌడ్. కార్మికులు రాములమ్మ, సుక్కమ్మ, వెంకటమ్మ, సక్కుబాయి, శివకుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.


# స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి..



సూర్యాపేట ఆగస్టు 14:(విజన్ ఆంధ్ర) : స్వతంత్ర దినోత్సవ వేడుకలకు సంబంధించి సూర్యాపేట జిల్లా పోలీసు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నూతన పోలీస్ పరేడ్ గ్రౌండ్ నందు ఏర్పాట్లు జరుగుతున్నాయి.ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్పీ నరసింహ అధికారులతో కలిసి పరిశీలించారు. స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో నిర్వహించే పోలీస్ కవాతు రిహార్సల్స్ ను పరిశీలించారు.వేడుకలకు వచ్చే పౌరులకు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రజలు, పౌరులు పాల్గొనవచ్చని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వేణు మాధవ్ , డిఈఓ అశోక్, మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి,పట్టణ సీఐ వెంకటయ్య, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 17 నుంచి మండల స్థాయిలోనూ 'ప్రజావాణి'

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



వనపర్తి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 14 (విజన్ ఆంధ్ర) ప్రజల సమస్యలను స్థానికంగానే వేగంగా పరిష్కరించేందుకు ఆగస్టు 17 నుంచి ప్రతి సోమవారం మండల స్థాయిలోనూ 'ప్రజావాణి' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఒక ప్రకటనలో తెలిపారు. పారదర్శకత, జవాబుదారీతనంతో కూడిన పాలనను ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం ఈ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ప్రతి సోమవారం ఉదయం 10:00 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 గంట వరకు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి నోడల్ అధికారిగా వ్యవహరిస్తారు. తహసిల్దార్‌తో పాటు మండల స్థాయి అన్ని శాఖల అధికారులు ప్రజావాణికి తప్పనిసరిగా హాజరవుతారు. మండల ప్రజావాణి నిర్వహణకు అవసరమైన ప్రత్యేక పోర్టల్ సిద్ధం చేయడంతో పాటు సిబ్బందికి శిక్షణ, కేంద్రాల వద్ద కనీస వసతుల కల్పన పూర్తయ్యాయని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలు జిల్లా కేంద్రానికి రాకుండా ఈ మండల స్థాయి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఫిర్యాదులను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు.

# దివ్యాంగులకు ఉచిత సహాయ ఉపకరణాలు

**-ఆగస్టు 17న గోదావరిఖనిలోని ఆర్జీ-1 సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో శిబిరం**

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు–14(విజన్ ఆంధ్ర)ద: రామగుండం నియోజకవర్గంలోని దివ్యాంగులకు ఉచితంగా సహాయ ఉపకరణాలు అందించేందుకు అలీంకో సంస్థ సహకారంతో ప్రత్యేక నిర్ధారణ శిబిరం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఆగస్టు 17న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు గోదావరిఖనిలోని ఆర్జీ–1 సింగరేణి కమ్యూనిటీ హాల్‌లో శిబిరం జరుగుతుందని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. రామగుండం, పాలకుర్తి, అంతర్గాం ప్రాంతాలకు చెందిన దివ్యాంగులు మాత్రమే శిబిరానికి హాజరుకావాలని సూచించారు. శారీరక దివ్యాంగులకు బ్యాటరీ ఆపరేటెడ్ ట్రైసైకిళ్లు, మూడు చక్రాల రిక్షాలు, వీల్‌చైర్లు, చంక కర్రలు, చేతి కర్రలు తదితర సహాయ ఉపకరణాలను అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. బ్యాటరీ ట్రైసైకిల్‌కు కనీసం 80 శాతం శారీరక వైకల్యం, కాళ్లకు తీవ్ర వైకల్యం ఉండి, చేతులు సాధారణంగా పనిచేసే వారు అర్హులని పేర్కొన్నారు. బధిరులకు హియరింగ్ ఎయిడ్స్, అంధులకు ప్రత్యేక మొబైల్‌ఫోన్లు, చేతి కర్రలు, మానసిక దివ్యాంగులకు ప్రత్యేక కిట్లు అందించనున్నట్లు తెలిపారు. ఇతర సహాయ ఉపకరణాల కోసం కనీసం 40 శాతం లేదా అంతకంటే ఎక్కువ వైకల్యం కలిగి ఉండాలని, దరఖాస్తుదారుల వయస్సు 16 ఏళ్లకు తగ్గకుండా ఉండాలని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వార్షిక ఆదాయం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2.50 లక్షలకు మించకూడదని స్పష్టం చేశారు. శిబిరానికి వచ్చే వారు సదరం లేదా జిల్లా మెడికల్ బోర్డు/అప్పీలేట్ మెడికల్ బోర్డు జారీ చేసిన వైద్య ధ్రువీకరణ పత్రం, యూడీఐడీ కార్డు లేదా దాని దరఖాస్తు రసీదు, ఆధార్ కార్డు, ఇటీవల పొందిన ఆదాయ ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ ప్రతులను తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. వైకల్యం స్పష్టంగా కనిపించే ఫొటోలను కూడా వెంట తీసుకురావాలని తెలిపారు.యూడీఐడీ కార్డు లేని దివ్యాంగులు (https://www.swavlambancard.gov.in/?utm_sourceRchatgpt.com) ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని, దరఖాస్తు రసీదును శిబిరానికి తీసుకురావాలని కలెక్టర్ తెలిపారు.

# జిల్లాలో ఎరువులకు కొరత లేదు

**- రైతులకు అవసరమైన అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉంచాలి**

**- ప్రభుత్వ నిర్ణయించిన ధరకే ఎరువుల విక్రయాలు జరగాలి: కలెక్టర్ గరిమ అగ్రవాల్**



రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 14 (విజన్ ఆంధ్ర బ్యూరో): జిల్లాలో పంటల సాగుకు అవసరమైన ఎరువుల కొరత లేదని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. ఎరువుల సరఫరా, నిల్వలు, విక్రయాలు తదితర అంశాలపై శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్తో పాటు మార్క్‌ఫెడ్, మార్కెటింగ్, సహకార, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ శాఖల అధికారులతో ఎరువుల లభ్యతపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సాగుకు అవసరమైన అన్ని రకాల ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. పంటల సాగుకు అనుగుణంగా అవసరమైన ఎరువులను జిల్లాలోనే తగినంతగా నిల్వ చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ప్రభుత్వ నిర్ణయించిన ధరలకే ఎరువులు విక్రయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.వ్యవసాయ శాఖ అధికారులు తమ పరిధిలోని అన్ని ఎరువుల దుకాణాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలని, ఎరువుల నిల్వలు, ధరలు, విక్రయాలపై ప్రత్యేకంగా పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రకాశ్, జిల్లా సహకార శాఖ అధికారి రామకృష్ణ, మార్క్‌ఫెడ్ డీఎం హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షలో వివిధ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**-ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ల నుంచి దరఖాస్తుల స్వీకరణ**

**-జిల్లా విద్యాశాఖాధికారి జి.శారద**



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ఆగస్టు–14(విజన్ ఆంధ్ర) : సమగ్ర శిక్ష, తెలంగాణలో వివిధ పోస్టుల భర్తీకి అర్హత కలిగిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్ల నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి జి.శారద శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయంలో కోఆర్డినేటర్లు, అసిస్టెంట్ స్టాటిస్టికల్ కోఆర్డినేటర్ల పోస్టులకు, అలాగే జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం, ఎక్స్–ఆఫీషియో జిల్లా ప్రాజెక్టు అధికారి, సమగ్ర శిక్ష కార్యాలయాల్లో నిర్దేశిత కాలానికి ఫారిన్ సర్వీస్ నిబంధనల ప్రకారం డిప్యూటేషన్‌పై నియామకానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్, సమగ్ర శిక్ష కార్యాలయం, జిల్లా విద్యాశాఖాధికారుల కార్యాలయాలు, ఎక్స్–ఆఫీషియో జిల్లా ప్రాజెక్టు అధికారులు, సమగ్ర శిక్ష కార్యాలయాల్లో అసిస్టెంట్ కోఆర్డినేటర్ల పోస్టులకు ఓ.డి. ప్రాతిపదికన నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారుల కార్యాలయాల్లో జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ల పోస్టులకు కూడా ఓ.డి. ప్రాతిపదికన నియామకం చేపట్టనున్నట్లు వెల్లడించారు. అర్హతలు, విద్యార్హతలు, మార్గదర్శకాలు, నిబంధనలు, ఇతర పూర్తి వివరాలను పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్‌సైట్‌లో పరిశీలించాలని సూచించారు. ఆన్‌లైన్ దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 8న ప్రారంభమైందని, ఆగస్టు 17 చివరి తేదీ అని డీఈవో తెలిపారు. అర్హత కలిగిన ఆసక్తి గల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, స్కూల్ అసిస్టెంట్లు గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని ఆమె కోరారు.

# దుబ్బాక 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిలో హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశాన్ని దుబ్బాక శాసనసభ్యులు శ్రీ కొత్త ప్రభాకర్ రెడ్డి నిర్వహణ



దుబ్బాక విజన్ ఆంధ్ర : దుబ్బాకలోని వంద పడకల ఆసుపత్రిలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సమావేశం అనంతరం ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించిన ఎమ్మెల్యే రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. వైద్యులు, సిబ్బందితో మాట్లాడి రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఆసుపత్రిలోని మరుగుదొడ్లు, వార్డులు, పరిశుభ్రత నిర్వహణను పరిశీలించి అవసరమైన మెరుగుదల చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం వర్షాకాలం కొనసాగుతున్న నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన మందులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్యం అందించడం ప్రభుత్వ బాధ్యత అని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు స్పష్టం చేశారు.

# ప్రజా సమస్యల పరిష్కారంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం : ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



దుబ్బాక విజన్ ఆంధ్ర : దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని దీజ, ాజ, ా, మైనారిటీ హాస్టళ్లు, గురుకులాలు, రెసిడెన్షియల్ స్కూల్స్, ఐటీఐలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక పాఠశాలలు, రైతాంగ సమస్యలు, పెన్షన్లు, చేనేత కార్మికులు, 22`A భూముల సమస్యలు, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..విద్యా రంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. నియోజకవర్గంలోని అనేక హాస్టళ్లలో టాయిలెట్లు, కిటికీలు, తలుపులు, దుప్పట్లు వంటి కనీస వసతులు కూడా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికీ అనేక హాస్టళ్లు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని, రేషనలైజేషన్ పేరుతో గొప్పలు చెప్పుకోవడం తప్ప క్షేత్రస్థాయిలో ఎలాంటి మార్పు కనిపించడం లేదని విమర్శించారు. ాజ, దీజ, ా, మైనారిటీ విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటం ఆడుతోందన్నారు. రైతాంగ సమస్యలపై మాట్లాడుతూ రైతులు పంటలు సాగు చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నప్పటికీ యూరియా, ణూ ఎరువుల కొరతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రతిరోజూ వందలాది మంది రైతులు క్యాంపు కార్యాలయానికి వచ్చి తమ సమస్యలు చెబుతున్నారని, అవసరమైన సమయంలో ఎరువులు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. సాగునీటి సమస్యలు, కాల్వల మరమ్మతులు, వ్యవసాయానికి అవసరమైన మద్దతు కల్పించడంలో కూడా అధికారుల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ప్రజావాణి పేరుతో సమావేశాలు నిర్వహిస్తున్నామని చెప్పుకుంటున్న ప్రభుత్వం ప్రజల సమస్యలకు పరిష్కారం చూపడంలో మాత్రం పూర్తిగా విఫలమైందని అన్నారు. ప్రజల మధ్యకు వెళ్లి సమస్యలు తెలుసుకోవాల్సిన అధికారులు కార్యాలయాలకే పరిమితమవుతున్నారని విమర్శించారు. జిల్లా కేంద్రం సమీపంలోనే ఉన్నప్పటికీ ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. గ్రామీణ ప్రాంతాల్లో రోడ్ల పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందన్నారు. చిన్న వర్షానికే రహదారులు దెబ్బతిని గ్రామాల రాకపోకలు నిలిచిపోతున్నాయని, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు, వృద్ధులు ఆసుపత్రులకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. పెన్షన్ల విషయంలో ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటున్నప్పటికీ అర్హులైన లబ్ధిదారులకు న్యాయం జరగడం లేదన్నారు. గ్రామాల్లో అనేక మంది వృద్ధులు, ఒంటరి మహిళలు, ఇతర అర్హులైన వ్యక్తులు పెన్షన్ల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. గతంలో పెన్షన్లు పొందిన వారి స్థానంలో కొత్త అర్హులకు పూర్తిస్థాయిలో పెన్షన్లు మంజూరు చేయడం లేదని విమర్శించారు. దుబ్బాక నియోజకవర్గంలో వేలాది మంది చేనేత కార్మికులు చేనేత వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలకు అర్హత ఉన్నప్పటికీ అవసరమైన సర్టిఫికెట్లు అందక వారు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. చేనేత కార్మికులకు వెంటనే సర్టిఫికెట్లు జారీ చేసి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. 22–ూ భూముల సమస్యతో అనేక మంది రైతులు, భూ యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే తెలిపారు. తమ భూములను అమ్ముకోలేక, కొనుగోలు చేయలేక, అవసరమైన సమయంలో వినియోగించుకోలేక ప్రజలు నష్టపోతున్నారని అన్నారు. ఏళ్ల తరబడి ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పడం సరికాదని, ఈ సమస్యపై ప్రభుత్వం స్పష్టమైన విధానం తీసుకువచ్చి నిజమైన భూ యజమానులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో కూర్చొని పాలన సాగించడం కాకుండా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలతో మాట్లాడాలని ఎమ్మెల్యే సూచించారు. రైతు, విద్యార్థి, వృద్ధుడు, చేనేత కార్మికుడు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కార మార్గాలు చూపాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడం కంటే ప్రచారానికే కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని విమర్శించిన ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారు, విద్య, రైతాంగం, మౌలిక వసతులు, సంక్షేమ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి తక్షణ చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు..

**- జిల్లా కేంద్రంలో ఘనంగా తిరంగా ర్యాలీ**

**- ర్యాలీలో పాల్గొన్న మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ**



గద్వాల ఆగస్టు 14 (విజన్ ఆంధ్ర బ్యూరో) : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు విద్యార్థిని విద్యార్థులు శుక్రవారం మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ కాలేజ్ నుంచి పాత బస్టాండ్, కృష్ణవేణి చౌక్, రాజీవ్ మార్గ్, పాత బస్టాండ్ వరకు సాగిన తిరంగా ర్యాలీ( భారీ జాతీయ జెండా తో) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణమ్మ హాజరైనారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణమ్మ మాట్లాడుతూ ముందుగా దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు.హర్ ఘర్ తిరంగా పిలుపుతో దేశ వ్యాప్తంగా ప్రజలు జాతీయ జెండా ఇంటింటి పై ఎగురవేశారని అన్నారు.తిరంగా ర్యాలీలో భాగంగా జిల్లా కేంద్రాల్లో భారీగా ర్యాలీలు చేపట్టడం జరుగుతుందని, జిల్లా కేంద్రంలో నిర్వహించిన తిరంగా ర్యాలీ విజయవంతం చేసిన విద్యార్థులు,యువకులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.నేటితో స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు పూర్తి చేసుకుంటున్నారని, రేపటి మీ భవిష్యత్తు, ఈ దేశ భవిష్యత్తు మీ విద్యార్థులదే అని అన్నారు.కావున స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు.వికాసిత్ భారత్ లక్ష్యంతో ప్రధాని నరేంద్ర మోదీ పని చేస్తున్నారని,2047 నాటికి వికాసిత్ భారత్ లక్ష్యం నెరవేరాలని పిలుపునిచ్చారు. నేటి యువత, విద్యార్థులు ఉన్నత విద్యలు అభ్యసించి, ఉన్నతమైన స్థానంలో నిలవాలని సూచించారు.దేశ అభివృద్ధిలో అందరం భాగస్వామ్యం కావాలని,దేశ భక్తిని చాటుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.శత్రు దేశాలను మట్టి కరిపించాలంటే, దేశం ఆర్థిక అభివృద్ధి చెందాలంటే అందరం ఐక్యంగా ఉండాలని అన్నారు. దేశ సమగ్రత,ఐక్యత కోసం యువత కలసి ముందుకు నడవాలని ఈ సందర్భంగా ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామచంద్ర రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు, జిల్లా హర్ ఘర్ తీరంగా కన్వీనర్ మిర్జాపురం వెంకటేస్వరరెడ్డి, జిల్లా కోశాధికారి మిర్జాపురం రామచంద్ర రెడ్డి ,గద్వాల పోటీ చేసిన అభ్యర్థి బలిగేరా శివారెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్లు బండల వెంకట రాములు,క్రిష్ణ వేణి ,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ, కౌన్సిలర్లు మానస త్యాగరాజు,శాలన్న,చంద్ర శేఖర్,జిల్లా బిజెవైఎం అధ్యక్షుడు బాబుల్ రెడ్డి, జిల్లా మహిళ మోర్చా అధ్యక్షురాలు సమత గౌడ్, డాక్టర్లు, లాయర్లు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు హాజరై ర్యాలీని విజయవంతం చేశారు.

# ఆగస్టు 17వ తేదీ సోమవారం నుంచి మండల స్థాయిలో ప్రజావాణి


**- మండల ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువగా తీసుకెళ్లాలని**

**- జిల్లా అదనపు కలెక్టర్ బి.నర్సింగ్ రావు**




గద్వాల ఆగస్టు 14 (విజన్ ఆంధ్ర బ్యూరో) : ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు మండల ప్రజావాణి వ్యవస్థను సమర్థవంతంగా అమలు చేయాలని అదనపు కలెక్టర్ బి.నర్సింగ్ రావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడీఓసీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు మండల ప్రజావాణి నిర్వహణకు సంబంధించి జిల్లాలోని మండల స్థాయి ఆపరేటర్లు, ప్రజావాణి సూపరింటెండెంట్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యలను అక్కడికక్కడే వేగవంతంగా పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణి వ్యవస్థను మండల స్థాయికి విస్తరించిందన్నారు. ఇప్పటికే ప్రతి సోమవారం జిల్లా, డివిజన్ స్థాయిలలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తాజాగా మండల స్థాయిలో కూడా ప్రజావాణి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 17వ తేదీ సోమవారం నుంచి అన్ని మండల కేంద్రాలలోని ఎంపీడీవో కార్యాలయాలలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రజలకు మరింత చేరువగా తీసుకెళ్లాలని సూచించారు. మండల కేంద్రాల్లోనే వినతులు స్వీకరించి వారి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఇందువల్ల ప్రజలకు ప్రయాణ భారంతో పాటు సమయం, ఖర్చు ఆదా అవుతాయన్నారు. ప్రజల నుంచి అందే ప్రతి ఫిర్యాదును బాధ్యతగా స్వీకరించి,నిర్ణీత విధానాల ప్రకారం పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఫిర్యాదుల నమోదు సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, మండల స్థాయి ఆపరేటర్లు, ప్రజావాణి సూపరింటెండెంట్లు తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. ప్రజల సమస్యలను మండల స్థాయిలోనే స్వీకరించి అట్టి ఫిర్యాదులను సంబంధిత శాఖలకు వెంటనే పంపాలని సూచించారు. ప్రజావాణి నిర్వహణలో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఫిర్యాదుల పరిష్కార పురోగతిని ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లొ అప్‌డేట్ చేయాలని తెలిపారు. ప్రజలకు వేగవంతమైన సేవలు అందేలా మండల స్థాయి అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ శిక్షణలో డీఆర్డీఓ, ఈ– జిల్లా మేనేజర్లు సంబంధిత సిబ్బందికి ప్రజావాణి నిర్వహణ, ఫిర్యాదుల నమోదు, పరిష్కార ప్రక్రియ తదితర అంశాలపై మండల స్థాయి సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ ముషాయిదా బేగం, ఈడియం శివ, సూపరిడెంట్లు,ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు కాదుడ స్కాలర్‌షిప్‌లు కావాలి ఫీజు రీయింబర్స్‌మెంట్ కావాలి



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 14 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): విద్యార్థుల భవిష్యత్తును సంక్షోభంలోకి నెట్టివేస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ మరియు స్కాలర్‌షిప్‌ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రాజనీకాంత్, రాష్ట్ర కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ, రాష్ట్రంలో వేలాది మంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల కోసం ఎదురుచూస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు రూ.10,814 కోట్ల పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్య హక్కుగా ఉండాల్సిన సమయంలో విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులతో చదువులు కొనసాగించలేని పరిస్థితులు ఏర్పడటం దురదృష్టకరమని అన్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతో విద్యార్థులు కళాశాలల యాజమాన్యాల ఒత్తిళ్లు, వేధింపులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అలాగే విద్యార్థి వ్యతిరేకమైన జీఓ నంబర్ 7, 8, 9 మరియు డీటీబీ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ కారణంగా అనేక కళాశాలలు విద్యార్థుల సర్టిఫికెట్లు, మెమోలు నిలిపివేస్తున్నాయని, దీనివల్ల ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ విద్యార్థుల సర్టిఫికెట్లను నిలిపివేయరాదని, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం విడుదల చేయాల్సిన నిధుల కోసం విద్యార్థులను వేధిస్తున్న కళాశాలల యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలకు శాశ్వత పరిష్కారంగా ప్రభుత్వ డిగ్రీ, ఇంజినీరింగ్, ఇతర వృత్తి విద్యా కళాశాలలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి ప్రజా విద్యను బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఎస్ఎఫ్ఐ మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కార్తీక్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు భగత్, జిల్లా నాయకులు శ్యామ్, సంయుక్త కార్యదర్శి అరుణ్, జిల్లా కమిటీ సభ్యుడు సాయిచరణ్, నాయకులు కౌశిక్, భరత్, బాలు, వినయ్, కర్ణాకర్, ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ ఐటీలో ఘనంగా 22వ ఓరియంటేషన్ డే

**- ఏఐపై పట్టు సాధించాలి : మల్లారెడ్డి**



(మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 14 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): కండ్లకోయలోని సీఎంఆర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (సీఎంఆర్ఐటీ)లో 202627 విద్యా సంవత్సరానికి కొత్తగా చేరిన మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థుల కోసం 22వ ఓరియంటేషన్ ప్రోగ్రామ్ ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ, సీఎంఆర్ఐటీలో చదివిన పలువురు విద్యార్థులు దేశ, విదేశాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. కొత్త విద్యార్థులు నాలుగేళ్లలో మంచి ప్లేస్‌మెంట్స్ సాధించి ఉన్నత శిఖరాలకు చేరాలని ఆకాంక్షించారు. భవిష్యత్ ఏఐదేనని, విద్యార్థులు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై పట్టు సాధించాలని సూచించారు. సీఎంఆర్ గ్రూప్ సెక్రటరీ డా. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ తల్లిదండ్రులు నెలకోసారి కళాశాలకు వచ్చి పిల్లల అటెండెన్స్, అకడమిక్ పనితీరును తెలుసుకోవాలని సూచించారు. సీఈఓ అభినవ్ రెడ్డి విద్యార్థులు వినూత్న ఆలోచనలతో స్టార్టప్‌ల వైపు అడుగులు వేయాలని అన్నారు. అతిథులు ప్రతిష్య శర్మ, ప్రతుష్ మేత,ఇన్ఫోస్కో ఇండియా హెచ్ఆర్ హెడ్ విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి మంచి ఉద్యోగాలు సాధించాలని సూచించారు. సీఎంఆర్ఐటీ డైరెక్టర్ డా. జంగారెడ్డి కష్టపడి పనిచేస్తే జీవితంలో ఏదైనా సాధించవచ్చని, తల్లిదండ్రులు పిల్లలను సవాళ్లను ఎదుర్కొనేలా తీర్చిదిద్దాలని అన్నారు. ఫ్రెష్‌మెన్ ఇంజినీరింగ్ హెచ్ఓడీ డా. రాధాకృష్ణ రెడ్డి విద్యార్థులు పాటించాల్సిన నియమ నిబంధనలు, క్రమశిక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల హెచ్ఓడీలు, డీన్లు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ హైస్కూల్‌లో ఘనంగా ఇన్వెస్టిచర్ వేడుక

**- విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించాలి చ. సౌజన్య,**




మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆగస్టు 14 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): గాజులరామారం సీఎంఆర్ హైస్కూల్‌లో విద్యార్థుల నాయకత్వ ప్రతిభను ప్రోత్సహించే ఇన్వెస్టిచర్ వేడుక ఘనంగా నిర్వహించారు. నూతనంగా ఎన్నికైన విద్యార్థి నాయకులకు ఈ సందర్భంగా బాధ్యతలను అధికారికంగా అప్పగించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల డైరెక్టర్ చ. సౌజన్య, హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. పాఠశాల ప్రిన్సిపాల్ కె. ఉదయ, క్రాంతి, వైస్ ప్రిన్సిపాల్ పి. మోహనరావు,పాల్గొని నూతన విద్యార్థి నాయకులకు శు భాకాంక్షలు తెలిపారు. విద్యార్థి నాయకులకు బ్యాడ్జీలు ధరింపజేసి, వివిధ బాధ్యతలను అప్పగించారు. అనంతరం వారు విధి నిర్వహణ ప్రమాణ స్వీకారం చేశారు. పాఠశాల నియమాలను పాటిస్తూ, తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచి, పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులు క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావం, బాధ్యతాయుత ప్రవర్తన, సమిష్టి కృషి,వంటి విలువలను అలవర్చుకోవాలని పాఠశాల యాజమాన్యం సూచించింది. అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించింది. ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో నాయకత్వ స్ఫూర్తిని నింపింది.

# ప్రభుత్వ పాఠశాలకు అండగా సదరన్ ల్యాండ్ హెల్త్ కేర్

- బోడుప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేదిక పైకప్పు ప్రారంభం..
- 350 మంది విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తుల పంపిణీ
- అభినందించిన మాజీ జడ్పీటీసీ మంద సంజీవరెడ్డి



బోడుప్పల్, ఆగస్టు 14 (విజన్ ఆంధ్ర): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని మాజీ జడ్పీటీసీ,బోడుప్పల్ నగర బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి కోరారు. శుక్రవారం బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని బోడుప్పల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సదరన్ ల్యాండ్ హెల్త్ కేర్ సంస్థ సహకారంతో పాఠశాల వేదికకు ఏర్పాటు చేసిన పైకప్పును ప్రారంభించి, 350 మంది విద్యార్థినీ విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సదరన్ ల్యాండ్ హెల్త్ కేర్ సంస్థ వైస్ ప్రెసిడెంట్ అనిల్ నిరంగల్ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ మేరకు మంద సంజీవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువుతున్నారని, వారి అవసరాలను గుర్తించి సేవా సంస్థలు, దాతలు ముందుకు రావడం అభినందనీయమన్నారు. విద్యతో పాటు క్రీడల్లోనూ విద్యార్థులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ కుమార్,నగర బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మీసాల కృష్ణ,నాయకులు కొత్త చక్రపాణి గౌడ్,బందారపు శ్రీధర్ గౌడ్,ఎల్లగొని శ్రీహరి గౌడ్, సంతోష్ రెడ్డి,సామల మనోహర్ రెడ్డి, ఉప్పరి విజయ్,మైసగళ్ళ శ్రీకాంత్, జగదీశ్ రెడ్డి, లడ్డు బాయ్, గోపీ, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చెంగిచెర్లలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమం

- బీజేపీ ఆధ్వర్యంలో జాతీయ జెండాల పంపిణీ



బోడుప్పల్,ఆగస్టు 14 (విజన్ ఆంధ్ర): భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని 'హర్ ఘర్ తిరంగా ఘర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని చెంగిచెర్ల డివిజన్‌లో భారతీయ జనతా పార్టీ డివిజన్ అధ్యక్షులు ఎర్రుపుల మహేష్ ఆధ్వర్యంలో, డివిజన్ కన్వీనర్ బజ్జురి శ్రీనివాస్ సహకారంతో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చెంగిచెర్ల డివిజన్ ఇన్‌చార్జి శోభ దామోదర్ రెడ్డి, జిల్లా 'హర్ ఘర్ తిరంగా ఘర్ ఘర్ తిరంగా' కన్వీనర్ బొడ శ్రీనివాస్, కో-కన్వీనర్ కంజుల సుగుణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేసి దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చెంగిచెర్ల డివిజన్ ప్రధాన కార్యదర్శులు బజారు కిరణ్ గౌడ్, ధర్మ రాజీరెడ్డి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు సంధ్య రెడ్డి, జిల్లా నాయకులు పద్మ రెడ్డి, ఎస్.ఎం. ప్రగతి, ఎండోమెంట్ సెల్ కన్వీనర్ అదిమూలం కరుణాకర్, ఉపాధ్యక్షులు కిషోర్ నాయుడు, రాజు జీ, కార్యదర్శులు చంద్రశేఖర్, కాంత రెడ్డి, రమేష్ నాయకులు బొడ్డు సంధ్య, సత్యం, భారత్ పటేల్, అంజిరెడ్డి, ఎన్. లక్ష్మణ్, గురునాథ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇన్‌చార్జిగా వేముల బాలస్వామి

- రాష్ట్ర నాయకత్వం కీలక బాధ్యతలు అప్పగింత



మేడ్చల్ జిల్లా, ఆగస్టు 14 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇన్‌చార్జిగా మేడ్చల్ జిల్లా బోడుప్పల్ కు చెందిన వేముల బాలస్వామి నియమితులయ్యారు. బీఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రామ్ శేఖర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ చీఫ్ కో-ఆర్డినేటర్ అతహర్ సింగ్ చేతుల మీదుగా బాలస్వామి నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా వేముల బాలస్వామి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రామ్ శేఖర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన పార్టీ రాష్ట్ర నాయకులు, సహచర పదాధికారులు, కార్యకర్తలకు పేరుపేరునా జైభీమ్ చెబుతూ ధన్యవాదాలు తెలిపారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ పరిధిలో బీఎస్పీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ సిద్ధాంతాలు, బహుజనుల హక్కులు, సామాజిక న్యాయం కోసం నాయకులు, కార్యకర్తలతో కలిసి పనిచేస్తానని పేర్కొన్నారు.

# మండల స్థాయి ప్రజావాణి సమర్థవంతంగా నిర్వహించాలి

- జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 14,(విజన్ ఆంధ్ర ) : ఈనెల 17వ తేదీ నుండి ప్రారంభం కానున్న మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి మోతిరామ్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భావన సమావేశ మందిరంలో ప్రజావాణి పర్యవేక్షకులు శ్రావణ్, ఈ డిస్ట్రిక్ట్ మేనేజర్ సునీల్, హెచ్ హెచ్ ఆర్ పి సుమన్ లతో కలిసి జూనియర్ అసిస్టెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ మండల స్థాయిలో ప్రజల నుంచి సమస్యలు, ఫిర్యాదులను స్వీకరించి వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి, సంబంధిత శాఖలకు పంపించి సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. డేటా ఎంట్రీ, ఫిర్యాదుల నమోదు, రసీదు జారీ, వివరాల నమోదు తదితర సాంకేతిక అంశాలపై సాంకేతిక శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలు అందించడమే ప్రజావాణి కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యువ విద్యార్థి నాయకుడికి జాతీయ కిరీటం

- పుట్ట లక్ష్మణ్‌కు ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్ష బాధ్యతలు

బోడుప్పల్ సర్కిల్, ఆగస్టు 14 (విజన్ ఆంధ్ర): క్షేత్రస్థాయి నుంచి విద్యార్థి ఉద్యమంలో ఎదిగిన తెలంగాణ యువ నాయకుడు పుట్ట లక్ష్మణ్కు జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. ఆల్ ఇండియా స్టూడెంట్స్ ఫెడరేషన్ (ఏఐఎస్ఎఫ్) 90వ వార్షికోత్సవ ముగింపు వేడుకలు ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకి జిల్లాలో ఘనంగా ముగిశాయి. అనంతరం నిర్వహించిన జాతీయ కౌన్సిల్ సమావేశంలో పుట్ట లక్ష్మణ్‌ను ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా మేడిపల్లి మండలం బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడకు చెందిన పుట్ట లక్ష్మణ్ విద్యార్థి దశ నుంచే ప్రజా సమస్యలు, విద్యార్థుల హక్కుల కోసం పోరాటం సాగిస్తున్నారు. ఇంటర్ మొదటి సంవత్సరంలోనే ఏఐఎస్ఎఫ్ సిద్ధాంతాలకు ఆకర్షితులై విద్యార్థి ఉద్యమంలో అడుగుపెట్టిన ఆయన, తొలుత ఘట్కేసర్ మండల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు.తన నాయకత్వ పటిమతో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా, అనంతరం జిల్లాల పునర్విభజన తర్వాత మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. విద్యార్థుల సమస్యలపై నిరంతరం ఉద్యమాలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు.




- రెండుసార్లు రాష్ట్ర కార్యదర్శిగా..

2022లో కొత్తగూడెంలో జరిగిన ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మహాసభల్లో పుట్ట లక్ష్మణ్ తొలిసారిగా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నికయ్యారు. అనంతరం 2026 ఫిబ్రవరి 18 నుంచి 20 వరకు నిజామాబాద్‌లో జరిగిన రాష్ట్ర మహాసభల్లో విద్యార్థి నాయకత్వం ఆయనపై ఉంచిన నమ్మకానికి నిదర్శనంగా రెండోసారి రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.తాజాగా 2026 ఆగస్టు 12, 13 తేదీల్లో ఉత్తరప్రదేశ్‌లోని బారాబంకిలో జరిగిన ఏఐఎస్ఎఫ్ 90వ వార్షికోత్సవ ముగింపు కార్యక్రమాల సందర్భంగా నిర్వహించిన జాతీయ కౌన్సిల్ సమావేశంలో జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. దీంతో తెలంగాణకు చెందిన యువ విద్యార్థి నాయకుడికి జాతీయ స్థాయిలో కీలక బాధ్యత దక్కినట్లయింది.

- విద్యారంగ పరిరక్షణే లక్ష్యం

జాతీయ ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో జాతీయ నాయకత్వం అప్పగించిన బాధ్యతను అత్యంత బాధ్యతాయుతంగా నిర్వహిస్తానన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించేందుకు, ప్రైవేటీకరణ, కాషాయీకరణ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా విద్యార్థులను సమీకరించి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. విద్యార్థులపై వేధింపులు, ఫీజుల దోపిడీ వంటి సమస్యలపై ఏఐఎస్ఎఫ్ ఎప్పటికీ ముందువరుసలో నిలిచి పోరాడుతుందని స్పష్టం చేశారు.

- తెలంగాణ యువతకు స్ఫూర్తిగా..

క్షేత్రస్థాయి నుంచి ప్రారంభమైన పుట్ట లక్ష్మణ్ విద్యార్థి ఉద్యమ ప్రస్థానం జాతీయ నాయకత్వ స్థాయికి చేరుకోవడం పట్ల మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాతో పాటు తెలంగాణ వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. యువ విద్యార్థి నాయకుడికి జాతీయ స్థాయిలో కీలక బాధ్యత దక్కడం తెలంగాణ విద్యార్థి ఉద్యమానికి గర్వకారణమని పలువురు అభిప్రాయపడ్డారు.పుట్ట లక్ష్మణ్‌కు ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, ప్రజాస్వామ్యవాదులు శుభాకాంక్షలు తెలిపారు.

# రాయపర్తి పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య

హన్మకొండ జిల్లా ప్రతినిధి ఆగస్టు 14 ( విజన్ ఆంధ్ర ): హనుమకొండ జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ అప్పయ్య గారు ఈరోజు పరకాల ఏరియా పరిధిలోని రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రికార్డులు, రిజిస్టర్లను పరిశీలించి వాటిని ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.పీహెచ్‌సీ పరిసరాల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యాన్ని కచ్చితంగా పాటించాలని, ఆసుపత్రిలోని మందుల స్టాక్‌ను సక్రమంగా అమర్చుకోవాలని సూచించారు. ఒకే రకమైన మందులకు వేర్వేరు ఎక్స్‌పైరీ తేదీలు ఉన్నప్పుడు ముందుగా ఎక్స్‌పైర్ అయ్యే మందులను ముందుగా వినియోగించేలా ఎఫ్ ఈ ఎఫ్ ఓ (ఫస్ట్ ఎక్స్‌పీరి , ఫస్ట్ అవుట్ ) విధానాన్ని పాటించాలని ఆదేశించారు. ఎక్స్‌పైర్ అయిన మందులను నిబంధనల ప్రకారం సురక్షితంగా డిస్పోజ్ చేయాలని సూచించారు.అనంతరం ఆపరేషన్ థియేటర్‌ను తనిఖీ చేసి, అందులోని పరికరాలు, నిర్వహణ, పరిశుభ్రతను పరిశీలించారు. ఆపరేషన్ థియేటర్‌లో ఎల్లప్పుడూ పరిశుభ్రమైన వాతావరణాన్ని, అవసరమైన పరికరాల సక్రమ నిర్వహణను పాటించాలని సూచించారు.ప్రస్తుత వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతిరోజూ ఫీవర్ సర్వే నిర్వహిస్తూ జ్వర లక్షణాలు ఉన్న వారిని గుర్తించి అవసరమైన వైద్య సేవలు అందించాలని సూచించారు. దోమల వృద్ధిని అరికట్టేందుకు డ్రై డే కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించి లార్వాను తొలగించాలని, అవసరమైన చోట్ల టెమిఫాస్‌ను



వినియోగించాలని తెలిపారు.గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పాలకవర్గాలు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఫీల్డ్ సిబ్బంది, ఫీల్డ్ సూపర్‌వైజర్లు సమన్వయంతో పనిచేస్తూ కన్వర్జెన్స్ సమావేశాలు నిర్వహించాలని, సీజనల్ వ్యాధులపై ప్రజలకు ముందస్తు అవగాహన కల్పించి వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్ఓ సూచించారు.సిబ్బంది సమయపాలన పాటిస్తూ, సమన్వయంతో ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యం లేదా అసమర్థతకు పాల్పడే వారిపై నిబంధనల ప్రకారం క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వి. శ్రీనాథ్, హెచ్ఈఓ శిలగాని రాజ్‌కుమార్, ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ మాధవి, స్టాఫ్ నర్సులు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# పోలీసు ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గానికి ఎస్పీ అభినందనలు

కొత్తగూడెం బ్యూరో, ఆగస్టు 15(విజన్ ఆంధ్ర) : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసు ఆఫీసర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయి. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ అభినందించారు.పోలీసు అధికారులు, సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారం, శాఖలో సమన్వయం కోసం నూతన కార్యవర్గం సమర్థవంతంగా పనిచేయాలని ఎస్పీ ఆకాంక్షించారు. పోలీసు శాఖలో పరస్పర సహకారం, ఐక్యతను మరింత బలోపేతం చేస్తూ విధి నిర్వహణలో స్ఫూర్తిదాయకంగా నిలవాలని సూచించారు.పోలీసు అధికారులు, సిబ్బంది సంక్షేమం కోసం అసోసియేషన్ చేస్తున్న కృషికి జిల్లా పోలీసు శాఖ తరఫున పూర్తి సహకారం అందిస్తామని ఎస్పీ తెలిపారు. నూతన కార్యవర్గానికి జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు. నూతన కార్యవర్గం అధ్యక్షుడు: ఎస్. రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్, ఏడుల్ల బయ్యారం ఉపాధ్యక్షులు: కృష్ణారావు, వెల్ఫేర్ రిజర్వ్ ఇన్‌స్పెక్టర్; పఠాన్ నాగుల్మీరా ఖాన్, ఎస్ఐ, కొమరారం కార్యదర్శి: శ్రీనివాస్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ జాయింట్ సెక్రటరీ: బి. శంకర్, పీసీ, కొత్తగూడెం 1టౌన్ పోలీస్ స్టేషన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ: కె. వీరేష్ కుమార్, పీసీ, డీఏఆర్ భద్రాద్రి కొత్తగూడెం కోశాధికారి: ఎం.డి. రఫీ, హెడ్ కానిస్టేబుల్, కొత్తగూడెం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ కార్యవర్గ సభ్యులుగా భద్రాచలం పీసీ బి. రవీందర్, కొత్తగూడెం 3టౌన్ పీసీ వై. చిరంజీవి, దమ్మపేట పీసీ ఎ. శ్రీరామకృష్ణారెడ్డి, లక్ష్మీదేవిపల్లి ఏఎస్సై కె. కస్తూరి, ఏఆర్ పీసీ బి. కృష్ణయ్య, ఏఆర్ పీసీ ఎం. చంద్రశేఖర్ ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణతో పాటు పోలీస్ అధికారుల సంఘం సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# నేర నియంత్రణలో రాజీ లేదు.. పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి

- సైబర్ నేరాలు, మహిళలుచిన్నారుల భద్రతకు అధిక ప్రాధాన్యత
- నెలవారీ నేర సమీక్షలో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాలు

కొత్తగూడెం బ్యూరో, ఆగస్టు 15(విజన్ ఆంధ్ర) : జిల్లాలో నేర నియంత్రణ విషయంలో ఎలాంటి రాజీ ఉండదని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ స్పష్టం చేశారు. పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు ద్వారా నేరస్తులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు.ఎస్పీ కార్యాలయం నుంచి వర్చువల్‌గా నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లాలోని నేర పరిస్థితులు, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతిపై ఆయన సమీక్షించారు. కేసుల దర్యాప్తులో జాప్యం, నిర్లక్ష్యాన్ని సహించేది లేదని, బాధ్యతారహితంగా వ్యవహరించే అధికారులపై క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు. బాధితులకు సత్వర న్యాయం అందించడమే పోలీసుల ప్రధాన లక్ష్యంగా ఉండాలని సూచించారు. మహిళలు, బాలికలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. భరోసా కేంద్రం, షీ-టీమ్స్ ఆధ్వర్యంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. గంజాయి అక్రమ రవాణా, వినియోగంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి హాట్‌స్పాట్లను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సైబర్ నేరాలపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పించాలని ఎస్పీ సూచించారు. సైబర్ మోసాలపై ఫిర్యాదులు అందిన వెంటనే స్పందించి బాధితులకు అండగా నిలవడంతో పాటు కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని తెలిపారు. సీసీటీఎన్ఎస్ 2.0లో పెండింగ్ వివరాలను సకాలంలో



నమోదు చేయాలని, నాట్‌గ్రిడ్ వినియోగాన్ని మరింత పెంచాలని సూచించారు.రౌడీషీట్లు, మిస్సింగ్ కేసులు, పోక్సో, ఎస్సీ/ఎస్టీ కేసులు, మహిళలపై నేరాలకు సంబంధించిన కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. జిల్లాలో సీసీటీవీ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేసి కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించాలని తెలిపారు.డయల్-100కు వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు అవసరమైన సహాయం అందించాలని సూచించారు. పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ర్యాష్ డ్రైవింగ్‌కు అడ్డుకట్ట వేసేందుకు నిరంతరం వాహన తనిఖీలు చేపట్టి నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ వర్చువల్ సమావేశంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, మణుగూరు డీఎస్పీ రవీందర్ రెడ్డి, ఇల్లందు డీఎస్పీ వెంకన్న బాబు, డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్‌తో పాటు జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# వరుస చైన్ స్నాచింగ్ కేసులను ఛేదించిన భద్రాద్రి పోలీసులు

- 8 మంది నిందితుల అరెస్ట్.. ఒకరు అంతర్రాష్ట్ర నేరస్తుడు
- రూ.26 లక్షల విలువైన సొత్తు స్వాధీనం


కొత్తగూడెం బ్యూరో, ఆగస్టు 15(విజన్ ఆంధ్ర)ం: జిల్లాలో వరుసగా జరుగుతున్న చైన్ స్నాచింగ్ కేసులను భద్రాద్రి కొత్తగూడెం పోలీసులు ఛేదించారు. 8 మంది నిందితులను అరెస్ట్ చేసి, వారి నుంచి సుమారు రూ.26 లక్షల విలువైన 150 గ్రాముల బంగారు ఆభరణాలు, మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు పరారీలో ఉండగా, అతడి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్ ఆధ్వర్యంలో అశ్వారావుపేట, దమ్మపేట, బూర్గంపాడు, పాల్వంచ రూరల్, టేకులపల్లి, కొమరారం, జూలూరుపాడు, చంద్రుగొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన వరుస చోరీ కేసులపై పోలీసులు ప్రత్యేక దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో నిందితుల కదలికలను గుర్తించి అరెస్ట్ చేశారు.

- రాత్రివేళల్లో మహిళలే టార్గెట్

ప్రధాన నిందితుడు సున్నం నాగేంద్రబాబు అలియాస్ నాగేంద్ర తన సహచరులతో కలిసి రాత్రి వేళల్లో ఇళ్ల బయట నిద్రిస్తున్న మహిళలను లక్ష్యంగా చేసుకుని చోరీలకు పాల్పడినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది. మహిళల మెడలోని బంగారు గొలుసులను ఎలక్ట్రిక్ వైర్ కట్టర్‌తో కట్ చేసి క్షణాల్లో అపహరించి ద్విచక్ర వాహనాలపై పరారయ్యేవారు. కొన్ని సందర్భాల్లో ముందుగానే ద్విచక్ర వాహనాలను చోరీ చేసి వాటిని చైన్ స్నాచింగ్‌లకు ఉపయోగించినట్లు పోలీసులు గుర్తించారు. చోరీ చేసిన బంగారు ఆభరణాలను తమ వద్ద ఉంచుకోకుండా, ముఠాకు సహకరిస్తున్న మహిళల వద్ద దాచిపెట్టినట్లు విచారణలో తేలింది.

- 10 కేసుల్లో కీలక ఆధారాలు

నిందితుల విచారణలో దమ్మపేట, బూర్గంపాడు, పాల్వంచ రూరల్, టేకులపల్లి, కొమరారం, జూలూరుపాడు, చంద్రుగొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన మొత్తం 10 కేసులకు



సంబంధించి కీలక ఆధారాలు లభించినట్లు పోలీసులు తెలిపారు. ప్రధాన నిందితుడు సున్నం నాగేంద్రబాబు (35), అశ్వారావుపేట మండలం ఉసిర్లగూడెం గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఇతనిపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 83 దొంగతనం కేసులు ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. నాగేంద్రబాబుతో పాటు వల్లూరి శాంతరాజు అలియాస్ రాజు, ఉకే భద్రం అలియాస్ వీరభద్రం, బెత్తి కార్తిక్, ఊర లింగయ్య, బెత్తి ఆదిలక్ష్మి, కల్లూరి లావణ్య, అల్లం సారమ్మ అలియాస్ సర్లమ్మలను అరెస్ట్ చేశారు. వీరిలో వల్లూరి శాంతరాజుపై 11, ఊర లింగయ్యపై 12 దొంగతనం కేసులు ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

- అంతర్రాష్ట్ర నేరస్తుడు పరారీ

మరో నిందితుడు తమ్మిశెట్టి బాలవీరస్వామి (50), పల్నాడు జిల్లా ముప్పాళ్ల మండలం మాధాల గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. అతడిని అంతర్రాష్ట్ర నేరస్తుడిగా గుర్తించిన పోలీసులు ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు తెలిపారు. అతడి కోసం ప్రత్యేక బృందాలతో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. దర్యాప్తులో భాగంగా దమ్మపేట పరిధిలో వృద్ధ మహిళను లక్ష్యంగా చేసుకుని బంగారు నానుతాడు చోరీ చేసినట్లు, బూర్గంపాడు, పాల్వంచ రూరల్ పరిధిలో రెండు ద్విచక్ర వాహనాలను చోరీ చేసినట్లు గుర్తించారు. అనంతరం ఆ వాహనాలను ఉపయోగించి బూర్గంపాడు, టేకులపల్లి, కొమరారం, జూలూరుపాడు, చంద్రుగొండ ప్రాంతాల్లో మహిళల మెడలోని బంగారు గొలుసులను చోరీ చేసినట్లు పోలీసులు వెల్లడించారు. చంద్రుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని సీతాయిగూడెం కేసులో ప్రధాన నిందితుడి నుంచి 24 గ్రాముల బంగారు చైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. ఇతర కేసుల్లో చోరీ చేసిన బంగారు ఆభరణాలను వివిధ ప్రాంతాల్లో దాచిపెట్టినట్లు గుర్తించి వాటిని కూడా స్వాధీనం చేసుకున్నారు.

- పోలీసులకు ఎస్పీ అభినందనలు

వరుస చైన్ స్నాచింగ్ కేసులను ఛేదించి నిందితులను అరెస్ట్ చేయడంతో పాటు భారీ మొత్తంలో చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న పోలీసు అధికారులు, సిబ్బందిని ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు. జిల్లాలో నేరాల నియంత్రణకు ప్రత్యేక నిఘా కొనసాగుతుందని, ప్రజల భద్రతకు పోలీసులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ కేసుల ఛేదనలో పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, అశ్వారావుపేట సీఐ నాగరాజు, ఎస్ఐలు రాజేశ్ కుమార్, యయాతి రాజు, బాలస్వామినాథం, దేవ్ సింగ్, హెచ్‌సీ ప్రసాద్, పీసీలు వెంకట్, ధర్మారావు, లక్ష్మయ్య, రామకృష్ణారెడ్డి, బాలకృష్ణ, నరసింహారావు, డబ్ల్యూపీసీ మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణ శుక్రవారం... రామప్ప గర్భగుడిలో మార్మోగిన "రైతన్న బాగుండాలి" మంత్రం

**- రాష్ట్రం చల్లగా ఉండాలని రామలింగేశ్వరుడిని వేడుకున్న బాదం ప్రవీణ్**





ములుగు ఆగస్టు 14, విజన్ ఆంధ్ర ప్రతినిధి: శ్రావణ మాసం. శుక్రవారం. మబ్బులు కమ్మిన ఆకాశం. అలాంటి పవిత్ర వేళలో వెయ్యేళ్ల చరిత్రకు సజీవ సాక్ష్యమైన రామప్ప క్షేత్రం మరోసారి భక్తితో మార్మోగింది. ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ వెంకటాపూర్ మండలం పాలంపేటలోని యునెస్కో గుర్తింపు పొందిన లిరామప్ప దేవాలయాన్ని దర్శించారు. గోపురం కింద అడుగు పెట్టగానే నల్లరాతి శిల్పాలు, కాకతీయుల కళా వైభవం ఆయనను ఆహ్వానించాయి. ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్‌లి పూర్ణకుంభంతో స్వాగతం పలికి గర్భగుడిలోకి తీసుకెళ్లారు. బాదం ప్రవీణ్ భక్తి శ్రద్ధలతో రామలింగేశ్వర స్వామివారికి పంచామృతాభిషేకం చేశారు. కర్పూర హారతి వెలుగులో చేతులు జోడించి ఒక్కటే మొక్కు కోరారు. "స్వామి... ఈ ఏడాది ఆకాశం కరుణించాలి. వర్షాలు సమృద్ధిగా కురవాలి. పొలాలన్నీ పచ్చబడాలి. కష్టపడే రైతన్న ముఖంలో నవ్వు చూడాలి. రాష్ట్రంలోని రైస్ మిల్లర్లందరి వ్యాపారాలు వృద్ధి చెందాలి. ప్రతి ఇంటా సుఖం, శాంతి ఉండాలి. రాష్ట్ర ప్రజలందరూ చల్లగా ఉండాలి" అని ప్రార్థించారు. పూజలు ముగిసిన తర్వాత అర్చకులు ఆయనను శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం మాట్లాడుతూ రామప్ప ఆలయం మన తెలంగాణ గర్వం. ఇక్కడ మొక్కుకుంటే కోరికలు నెరవేరతాయని పెద్దల నమ్మకం. ఈసారి వర్షాలు బాగా పడి రైతు, మిల్లర్, ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నాను" అని అన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి ఎలగందుల మోహన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కొమురవెల్లి హరినాథ్‌తో పాటు పలువురు సభ్యులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. చివరగా ఆలయ ప్రాంగణంలో నిలబడి "రామప్ప క్షేత్రాన్ని ప్రతి ఒక్కరూ తప్పకుండా దర్శించాలి. మన సంస్కృతిని, చరిత్రను కాపాడుకోవాలి" అంటూ లిబాదం ప్రవీణ్‌లి అందరికీ పిలుపునిచ్చారు.

# మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట

**- పి ఎ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ**




శేరిలింగంపల్లి.ఆగస్టు 14: (విజన్ ఆంధ్ర) : శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదు బండ లోని కుడికుంట చెరువు అలుగు నుండి మసీదు బండ ప్రభుపాద లే ఔట్ కాలనీ వరకు రూ. 4 కోట్ల రూపాయల అంచనావ్యయంతో జరుగుతున్న వరద నీటి కాల్వ నిర్మాణం పనులను పరిశీలించిన పీఏసీ చైర్మన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మసీదు బండ లోని ప్రభు పాద లే ఔట్ కాలనీ లో నెలకొన్న వరద నీటి కాల్వ ఔట్ లెట్ సమస్య కు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతామని, ప్రజల ఇబ్బందులను, వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని పనులు త్వరితగతిన చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని వరద నీటి కాల్వ ఔట్ లెట్ సరిగ్గా లేక వరద నీరు చేరి కాలనీ ముంపుకు గురి అవుతుంది అని ప్రజలు, కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు అని, దీనికి శాశ్వత పరిష్కారం దిశగా అన్ని రకాల చర్యలుంను తీసుకోవాలని, పక్కా ప్రణాళికలు వేసుకొని పనులు ప్రారంభించాలని, ప్రతిపాదనలు సిద్ధం చేసి యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని అధికారులకు తెలియచేశారు అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, వరద నీటి కాల్వ నిర్మాణం పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ,నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని ప్రజలకు ప్రశాంతమైన వాతావరణం కల్పించడానికి శాయ శక్తుల కృషి చేస్తానని, తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# కుషాయిగూడ బస్ స్టాప్ పరిరక్షణకు చర్యలు

**- బండారి లక్ష్మారెడ్డి**



కాప్రా/ఆగష్టు 14(విజన్ ఆంధ్ర ప్రతినిధి ) కుషాయిగూడ బస్ స్టాప్ పరిరక్షణ, ప్రయాణికులు స్థానిక వ్యాపారులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలు, రోడ్డుకు అడ్డంగా ఏర్పాటు చేసిన బారికేడ్లు, చలాన్ల పేరుతో వ్యాపారులు



ఎదుర్కొంటున్న ఇబ్బందులపై కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానికులు ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ని కలిసి సమస్యలను సమస్యలను మీరు ప్రత్యక్షంగా చూసి పరిష్కారించాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి కుషాయిగూడ బస్ స్టాప్ వద్దకు విచ్చేసి పరిస్థితిని పరిశీలించారు. బస్ స్టాప్ వద్ద నెలకొన్న ట్రాఫిక్ ఇబ్బందులు, బస్సులు నిలిచే ప్రాంతంలో ఏర్పడుతున్న సమస్యలు, రోడ్డుకు అడ్డంగా ఏర్పాటు చేసిన బారికేడ్ల వల్ల ప్రజలు, ప్రయాణికులు, స్థానిక వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను లిఅసోసియేషన్ సభ్యులుకిలి వివరించడం జరిగింది. అలాగే, ట్రాఫిక్ చలాన్ల పేరుతో స్థానిక వ్యాపారులను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే ఫిర్యాదులను కూడా బి.ఎల్. ఆర్. కి వివరించారు. ప్రజలకు, వ్యాపారులకు ఇబ్బంది కలగకుండా సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించాలని అసోసియేషన్ తరఫున ఎమ్మెల్యే గారిని కోరడం జరిగింది. ఈసందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. కుషాయిగూడ ప్రజలు మరియు స్థానిక వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే సంబంధిత లికమిషనర్ దృష్టికి తీసుకెళ్లిలి, అధికారులతో మాట్లాడి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా, బస్ స్టాప్ సక్రమంగా కొనసాగడంతో పాటు ట్రాఫిక్ సమస్యకు కూడా శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరుతామని బండారి లక్ష్మారెడ్డి తెలిపడం జరిగింది. ఈ సందర్భంగా కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, స్థానికుల సమస్యలను స్వయంగా పరిశీలించి, వెంటనే స్పందించి పరిష్కారం కోసం హామీ ఇచ్చిన బండారి లక్ష్మారెడ్డి కి ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ కళాశాలలో అవయవదానంపై అవగాహన సదస్సు



మహబూబ్ నగర్ ఆగస్టు 14 విజన్ ఆంధ్ర ప్రతినిధి : మహబూబ్‌నగర్‌లోని స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ మహిళా డిగ్రీ & పీజీ కళాశాల (అటానమస్)లో అఖిల భారత అవయవదాతల సంఘం సమన్వయంతో, జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో అవయవదానంపై అవగాహన సదస్సును విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యవక్తగా పాల్గొన్న అఖిల భారత అవయవదాతల సంఘం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ లయన్ డాక్టర్ వి. నటరాజ్ మాట్లాడుతూ, "మరణం తర్వాత శరీరం మట్టిలో కలిసిపోతుంది. కానీ అవయవాలను దానం చేస్తే అవి మరొకరి శరీరంలో జీవిస్తాయి. ఒక కుటుంబం తీసుకునే ధైర్యమైన నిర్ణయం మరో కుటుంబానికి కొత్త ఆశను, సరికొత్త జీవితాన్ని అందిస్తుంది. అందుకే ఇది సాధారణ దానం కాదు, జీవితాన్ని అందించే మహాదానం" అని అన్నారు. తమ సంఘం ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ మరియు ఎస్.వి.ఎస్. మెడికల్ కాలేజీకి 273 కళ్లను, 18 డెడ్ బాడీలను దానం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రామ్మోహన్ మాట్లాడుతూ, "మన జీవితం ఒకరోజు ముగుస్తుంది. కానీ మన మానవత్వానికి ముగింపు ఉండకూడదు. మన హృదయం ఆగిపోయినా, మన మంచి నిర్ణయం మరొకరి జీవితంలో కొనసాగవచ్చు. మన కళ్ళు ఈ ప్రపంచాన్ని చూడకపోయినా, మరొకరు ఈ అందమైన ప్రపంచాన్ని చూడగలరు. అందుకే అవయవదానం చేయండి. జీవితాన్ని పంచండి. ఆశను పంచండి" అని అన్నారు. కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ అమీన ముంతాజ్ జహాన్ మాట్లాడుతూ, "సమాజంలో అవయవదానంపై ఎన్నో అపోహలు ఉన్నాయి. విద్యావంతులుగా, సైన్స్ విద్యార్థులుగా ఆ అపోహలను తొలగించాల్సిన బాధ్యత మనపై ఉంది. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల కుటుంబ సభ్యులు ధైర్యంగా ముందుకు వచ్చి అవయవదానం చేస్తే ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నిండుతాయి. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా మనం తెలుసుకున్న విషయాలను మన కుటుంబ సభ్యులకు, స్నేహితులకు మరియు సమాజానికి చేరవేద్దాం. అవయవదానంపై అవగాహన పెంచుదాం, మానవత్వాన్ని చాటుకుందాం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కన్వీనర్ వేణుగోపాల్, బాబులెరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మ అనురాధ, డాక్టర్ ఎం. ప్రవీణ్ కుమార్, రఘువీర్ గుప్త, అదిబాతాజ్, నసీంభాను, వెంకటరమణ మూర్తి, డాక్టర్ సీ.హెచ్. శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తిరంగా ర్యాలీతో గుండె నిండా దేశభక్తి

**- దేశం కోసం ప్రాణాలర్పించిన వారి చరిత్ర చదవండి.**

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ.**

**- ఇందూరులో రెపరెపలాడిన త్రివర్ణ పతాకం..**





నిజామాబాద్ ఆగస్టు14: (విజన్ ఆంధ్ర ) నిజామాబాదులో తిరంగా ర్యాలీతో అందరి గుండె నిండా దేశభక్తి ఉప్పొంగిందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలోని ఆర్ ఆర్ చౌరస్తా నుంచి గాంధీ చౌక్ వరకు తిరంగా ర్యాలీ నిర్వహించారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఒకప్పుడు కేవలం స్వాతంత్ర దినోత్సవం రిపబ్లిక్ డే రోజున మాత్రమే జాతీయ జెండాలను ఆవిష్కరించే వారన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు 2022లో ఆజాదీ కా అమృత్ మహోత్సవంలో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. దీంతో ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం రెపరెపలాడుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమం వల్ల దేశభక్తి పెంపొందడమే కాకుండా స్వాతంత్ర సమరయోధుల చరిత్ర తెలిసే అవకాశం ఉంటుందన్నారు. ప్రధానంగా కులం మతం ప్రాంతం అనే భేదాలు లేకుండా భారతీయుల ఐక్యత కోసం రూపొందించిన కార్యక్రమం అన్నారు యువతలో జాతీయ భావాన్ని పెంపొందించడం దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడి భాగస్వామ్యాన్ని పెంచడం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. తిరంగా ర్యాలీ అంటే చేతిలో జెండా పట్టుకొని నడవడం మాత్రమే కాదని ప్రతి ఒక్కరి హృదయంలో దేశభక్తిని మన ఆలోచనలలో జాతీయతను చేతల్లో దేశ నిర్మాణాన్ని నింపుకోవడం అన్నారు. ఇప్పటి యువత స్వాతంత్ర సమరయోధుల పాఠాలు చదవాలని ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి తెలిపారు. చిన్న వయసులో ప్రాణాలర్పించిన భగత్ సింగ్, ఉద్దం సింగ్, చంద్ర శేఖర్ ఆజాద్, అబ్దుల్ కలాం తదితరుల చరిత్రను తెలుసుకోవాలన్నారు. దేశానికి వ్యతిరేకంగా ఎవరు మాట్లాడిన ఊరుకునేది లేదన్నారు. మతాల మధ్య చిచ్చు పెడితే వదిలేది లేదన్నారు. మువ్వన్నెల జెండా ముద్దాడాలంటే అదృష్టం ఉండాలని, దేశం సురక్షితంగా ఉంటుందంటే కారణం వారి త్యాగ ఫలితమే అన్నారు. తిరంగా ర్యాలీ ఆద్యంతం హుషారుగా కొనసాగింది. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, రాష్ట్ర కార్యదర్శి స్రవంతి రెడ్డి, కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, జిల్లా పదాధికారులు, మండల అధ్యక్షులు, స్వచ్ఛంద సంస్థల ప్రదినిధులు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మల్కాజిగిరి మండల ఆఫీస్ లో సర్టిఫికెట్లు జారీలో ఆలస్యం

**- ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఇష్టారాజ్యం..**

**- ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల అవినీతిపై చర్యలు లేవా..?**




మల్కాజిగిరి, ఆగస్ట్ 14 (విజన్ ఆంధ్ర): మల్కాజిగిరి తాహశీల్దారు కార్యాలయంలో ఔట్ సో ర్సింగ్ ఉద్యోగుల వ్యవహారం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఇటీవల తాహశీల్దార్ తో పాటు పలువురు ఉద్యోగులను సిబ్బందిని బదిలీ చేసినప్పటకీ మండల కార్యాలయంలో కింది స్థాయి సిబ్బంది పని తీరు ఏ మాత్రం మారడం లేదని వీరీ అవినీతిపై బహిరంగ ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇక్కడ పని చేసే ఔట్ సో ర్సింగ్ ఉద్యోగులు, తహశీల్దార్ ఆదేశాలను సైతం పట్టించుకోకుండా తమకు నచ్చినట్లుగా విధులు నిర్వహిస్తున్నారని విమర్శలు వినవస్తున్నాయి. వీరికి కొందరు అధికారులు సంపూర్ణ మద్దతు ఇస్తూ వీరి అవినీతిని మరింత ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తు న్నాయి. ఇందులో పని చేసే ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ఉన్నతాధికారులు పట్టించుకోక పోవడంతో పలు అనుమానాలకు తావిస్తుంది. ఆదాయం, కులం, నివాసం, ఇన్ కం వంటి అనేక సర్టిఫికెట్లు జారీ చేయాల్సిన సంబంధిత అధికారులు కాలయాపన చేయడంతో విద్యార్థులు, నిరుద్యోగులు తహసిల్దార్ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రభుత్వం సర్టిఫికెట్ల జారీకి ప్రత్యేకంగా ఆన్లైన్ విధానం ప్రవేశపెట్టినప్పటికీ, క్షేత్రస్థాయి నుండి ఉన్నత స్థాయి వరకు అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహించడంతో జారీలో ఆలస్యం జరుగుతోంది. కాలయాపన జరుగుతుందని ఆందోళన చెందిన దరఖాస్తుదారులు తమ సర్టిఫికెట్ల కోసం తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతు న్నారు. తహసిల్దార్ కార్యాలయంలో ముఖ్యంగా ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల తీరుతో విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. మల్కాజ్గిరి తహసిల్దార్ కార్యాలయంలో ఔట్సోర్సింగ్ వాళ్లది పెత్తనం మరింత పెరిగింది. ఎవరైనా క్యాస్ట్, ఇన్ కమ్ సర్టిఫికెట్ కోసం వస్తే వాళ్లను బయట నుండి బయటనే పంపిస్తు న్నారు. క్యాస్ట్, ఇన కమ్ సర్టిఫికెట్ ల కోసం 20 రోజులు 30 రోజులుగా తిరుగుతున్న బాధితులు.. ఎమ్మార్వో కు ఫిర్యాదు చేద్దామంటే బయట నుండి మమ్మల్ని పంపిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా జిల్లా కలెక్టర్ మనుచౌదరి స్పందించి, మండల తహశీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేయాలని, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పని తీరు, ఇక్కడ జరుగుతున్న కాలయాపనను గుర్తించి సర్టిపికెట్ల జారీని వేగవంతం చేయాలని దరఖాస్తు దారులు కోరుతున్నారు.

# నేడు మచ్చ బొల్లారం ఉజ్వల భూ లక్ష్మమ్మ దేవాలయంలో బోనాలు



అల్వాల్, ఆగస్ట్ 14,(విజన్ ఆంధ్ర): మచ్చ బొల్లారం డివిజన్ పరిధిలోని ఎంజీ నగర్ లో గల శ్రీశ్రీ ఉజ్వల భూ లక్ష్మమ్మ దేవాలయం లో శనివారం బోనాల ఉత్సవాలు జరగను న్నాయని నిర్వాహకులు తెలిపారు. ఆదివారం జాతర ఉంటుందని మచ్చ బొల్లారంలోని ప్రజలందరూ సకాలంలో వచ్చి పూజలో పాల్గొని అమ్మ వారి ఆశీస్సులు అందుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రమేష్ బాబు, మధు, నాగేష్, అనిల్ తదితరులు పాల్గొన్నారు

# శ్రావణ శుక్రవారం.. 1116 చీరలతో నిమిషాంబ దేవి విశేష అలంకరణ

**- బోడుప్పల్‌లో భక్తిశ్రద్ధలతో శ్రావణ లక్ష్మీ పూజలు**



బోడుప్పల్, ఆగస్టు 14 (విజన్ ఆంధ్ర): శ్రీ సోమవంశ క్షత్రియ నకాష్ కులస్తుల కులదేవత శ్రీ మాతా నిమిషాంబ దేవి ఆలయంలో శ్రావణ మాసం తొలి శుక్రవారం సందర్భంగా ప్రత్యేక పూజలు, విశేష అలంకరణలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ హంపీ విరూపాక్ష విద్యారణ్య మహా సంస్థానం, హంపి పీఠం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు చంద్రశేఖర్ శర్మ, అర్చకులు ఉమాకాంత్ శర్మ అమ్మవారిని 1116 చీరలతో విశేషంగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రావణ లక్ష్మీ శోభతో అమ్మవారు దేదీప్యమానంగా దర్శనమివ్వడంతో తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పరిసరాలు నిమిషాంబ దేవి నామస్మరణతో మార్మోగాయి. శ్రావణ మాసం దేవతలకు అత్యంత ప్రీతికరమైన మాసంగా భక్తులు విశ్వసిస్తారు. ముఖ్యంగా శ్రావణ శుక్రవారాల్లో లక్ష్మీదేవిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే సుఖసంతోషాలు, సిరిసంపదలు, అష్టైశ్వర్యాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి అనుగ్రహం కోసం భక్తులు ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కామరౌతు వినోద్ కుమార్, సెట్లర్ కళావతి, ప్రధాన కార్యదర్శులు కె. అశోక్ కుమార్, సంగు శ్రీనివాస్, కోశాధికారి ఎన్. రమేష్, రాష్ట్ర నకాష్ సంఘం ప్రధాన కార్యదర్శి కొరిచెర్ల శ్రీనివాస్ రావు,ట్రస్ట్ ధర్మకర్తలు బి. హిమచందర్, వై. చంద్రశేఖర్, ఎస్. గౌరి శంకర్, డి. నర్సింగ్ రావు, ఎమ్. శ్రీనివాస్ రావు, ఎమ్. సాయి బాబా (శ్యామ్), డి. సతీష్, రామగిరి శ్రీకాంత్, ఎన్. శ్రీకాంత్, ఎన్. రామకృష్ణ, ఎన్. మోహన్, డి. రామకృష్ణ, ఎన్. శ్రీధర్, వెంకట్ రాజారావు, కె. ప్రవీణ్ కుమార్, డి. నరేష్, వై. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికుల జీతాలు తగ్గిస్తే భూపాలపల్లి మున్సిపాలిటీ స్తంభిస్తుంది

**బి.ఆర్.ఎస్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి.**



భూపాలపల్లి జిల్లా :14 ఆగస్టు ( విజన్ ఆంధ్ర ) భూపాలపల్లి మున్సిపాలిటీలో పనిచేస్తున్న 152 మంది కార్మికులకు పాత పద్ధతిలోనే పూర్తి వేతనాలు చెల్లించాలి, తక్షణమే సమస్యను పరిష్కరించాలి. బీఆర్ఎస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవో నెం.69 ప్రకారం వేతనాలు తగ్గించాలని హైదరాబాద్ నుంచి ఆదేశాలు వచ్చాయని, అయితే కార్మికుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఇటీవల జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో 152 మంది కార్మికులకు ఎలాంటి కోతలు లేకుండా పాత పద్ధతిలోనే వేతనాలు చెల్లించాలని ఏకగ్రీవంగా తీర్మానం కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానం చేసినప్పటికీ, ఉన్నతాధికారుల నుంచి వచ్చే ఆదేశాలను అమలు చేయాల్సిందేనని మున్సిపల్ కమిషనర్ చెప్పడం సమంజసం కాదన్నారు. ప్రజలకు సేవలందిస్తున్న పారిశుద్ధ్య కార్మికుల వేతనాలను తగ్గించడం ద్వారా వారి కుటుంబాలపై తీవ్ర ఆర్థిక భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఒక్కో కార్మికుడి వేతనం నుండి సుమారు రూ.1,000 నుంచి రూ.4,900 వరకు కోత పడే పరిస్థితి ఉందని, ఇది కార్మికుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని అన్నారు. సంవత్సరాలు గడిచే కొద్దీ నిత్యావసర వస్తువుల ధరలు, విద్యుత్ బిల్లులు, ఇంటి ఖర్చులు పెరుగుతున్న సమయంలో వేతనాలు పెంచాల్సింది పోయి తగ్గించడం సరియైన పద్ధతి కాదు అని అన్నారు. 14వ తేదీ వచ్చిన ఇప్పటి వరకు కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడం దారుణమని,నెలంతా పనిచేసిన కార్మికులు తమ కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ప్రశ్నించారు.మున్సిపల్ కమిషనర్ వెంటనే ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి,అవసరమైతే కౌన్సిల్ ఏకగ్రీవ తీర్మానానికి ర్యాటిఫికేషన్ తీసుకుని 152 మంది కార్మికులకు పాత పద్ధతిలోనే పూర్తి వేతనాలు చెల్లించేలా తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులు చేస్తున్న న్యాయమైన ఆందోళనకు తమ సంపూర్ణ సంఘీభావం ఉంటుందని తెలిపారు. కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే మున్సిపాలిటీలో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా వంటి కీలక సేవలు ప్రభావితమయ్యే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. కార్మికులే కదా అని తక్కువ అంచనా వేయొద్దు.వారి సమస్యను పరిష్కరించకపోతే మేమంతా కార్మికుల వెనుక నిలబడతామని,అవసరమైతే భూపాలపల్లి మున్సిపాలిటీని స్తంభింపజేసే విధంగా కార్యక్రమాలను ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. రేపు ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకోనున్న నేపథ్యంలో, ఈరోజు సాయంత్రంలోగా కార్మికుల వేతనాల సమస్యను పరిష్కరించి,పాత పద్ధతిలో పూర్తి జీతాలు చెల్లించేలా ప్రభుత్వం మరియు మున్సిపల్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఆగస్టు 15న మహబూబ్ నగర్ లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం

మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 15(విజన్ ఆంధ్ర), 2026న 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా మంజూరైన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా తెలిపారు. ఇందులో భాగంగా మహబూబ్ నగర్ జిల్లాలో కూడా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు జిల్లా పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లు పూర్తి చేసింది. మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో నేడు ఆగస్టు 15 న మధ్యాహ్నం 2:00 గంటలకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఎక్సైజ్ ,పర్యాటక,సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణా రావు ప్రజాప్రతినిధులు, అధికారులు, అర్హులైన లబ్దిదారులు హాజరుకానున్నారు.అదేవిధంగా, అర్హులైన లబ్దిదారులకు కూడా కార్యక్రమం గురించి సమాచారం అందించి, వారు పెద్ద సంఖ్యలో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు, స్థానిక నాయకులు మరియు లబ్దిదారుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు.

# పి.ఎం.శ్రీ పాఠశాలల్లో నిధుల సక్రమ వినియోగంపై కలెక్టర్ సమీక్ష



మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 14 (విజన్ ఆంధ్ర) జిల్లాలోని పి.ఎం.శ్రీ పాఠశాలల్లో కేంద్ర నిధులను నిబంధనల ప్రకారం సక్రమంగా వినియోగించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో అన్ని పి.ఎం.శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్, అందుబాటులో ఉన్న నిధులను వచ్చే వారంలోపు పూర్తిగా వినియోగించాలని ఆదేశించారు. పాఠశాలల్లో డ్రైనేజీ, గేట్లు, తలుపులు, కిటికీలు, ఫ్యాన్లు, లైట్లు, ర్యాంపులు, బాలికల మరుగుదొడ్ల సౌకర్యాల్లో లోపాలు లేకుండా చూడాలని, దెబ్బతిన్న వాటికి వెంటనే మరమ్మతులు చేపట్టాలని సూచించారు. త్వరలో పి.ఎం.శ్రీ పాఠశాలలను క్షేత్రస్థాయిలో సందర్శించనున్నట్లు, ప్రతి పనికి సంబంధించిన ఖర్చుల వివరాలను రికార్డుల్లో నమోదు చేసి, బిఫోర్‌ఆఫ్టర్ ఫొటోలు తప్పనిసరిగా ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, అసిస్టెంట్ కలెక్టర్ సాయి శివాని తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి భూముల నిర్వహిస్తున్న రీ సర్వేకు ప్రజలందరూ పూర్తి సహాకారం అందించాలి - అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి,



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 14 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి భూముల రీసర్వేలో భాగంగా నిర్వహిస్తున్న రీ సర్వేకు ప్రజలందరూ పూర్తి సహాకారం అందించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మేడ్చల్ మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న రీసర్వే ప్రక్రియను అదనపు కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో మొత్తం పదకొండు గ్రామాల్లో భూభారతి భూముల రీ సర్వే జరుగుతుందని మేడ్చల్, ఘట్కేసర్, కీసర మండలాలలో 3 గ్రామాల చొప్పున, మూడుచింతల పల్లి, శామీర్ పేట్ మండలాలలో ఒక్కొక్క గ్రామం చొప్పున భూభారతి భూముల రీసర్వేలు జరుగుతున్నాయని తెలిపారు. మేడ్చల్ మండల తహాసీల్దారు భూపాల్ భూరీసర్వే వివరాలను అదనపు కలెక్టర్ కు వివరించారు.




# విజన్ ఆంధ్ర ఎఫెక్ట్...

# జోగిపేట ఆసుపత్రిలో మరో ఇద్దరు వైద్యుల సస్పెన్షన్

## ముఖ్యమంత్రి పర్యటనతో ఆరోగ్యాశాఖలో గుబులు...

- నూతన డిసిహెచ్ఎస్ కూడా నియామకం

- ఆస్పత్రి ఘటనపై ఇప్పటికే జోగిపేట పోలీస్ కేసు నమోదు

విజన్ ఆంధ్ర డెస్క్ సంగారెడ్డి :

*ఆసుపత్రిలో పనిచేస్తూ అక్కడ విధులు నిర్వర్తించాల్సిన ప్రభుత్వ వైద్యులు వారి స్థానంలో ఓ ప్రైవేటు డెంటల్ వైద్యుడితో వైద్య సేవలు అందిస్తున్న సంఘటన లిఈ నెల 7న విజన్ ఆంధ్ర బట్టబయలు చేసింది*






డాక్టర్ తుల్జా భవాని



డాక్టర్ రమేష్










దీనిపై స్పందించిన వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సొంత సెగ్మెంట్లో ఇలాంటి వ్యవహారం జరగడం పట్ల ఆయన అధికారులపై సీరియస్ అయ్యారు. ఈ నెల 8న మొదటగా అక్కడ పనిచేస్తున్న డిప్యూటీ సివిల్ సర్జన్ డాక్టర్ రమేష్ ను సస్పెండ్ చేస్తూ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఇదే సంఘటనలో తాజాగా మరో ఇద్దరు డాక్టర్లు అయిన శివ శంకర్ రెడ్డి, తుల్జా భవానిలను కూడా సస్పెండ్ చేస్తూ వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు.

## నూతన డిసిహెచ్ఎస్‌గా డాక్టర్ శ్రీధర్ కుమార్



సంగారెడ్డి జిల్లా నూతన డిసిహెచ్ఎస్ గా డాక్టర్ శ్రీధర్ కుమార్ నియమితులయ్యారు. ఈయన ఇప్పటివరకు నారాయణఖేడ్ నియోజకవర్గం కరస్ గుత్తి ఆసుపత్రిలో పర్యవేక్షకుడిగా పని చేశారు. అయితే జోగిపేట ఏరియా ఆసుపత్రి ఘటనలో కొద్ది రోజులుగా డిసిహెచ్ఎస్ లేక పర్యవేక్షణ లోపం కారణంగానే ఇలాంటివి ఘటనలు జరుగుతున్నాయనే విషయాన్ని విజన్ ఆంధ్ర లో వార్త వచ్చింది. దీనికి ప్రభుత్వం స్పందిస్తూ ఆయనను ఇక్కడ నియమించారు. కాగా ఈ మొత్తం వ్యవహారంలో పోలీసులు ఇప్పటికే ప్రైవేట్ వైద్యుడు (డెంటల్ ) రవి పై జోగిపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కూడా చేస్తున్నారు. మరో ఇద్దరిపై వేటు పడటంతో జిల్లాలో చర్చనీయంశంగా మారింది. ఈ సంఘటనతో జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో పలు ప్రైవేట్ హాస్పిటల్స్ లో తనిఖీలు కొనసాగుతున్నాయి. జిల్లాకు చెందిన మంత్రి దామోదర్ సొంత శాఖలోనే ఇలాంటి జరుగటం పైగా జిల్లాకు ముఖ్యమంత్రి ఈ నెల 15 న వస్తున్న సందర్భంలో ఈ సంఘటనతో వైద్యరోగ్య శాఖ ఉలిక్కిపడింది.

# మేడ మీద మేడ..! అనుమతులు ఏడ..!

- కాప్రా సర్కిల్ లో యదేచ్ఛగా అక్రమ నిర్మాణాలు
- మున్సిపల్ ఆదాయానికి భారీ గండి
- నోటీసులకే పరిమితం అవుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు








కాప్రా /ఆగస్టు 14 (విజన్ ఆంధ్ర ప్రతినిధి) : ఉప్పల్ నియోజకవర్గం కాప్రా సర్కిల్లో అనుమతులు లేకుండాన మేడ మీద మేడ నిర్మాణాలు వెలుస్తున్నాయి కాలనీలో అక్రమ సెల్లార్లు అంతస్తులు భవనాలు పెరుగుతున్న అధికారులు పట్టించుకోవడం లేదు ప్రతి అక్రమ నిర్మానం వెనుక సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధుల హస్తం ఉన్నదనే ఆరోపణలు ఉన్నాయి ఎవరైనా ఫిర్యాదు ఫిర్యాదు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని అధికారులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి సర్కిల్ పరిధిలో ఓ చైన్ మెన్ హవా జోరుగా సాగుతుందని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి అక్రమ నిర్మాణాలపై తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు, కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలు యదేచ్చగా కొనసాగుతున్నాయి కాప్రా, వంపుగూడ, డాక్టర్. ఏ.ఎస్. రావు నగర్, కుషాయిగూడ,చర్లపల్లి డివిజన్ పరిధిలోని బి.ఎన్.రెడ్డి, కాలనీలో అక్రమ షెడ్లు,బహుళ అంతస్తుల భవనాలు, అదనపు అంతస్తు నిర్మాణాలు జరుగుతున్న అధికారులు మాత్రం ప్రేక్షక పాత్ర వహిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇక్కడ జరిగే ప్రతి అక్రమ నిర్మాణం వెనుక మున్సిపాలిటీ సిబ్బంది స్థానిక ప్రజాప్రతినిధుల అక్రమ నిర్మానం వెనక మున్సిపల్ సిబ్బంది ప్రజా ప్రతినిధులు కొమ్ము కాస్తున్నారనే అనే విమర్శలు ఉన్నాయి నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలు కోకోలలుగా వస్తున్నాయని ఆయా డివిజన్ లో ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నరు. ఎవరైనా ఫిర్యాదులు చేస్తే నోటీసులు ఇచ్చామంటూ చేతులు దులుపుకుంటూ కాలం వెల్లడిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై ప్రభుత్వం కఠిన నిర్ణయాలు తీసుకుంటున్న మున్సిపల్ అధికారుల తీరు మారడం లేదు..? అనుమతులకు మించి భారీ బహుళ అంతస్తుల నిర్మాణాలు చేపడుతూ మునిసిపల్ ఆదాయానికి గండి కొడుతున్న అధికారులు కన్నెత్తి చూడడం లేదు కిందిస్థాయి సిబ్బంది కనుసన్నుల్లోనే అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయంటూ విమర్శలు వినిపిస్తున్నాయి కాసులకు కక్కుర్తి పడుతున్న మున్సిపల్ సిబ్బంది అక్రమ నిర్మాణదారులకు పరోక్షంగా సహకరిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. చర్ల పల్లి,అక్రమ నిర్మాణాలు జోరుగా జరుగుతున్న అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవని స్థానికులు ఆరోపిస్తున్నారు మున్సిపల్ సిబ్బంది కనుసన్నుల్లో మున్సిపల్ అధికారుల పర్యవేక్షణ లోపంతో అక్రమ నిర్మాణాలు అడ్డు అదుపు లేకుండా కొనసాగుతున్నాయి మున్సిపల్ సిబ్బంది అక్రమ నిర్మాణదారులకు పరోక్షంగా సహకరిస్తున్నట్లు వార పనులు వినిపిస్తున్నాయి. సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ ఖధికారుల హవా జోరుగా కొనసాగుతుందని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

# మలమూత్రపు మురికి నీటిలో రాకపోకలు..!

- ఎన్ని పిర్యాదులు చేసినా తీరని సమస్యలు..!
- పట్టించుకోని కాప్రా మున్సిపల్ అధికారులు..?

*కాప్రా సర్కిల్ పరిధిలో ఎక్కడ చూసినా ప్రధాన రహదారులు, కాలనీ రోడ్లనే తేడా లేకుండా రోడ్లపైనే పొంగిపొర్లుతున్న డ్రైనేజీలు, ప్రధాన దారుల్లో ప్రవహిస్తున్న లిమురికి నీరు, వర్షాకాలం కావడంతో మురికి నీటివలన భయంకరమైన దోమలు, ఈగలు వ్యాప్తి చెంది డెంగ్యూ, మలేరియా, ఫైలేరియా లాంటి వ్యాధులు, విషజ్వరాలు వచ్చే అవకాశం... జాడలేని అధికారులు..! రాధిక దమ్మాయిగూడ ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న కాలనీకి వెళ్ళే రోడ్డుపై డ్రైనేజీ పొంగుతూ కుంటల మారిన దుస్థితి..!*







కాప్రా /ఆగష్టు 14( విజన్ ఆంధ్ర ప్రతినిధి ) : కాప్రా సర్కిల్ పరిధిలోని కాప్రా డివిజన్ వినాయక నగర్ కాలనీ లోనికి వెళ్ళే ప్రధాన రహదారి కమాన్ వద్ద నిత్యం పొంగిపొర్లుతున్న మురికి నీరు, చిన్నపాటి మురికి కుంటను తలపిస్తున్న వైనం. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని, ఊపిరి బిగబట్టుకుని బిక్కుబిక్కున అవస్థలు పడుతూ రాకపోకలు సాగిస్తున్న కాలనీ వాసుల దీనస్థితి. కాలినడకన వెళ్ళే ప్రజలు, మహిళలు, చిన్నారులు, వాహనదారులు పొరపాటున అందులో జారి పడితే ఇక అంతే సంగతులు, గాయాల పాలు కావాల్సిందే. భరించలేని కంపుకొడుతున్న మలమూత్రాల మురికి కూపం లాంటి బురదకుంటలో మునిగి తేలాల్సిందే, అన్నిరకాల రోగాల భారిన పడాల్సిందే. నిత్యం ఇదే తంతు, ఉదయం, సాయంత్రం మురికి నీటిలోనే రాకపోకలు, ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఎన్నిసార్లు చెప్పినా ఫలితం లేక ఆగ్రహావేశాలతో చేసే దేమీలేక కర్మరా బాబు అనుకుని ముక్కు మూసుకుని మురికి నీటిలో నుండే ఉద్యోగాలకు, పాఠశాలలు, కళాశాలకు వెళ్లివస్తున్న కాలనీ ప్రజలు. సాకేత్ టవర్స్ పక్కన ఉషోదయ సూపర్ మార్కెట్ ఎదురుగా ఉన్న వినాయక నగర్ ఫేజ్ 2 నుండి వినాయక నగర్, హరిత ఎన్క్లేవ్, శ్రీ సాయి నగర్ కాలనీ (యూనియన్ బ్యాంక్ పక్కన) వరకు ఇదే పరిస్థితి, ఒక వర్షం పడితే చాలు ఈ నాలుగు కాలనీ ముందు ప్రధాన రహదారి పక్కన ఎక్కడ గుంతలు ఉన్నాయో తెలియదు, భారీ వరద కాలువలా దర్శనమిస్తుంది. ఇప్పటికైనా అధికారులు తేరుకుని వెంటనే కాలనీ రోడ్డు కమాన్ నుండి కొంత దూరం వరకు అవసరమైనంత మేరకు ఎత్తు పెంచి మురికి నీరు పొంగిర్లి రోడ్డుపై నిలవకుండా శాశ్వత ప్రాతిపదికన మరమత్తులు చేపట్టి వేలాదిమంది కాలనీ ప్రజల డ్రైనేజీ మురికి నీటి కష్టాలు తీర్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

EDITED, PRINTED, PUBLISHED, AND OWNED BY J. NARENDER. PRINTED AT: SREE SESHASAI ENTERPRISES, 3-88, CHANDRA THEATRE MAIN ROAD, GOSALA, KRISHNA, ANDHRA PRADESH - 521151 AT J.N. PUBLICATION, 76-6-01, BHATSING ROAD, CHAITANYA APTS, NEAR SWATHI CENTER, BHAVANIPURAM, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH – 521137. RNI NO.: APTEL/26/A0313 EDITOR: J. NARENDER CELL NO.: 9440897445 EMAIL: visionandhra1999@gmail.com